ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 243 పేజీలు: 12 వెల: 6.50

హెజ్బుల్లా కొత్త చీఫ్ హాషీం సైపుద్దీన్

ప్రశాంత్ కిషోర్ కొత్త పార్టీ 'జన్ సురాజ్'


5లో

# రోడ్ల మరమ్మతుకు రూ. 186 కోట్లు

## గుంతల పూడికకు మరో రూ.290 కోట్లు

### వరదసాయం ఇప్పటిదాకా రూ. 569 కోట్లు జమ

### త్వరితగతిన సాగుతున్న మరమ్మతులు: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రూ.186 కోట్లు విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అదేవిధంగా రహదారుల్లో ప్రధాన సమస్యగా ఉన్న పాత్ హోల్స్ పూడ్చేందుకు మరో రూ.290 కోట్లు కూడా మంజూరు చేస్తున్నట్లు సిఎం తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వర్షాలు తగ్గిన వెంటనే ఈ పనులు ప్రారంభించాలని సిఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా ఆర్వోబీల పూర్తికి భూసేకరణ కోసం అవసరమైన రూ.42 కోట్ల నిధుల విడుదలకు కూడా అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో రూ.65వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ శాఖతో సమన్వయంచేసుకుంటూ పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని సిఎం ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఎంత పని పూర్తిచేయగలం అనేది మదింపు చేసుకునిటార్గెట్ పెట్టుకుని పనులు పూర్తి చేయ్యాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర రోడ్ల భవనాల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షి చేశారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి, వివిధ ప్రాజెక్టుల స్థితిగతులపై రివ్యూ చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో పాటు ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు వరదలతో రోడ్ నెట్ వర్క్‌కు తీవ్ర నష్టం జరిగిందని సిఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్ల దుస్థితి మరింత దారుణంగా తయారు అయ్యిందని సిఎం అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 4565 కి.మీ రోడ్లలో మరమ్మత్తు పనులు చేసేందుకు రూ186 కోట్లు, వివిధ జిల్లాల్లో గుంతలు పూడ్చడం కోసం రూ.290 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్, లైడార్ సాంకేతిక సహాయంతో దెబ్బతిన్న రహదారుల నష్టాన్ని అంచనా వేసి పనులు చేయాలని ఆదేశించారు. సేతు బంధన్ ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఆర్ఒబి ల భూ సేకరణ కోసం పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు వెంటనే పూర్తి చేయ్యాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సేతుబంధన్ గతిశక్తివంటి పథకాలద్వారా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ఆర్ఒబిలను త్వరగా చేపట్టి పూర్తి చేయ్యాలని అన్నారు. జాతీయ రహదారుల కాంట్రాక్టర్లు కొందరు సక్రమంగా పని

>>2



ఆదివారం తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ దంపతులు

## తిరుమలేశుని దర్శించిన సిజెఐ చంద్రచూడ్

**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, స్వామివారిని దర్శించుకోవడంతో మనసు సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహాద్వారం

>>2

## కల్తీనెయ్యి ఘటనపై "సిట్" లోతుగా విచారణ!



### మూలాలు కదిలిస్తున్న దర్యాప్తు బృందం

### నోటీసులు జారీ దిశగా కార్యాచరణ

**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులకు ఎంతో విశ్వాసమున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలనంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లోతుగా విచారణ ప్రారంభించింది. ఈ బృందంలోని 9మంది సభ్యులు మూడు బృందాలుగా ఏర్పాటయ్యారు. ఇందులో ఐజి అధికారి చీఫ్‌గా వ్యవహరిస్తుండగా డిఐజి,ఎస్పీ నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ముగ్గురు సిఐలు బృందాలుగా దర్యాప్తు మొదలుపెట్టారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని పూర్వ టిటిడి ధర్మకర్తల మండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలు కమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. రెండవరోజు ఆదివారం ఉదయంనుండి సాయంత్రం వరకు తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనం, పోలీసు అతిధిగృహంలో రెండు బృందాలుగా విడిపోయిన అధికారులు పలు కోణాల్లో టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను పిలిపించుకుని కొన్ని వివరాలు సేకరించారు.

తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరా చేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు ఏవీ,ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరాచేశారు అనేవివరాలు రాబట్టారు. ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొన్న సంస్థలు, సరఫరాచేసిన సంస్థలు ఉన్నవారి సమాచారంతో సిట్ విచారణకు కార్యాచరణ రూపొందించుకుంటంది. ఈ మేరకు టిటిడి నుంచి సేకరించిన వివరాలతో సంబంధిత నెయ్యిసరఫరా చేసిన సంస్థల ప్రతినిధులతో బాటు గత టిటిడి బోర్డు పెద్దలకు, అధికారులకు నోటీసులు జారీచేసేందుకు సిద్ధమవుతున్నారు.ఇందులో ముఖ్యంగా నెయ్యిసరఫరాకు కీలకంగా అనుమతించడంలో పూర్వ టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు.

వేంకటేశ్వరస్వామి పవిత్ర దర్శనం తరువాత అంతేపవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు? అసలు

>>2

## దేశ వ్యాప్తంగా 80కోట్ల మొక్కలు నాటాం



### లక్ష్యాలు మించి నాటిన తెలంగాణ

### పదేళ్లు పూర్తిచేసుకున్న 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మన్‌కీబాత్ పేరిట ఆకాశవాణి కార్యక్రమాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ ఉద్వేగభరితం అయ్యారు. 'మాకే నామ్‌సే ఏక్‌పేడ్' అన్న నినాదంతో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని చెపుతూ దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటామన్నారు. 114వ మన్‌కీబాత్ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను ప్రశంసించారు. అనుకున్న లక్ష్యంకంటే ఎక్కువగా మొక్కలను నాటి తెలంగాణ ప్రజలు కొత్తరికార్డు సాధించారని అన్నారు. తెలంగాణతో పాటు యుపి, గుజరాత్; మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కూడా రికార్డు అధిగమించాయని అన్నారు. గుజరాత్‌లో 15 కోట్లు, యుపిలో 26 కోట్లకుపైగా మొక్కలు నాటారన్నారు. తల్లిపేరుతో మొక్కలు నాటడం అనేది ఒక సెంటిమెంట్ అని అందుకే దేశ ప్రజలు ఎక్కువగా కనెక్ట్ అయ్యారన్నారు. మొక్కల్లో అమ్మను చూసుకుంటున్నారని, ఈ కారణంగానే దేశంలో కొత్త మొక్కలు పుట్టాయన్నారు. తగ్గిపోతున్న వన సంపద మళ్లీపెరుగుతుండటం ఎంతో సంతోషకరమని అన్నారు. అదేవిధంగా మేకిన్ ఇండియా కార్యాచరణను ప్రారంభించి కూడా పదేళ్లు పూర్తిచేసు కున్నామని దీనివల్ల మనకు ఉపాధిపెరిగిందని, ఉత్పత్తిరంగం వృద్ధిలోకి వచ్చిందని, తద్వారా పెట్టుబడులు పెరిగాయని మోడీ అన్నారు. క్రియేట్ ఇన్ ఇండియాలో భాగస్వాములు కావాలన్న పిలుపుమేరకు ఉత్పత్తిదారులు ఎక్కువ ముందుకు వస్తున్నారన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సంస్థాగత ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో ప్రభుత్వం ప్రగతిని సాధించిందన్నారు. రానున్న పండుగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులను ఎక్కువ కొనుగోలు చేయాలని మోడీ పిలుపునిచ్చారు. పదేళ్లక్రితం అక్టోబరు 3న మనసులో మాట పేరిట ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఈ సుదీర్ఘప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు అధిగమించామని ఆయన ఉద్వేగ భరితం అయ్యారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి

### పారదర్శకంగా జరిగిన పంచాయతీరాజ్ బదిలీలు: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు దాటింది. ప్రజాప్రయోజనం అభివృద్దే లక్ష్యాలుగా నేను చేపట్టిన శాఖల్లో పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని నిశ్చయించుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రితపక్షపాతం లేకుండా ప్రజలకు మేలు చేసేలా పని చేస్తుందని చెప్పారు. అందుకు అనుగుణంగానే పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు పారదర్శకంగా లంచాలకు తావులేని విధంగా పూర్తిచేశామ అని అటవీ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ 'ఎక్స్' వేదికగా ఈ విషయాలు వెల్లడించారు.బదిలీల్లో అధికారుల ప్రతిభ, సమర్థత నిబంధనలు కొలమానాలుగా తీసుకోవాలనిచెప్పాను. ప్రజా ప్రతినిధులు, సహచర మంత్రులనుంచి వచ్చిన సిఫార్సులు కూడా నిర్దేశించుకున్న కొలమానాలకు అనుగుణంగా ఉంటేనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ బదిలీల సిఫార్సుల్లో ఆర్థిక లావాదేవీలు లేకుండా చూసుకున్నాం. పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి అధికారులకు మాత్రమే డ్వామా పిడి, ఎపిడి, జడ్పీ సిఇఒ పోస్టులు ఇవ్వా లని నిర్ణయం తీసుకున్నాం. రాయలసీమ లోని ఓ జిల్లాలో ఒక అధికారి చేరి, రెండు దశాబ్దాలు దాటినా జిల్లాస్థాయి పోస్టు చేయలేదని మా దృష్టికి వచ్చింది. ఆయనకు తగిన పోస్టింగు ఇచ్చాం అని వివరించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన నిధులు ఇచ్చేందుకు సిద్ధంగాఉంది. సిఎం చంద్రబాబు గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి మొదలుకావాలని స్పష్టమైన లక్ష్యాలు ఇచ్చారు. ఈ వంద రోజుల్లోనే కేంద్రం నుంచి రూ.4500 కోట్ల ఉపాధి హామీ నిధులను ఎపి పొందింది. 2027 నాటికి జల్‌జీవన్ మిషన్ ద్వారా 95.44 లక్షల ఇళ్లను కుళాయిల ద్వారా రక్షితనీరు సరఫరా చేయాలనేది లక్ష్యం రూ.215.9 కోట్లతో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక ప్రణాళికను కేంద్రం ఆమోదించింది. ఈ పనులన్నీ పకడ్బందీగా చేసేందుకు సమర్థ అధికారులను నియమించాం. సీఎం చంద్రబాబు మా శాఖల సమీక్షలో, జిల్లా కలెక్టర్ల సదస్సులో చేసిన సూచనలు విలువైనవి, వాటి ఆధారంగా పంచాయతీలకు పునరుజ్జీవం కల్పిస్తున్నాం అని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.



ఆదివారం 'మన ఇల్లు మన గౌరవం' కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి

## పేదలు పక్కా ఇళ్లలో గౌరవంగా బతకాలి

### అదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పార్థసారథి

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పేదవాడు పక్కా ఇల్లు నిర్మించుకుని గౌరవంగా జీవించాలని ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కృష్ణాజిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మొవ్వలో నిర్వహించిన "మన ఇల్లు మన గౌరవం "హౌసింగ్ లబ్ధిదారుల అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ గృహ నిర్మాణము ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని గృహాలన్నీ పూర్తిచేసేలా కృషి చేస్తుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు గృహానికి రెండున్నర లక్షల వరకు ఇచ్చారని బిసి, ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఇచ్చేవారిని, గత ప్రభుత్వంలో దీనిని తగ్గించి కేవలం 1.80 మాత్రమే ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఇల్లు లేకుండా ఉండరాదని ముఖ్యమంత్రి స్పష్టంలో చేశారన్నారు. ఒకసారి మంజూరైన గృహం పూర్తి చేసుకోకపోతే మరల మంజూరు కాదని, లబ్ధిదారులకు అవగాహన కల్పించి అందరు ఇళ్లు నిర్మించుకునేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మేస్త్రీలు ఎక్కువగా పిల్లర్లు వేసి పేదలపై ఖర్చు భారం మోపుతున్నట్లు తెలిసి అధికారులను పంపి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పామర్రు శాసన సభ్యులు కుమార్ రాజా మాట్లాడుతూ వ్యక్తికి గౌరవం విద్య,

>>2





ఆదివారం జమ్ము కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే

# కల్తీనెయ్యి ఘటనలో అన్ని కోణాల్లో దర్యాప్తు

## వివరాలను రోజువారీగా వెల్లడిస్తామన్న సిట్ చీఫ్ త్రిపాఠి

**తిరుపతి,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే కేసుపై దర్యాప్తును అన్ని కోణాల్లో మొదలుపెట్టామని ప్రత్యేక బృందంలోని సిట్ చీఫ్ ,ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి తెలిపారు. ఈ కేసును వేగవంతం చేస్తామని, నిర్ధిష్ట పరిమితి లేదని, వీలైనంత వరకు త్వరగానే విచారణ చేసి రోజువారీగా దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని ఐజి తెలిపారు. టిటిడి తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు నూనె, చేపనూనె, ఇతర పదార్థాల నూనెలతో కలసిన కల్తీనెయ్యి వాడారనే దుమారంపై సిట్ దర్యాప్తు ఆదివారం రెండవరోజు కొనసాగింది. తిరుపతిలోని పోలీసు విశ్రాంతి గృహంలో ఉన్న సిట్ బృందాన్ని మీడియాప్రతినిధులు కలిశారు. అయితే ఈ కేసు విచారణ ప్రస్తుతం ప్రాథమిక దశలోనే ఉందని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామన్నారు. ముఖ్యంగా కల్తీనెయ్యి సరఫరాలో తమిళనాడు ఏఆర్ డైరీ కీలకమని, అక్కడకు బృందం వెళ్లి పరిశీలించనుందన్నారు. దీనిపై తిరుపతి ఈస్టు పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను, కేసు డైరీని స్వాధీనం చేసుకున్నామన్నారు.

అందులో ఎంతకాలం నెయ్యి సరఫరా చేశారు, డైరీనుండి ఏఏ ట్యాంకర్లలో నెయ్యి పంపారు. తిరుమలకు ఏ నంబర్లతో ట్యాంకర్లు చేరాయి అనే కోణంలో విచారణ చేస్తామన్నారు. ఈ మధ్యలో ఏదేని తేడాలున్నా వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల విశ్వాసాలపై దెబ్బతీసిన కల్తీనెయ్యి ఘటనపై కేసును వేగవంతం చేస్తున్నామన్నారు. త్వరలోనే ఏఆర్ డైరీ కేసులో విచారణకు దర్యాప్తు అధికారిని నియమిస్తామన్నారు. ఇంకా టిటిడి పోటులో వైష్ణవ బ్రాహ్మణుల అభిప్రాయాలు, మార్కెటింగ్, కొనుగోళ్ల విభాగం అధికారులను విచారణ చేయాల్సి ఉందన్నారు. లడ్డూతయారీలో వినియోగించే అన్ని ముడిపదార్థాలపై, నెయ్యి సరఫరాపై పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు చేసి, సోమవారం నుండి రోజువారీ వివరాలను మీడియాకు వెల్లడిస్తామని త్రిపాఠి తెలిపారు.

# చేనేత కార్మికులకు ఏపి ప్రభుత్వం అండ

## హోంమంత్రి అనిత

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పండుగలకు చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆదరిద్దామని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి పిలుపు మేరకు తెలుగు ప్రజలు చేనేతలకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒంట్లో నరాలను దారాలుగా పోగు చేసి కష్టపడి రక్తంతో రంగులు అద్దుతూ చెమటోడ్చి చేనేతల బతుకు చిత్రం మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. రాబోయే రోజుల్లో వరుస పండుగల నేపథ్యంలో మన సంస్కృతి సంప్రదాయాలను చాటే వస్త్రాలను ధరించడంతో పాటు చేనేతల కళారూపాలకు పెద్దపీట వేయాలన్నారు.

మన కుటుంబంతో పాటు మన ఇంట్లో ఆనందంగా పండుగ చేసుకోవడంతో పాటు చేనేత వస్త్రాలపై ఆధారపడి బతికే అందరి ఇళ్లల్లో పండుగ సంతోషం నింపాలని హోంమంత్రి అనిత ఆకాంక్షించారు. చేనేత కార్మికులకు ఏపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# మరమ్మతుకు రూ. 186 కోట్లు

>> చేయడం లేదని , పనితీరు మార్చుకోకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు వెనుకాడవద్దని తెలిపారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, వైజాగ్ నుండి మూలపేట, విజయవాడ తూర్పు బై పాస్, విజయవాడ హైదరాబాద్, హైదరాబాద్-బెంగుళూరు ప్రైవేటు విస్తరణ, హైదరాబాద్‌నుండి అమరావతి వరకు కొత్త గ్రీన్ ఫీల్డ్ కారిడార్‌కు సంబంధించి ప్రణాళికలు నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని సీఎం అన్నారు.

**ఆస్తి, పంట నష్టం కింద రూ.602 కోట్లు విడుదల**

విజయవాడ సహా ఎపిలో భారీ వర్షాలు వరదలతో నష్టపోయిన ప్రజలకు ఇటీవల పరిహారం విడుదలైంది. ఆస్తి, పంట నష్టం కింద సుమారు 4 లక్షల మందికి రూ.602 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు ప్రజల ఖాతాల్లో రూ.569 కోట్ల సాయం జమ అయింది.

క్రియాశీలంగాలేని ఖాతాదారులకు పరిహారం సోమవారం చెల్లించనున్నారు. మరోవైపు వరద సాయంలో భాగస్వాములైన వారితో సిఎం చంద్రబాబు సోమవారం విజయవాడ కలెక్టరేట్‌లో భేటీ కానున్నారు. వారికి ధన్యవాదాలు తెలపనున్నారు.

# 'సిట్' లోతుగా విచారణ!

>> నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారనేది సిట్ కీలకంగా సేకరించిన సమాచారం. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఎఆర్ డైరీ నుండి సరఫరా కావాల్సిన నెయ్యి ట్యాంకర్ నెల్లూరులోని వైష్ణవి డైరీనుండి ఎందుకు సరఫరా చేశారనే కోణంలో ఆదివారం సిట్ చీఫ్ ,ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, సభ్యులు డిఐజి గోపీనాథజెట్టీ బృందంతో వివరాలు రాబట్టారు. దీనిపై టిటిడి ఇఒ శ్యామలరావును కలసిన సిట్ అధికారులు కల్తీనెయ్యి ఎప్పుడు వెలుగులోకి వచ్చింది, ఎంతకాలంగా వాడారనే ప్రాథమిక సమాచారం సేకరించారు.

టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ తిరుపతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును సిట్ పరిశీలించింది. ఈ కేసును సిట్ తన పరిధిలోకి తీసుకుని విచారణ చేపట్టనుంది.

గత జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం విదితమే. ఆ ట్యాంకర్లలో నెయ్యి కల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు ఎఆర్ డైరీ నెయ్యిట్యాంకర్లను తిప్పిపంపారు. జులైలో కల్తీనెయ్యి వ్యవహారం వెలుగుచూస్తే సెప్టెంబరు 20వతేదీ వరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదనేది ఇప్పుడు సిట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది. ఎందుకు అంతకాలం మౌనంగా కల్తీనెయ్యినే లడ్డూలకు వినియోగించారనేది ఇప్పుడు సిట్ కీలక దర్యాప్తులో వెలుగుచూడనుంది. ఆదివారం రాత్రికి తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీ టి.సూర్యనారాయణ , సిఐలు సత్యనారాయణ, ఎం.సూర్యనారాయణలు తమిళనాడులోని దిండిగల్ ఎఆర్ డైరీలో ఉత్పత్తులు, నెయ్యితయారీ ప్లాంట్‌ను,నాణ్యతను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు.

**నోటీసులు జారీకి రంగంసిద్ధం:**

తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోపణలపై గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్ పరీక్షల నివేదికల ఆధారంగా జంతువుల కొవ్వునూనె కల్తీజరిగిందనే నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు ఇంత దారుణానికి ఎవరు పాల్పడ్డారనే అంశంలో ,లడ్డూతయారీలో నెయ్యి,ముడిసరుకులు శనగపండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష ఎక్కడ నుండి దిగుమతిచేసుకున్నారనేది సిట్ అధికారులు పరిశీలించారు.

నెయ్యినాణ్యతలేదని దీనివల్లే లడ్డూలు నాణ్యతలేదని కీలకంగా సమాచారం ఇచ్చిన పోటు వైష్ణవబ్రాహ్మణులు కొందరిని సిట్ బృందం నేడు టిటిడి పరిపాలన భవనంలో విచారణచేపట్టేందుకు సిద్ధమైంది.

అయితే నెయ్యిసరఫరాపైనే గతంలో ఉన్న పరిస్థితి, వెసలుబాటు గత ఐదేళ్ళలో తీసుకున్న నిర్ణయాలు, నాణ్యతలేని నెయ్యి సరఫరా జరగడంపై కీలకంగా ముగ్గురు పెద్దలకు నోటీసులు ఇవ్వనున్నారనేది సమాచారం.

అంతకుముందే మార్కెటింగ్, కొనుగోళ్ళు కమిటీ అధికారులును విచారణ చేసి సమగ్ర ఆధారాలు సేకరించిన తరువాత ఆ ముగ్గురిని విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది. మరీ కీలకమైన ఆ ముగ్గురినీ విచారణ చేసి వదిలేస్తారా?లేక కేసు నమోదు చేస్తారా అనేది ఈ వారంరోజుల్లో తేలిపోనుంది.

## సిజెఐ చంద్రచూడ్

>> వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి,అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన జస్టీస్ చంద్రచూడ్ దంపతులు అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావంతోనే జస్టీస్ దంపతులు కనిపించారు.టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహుకరించారు.


ఆదివారం బారాముల్లాలో ఒమర్ అబ్దుల్లా ఎన్నికల ర్యాలీకి హాజరైన జనసందోహం

# పేదలు పక్కా ఇళ్లలో గౌరవంగా బతకాలి

>> కుటుంబానికి గౌరవం ఇల్లు, అది మనకు గౌరవం అన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు వినియోగించుకుని యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇళ్లు నిర్మించుకునే బాధ్యత లబ్దిదారులు తీసుకుంటే మౌలిక వసతులు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రస్తుత గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్దిదారులకు ఇచ్చే రూ. 1.80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని మార్చి నాటికి ఈ పథకం ముగింపు కానున్నదని, తదుపరి బిల్లులు రావని, అందుకే ముందుగానే ఇల్లు నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇల్లు కట్టుకుంటే రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల ప్రభుత్వం కల్పింస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ వివిధ నిర్మాణ దశలలో ఉన్న గృహాలు సత్వరమే పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి మాసంలోగా ఇల్లు పూర్తి చేసుకుంటే మార్చిలోగా బిల్లులు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాములు నాయక్, గృహ నిర్మాణశాఖ ఇఇ వెంకట్రావు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో మోగిన ఎన్నికల నగారా

## తొమ్మిదేళ్ల తరువాత సాగునీటి సంఘాల ఎన్నికలు

**ఒంగోలు, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వరుస కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుంది. ఇక ఈ మేరకు సాగునీటి సంఘాల ఎన్నికల కోసం ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. భారీ,మధ్య, చిన్ననీటిపారుదల శాఖలకు సంబంధించిన ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో సాగునీటి సంఘాల ఓటర్లు జాబితాను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులు ఓటర్ల జాబితా రూపకల్పనపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. మరో వైపు నవంబర్‌లోగా ఈ ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. సాగునీటి సంఘాల ఎన్నికల కోసం ఇటీవల జరిగిన ఎపి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత 2017లో సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత 2019లో వైసీపీ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోలేదు. 2020లో సాగు నీటి సంఘాల వ్యవస్థను వైఎస్సార్సీ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో సిఎం చంద్రబాబు సాగునీటి ఎన్నికల సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దాదాపు తొమ్మిది సంవత్సరాల తరువాత ఎన్నికల నిర్వహణకోసం ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఈ సాగునీటి సంఘాల ఎన్నికలు మూడు దశల్లో జరపనున్నారు. మొదటి దశలో నీటి సంఘాల ఎన్నికలు ఈ ఎన్నికల ద్వారా ఆరుగురు డైరక్టర్లను ఎన్నుకుంటారు. ఆరుగురు డైరక్టర్ల నుంచి ఓ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. రెండో విడతలో నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి డిస్ట్రిబ్యూటర్ కమిటీలను ఎన్నుకుంటారు. మూడో విడతలో డిస్ట్రిబ్యూటరి కమిటీ అధ్యక్షులు కలిసి జిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉపాధ్యక్షుడు డైరక్టర్లను ఎన్నుకుంటారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 743852
2nd Prize Rs.7000/- 50094
3rd Prize Rs.3500/-
39781 39803 42336 72150 78839
81745 82104 86420 91724 98881
4th Prize Rs.200/-
0530 1531 1914 2402 5670
7591 7919 8156 8832 9951
5th Prize Rs.100/-
0397 1198 3995 4408 4714
4843 5322 8360 9059 9907
6th Prize Rs.50/-
0007 1795 3574 5010 6434 7891
0025 1839 3642 5098 6465 7912
0103 2106 3725 5161 6482 8072
0110 2240 3772 5271 6575 8160
0485 2266 3780 5317 6680 8161
0490 2293 3844 5352 6696 8372
0495 2364 3887 5394 6744 8413
0715 2785 3989 5610 7161 8637
0728 2838 4122 5622 7257 9389
0839 2867 4363 5776 7320 9456
0918 2940 4386 5839 7521 9690
0978 3104 4423 5876 7546 9753
1026 3231 4468 5896 7576 9843
1287 3401 4725 6014 7670 9858
1408 3483 4861 6083 7699 9987
1453 3511 4882 6295 7737
1512 3570 5009 6383 7819

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 891327
2nd Prize Rs.7000/- 14278
3rd Prize Rs.3500/-
23198 27048 38688 40142 40218
53820 59447 65804 76965 91094
4th Prize Rs.200/-
0331 0581 0798 0984 3362
4495 5487 5731 5994 8042
5th Prize Rs.100/-
1637 2647 3346 3914 4979
5643 7122 7239 7416 7891
6th Prize Rs.50/-
0059 1597 2566 4807 7114 9132
0117 1657 2624 4893 7536 9150
0159 1758 2700 5132 7653 9173
0194 1771 2792 5310 7799 9175
0474 1776 3095 5328 7897 9178
0524 1862 3633 5580 8142 9306
0685 1884 3679 5638 8179 9325
0710 1962 3723 5640 8250 9646
0775 2117 3860 6110 8360 9665
1036 2225 3879 6128 8391 9672
1038 2297 4003 6175 8447 9744
1080 2326 4122 6280 8502 9752
1092 2378 4230 6356 8789 9799
1188 2389 4410 6551 8950 9909
1333 2443 4586 6618 8981 9966
1471 2508 4680 6739 8992
1497 2565 4710 6748 9013

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 319422
2nd Prize Rs.7000/- 98772
3rd Prize Rs.3500/-
08249 15346 21641 34337 34421
39763 54800 92184 92450 94997
4th Prize Rs.200/-
0957 2078 3326 4263 5284
5875 6185 6550 8120 9318
5th Prize Rs.100/-
0857 1091 2093 3264 5145
5177 5602 5977 7030 8077
6th Prize Rs.50/-
0001 1825 3530 4737 6177 8442
0020 2187 3535 4811 6334 8612
0150 2342 3552 4868 6388 8658
0162 2400 3729 4897 6463 8674
0320 2616 3827 4907 6537 8796
0558 2631 3895 4937 6734 8836
0869 2708 3938 5021 6807 8920
0887 2738 3944 5053 6858 8935
0972 2790 4034 5272 6941 8944
1083 2873 4131 5376 7038 9105
1088 2968 4174 5408 7075 9107
1153 3041 4297 5694 7155 9391
1225 3208 4332 5784 7361 9438
1263 3356 4379 5913 7371 9735
1525 3424 4533 6009 7480 9744
1566 3452 4572 6034 7759
1688 3509 4654 6055 8100

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 365285
2nd Prize Rs.7000/- 61542
3rd Prize Rs.3500/-
24387 25213 29109 34066 39390
51245 51579 73326 77971 98750
4th Prize Rs.200/-
0992 1314 2903 4292 4901
5707 6066 6301 6769 7822
5th Prize Rs.100/-
0358 0585 2140 3539 4201
5180 5415 8945 9678 9904
6th Prize Rs.50/-
0008 1964 3768 5118 6250 8268
0304 1980 3781 5142 6613 8426
0589 2070 3806 5328 6723 8432
0599 2280 3812 5364 6726 8453
0924 2317 4058 5374 6750 8471
1020 2458 4067 5403 6992 8699
1106 2542 4105 5423 7038 8956
1156 2549 4118 5663 7413 8965
1221 2683 4246 5846 7461 9027
1259 2687 4508 5886 7463 9264
1369 2717 4547 5909 7557 9273
1432 2821 4629 5910 7694 9369
1538 2921 4649 5912 8040 9683
1639 3059 4694 6012 8107 9692
1653 3313 4860 6055 8164 9916
1794 3565 4888 6147 8186
1799 3585 4943 6234 8250

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 988134
2nd Prize Rs.7000/- 76762
3rd Prize Rs.3500/-
07144 21089 22469 41035 41739
48486 48566 52801 53512 72115
4th Prize Rs.200/-
2613 2700 2806 5175 6019
7287 7727 7761 9128 9455
5th Prize Rs.100/-
0113 1708 2633 3974 6261
7021 7130 8054 8607 9615
6th Prize Rs.50/-
0003 2443 4102 5651 6851 9320
0558 2467 4151 5861 7126 9326
0844 2754 4207 5924 7208 9333
0881 2767 4274 5966 7338 9434
0937 2775 4317 6021 7366 9486
1000 2824 4387 6042 7383 9545
1305 2843 4497 6046 7429 9607
1313 2932 4505 6051 7474 9618
1659 2950 4506 6077 7554 9640
1759 2986 4661 6096 7666 9826
1809 2987 4881 6125 7755 9828
1812 3003 5129 6154 7877 9902
1935 3156 5148 6238 7921 9923
1972 3218 5228 6331 8495 9946
2104 3299 5317 6420 8497 9967
2162 3305 5362 6427 8737
2266 3668 5578 6456 8890

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 436333
2nd Prize Rs.7000/- 06016
3rd Prize Rs.3500/-
05709 09485 26414 52243 57900
65441 73945 74944 82781 83869
4th Prize Rs.200/-
2321 2424 2511 2597 2940
3549 5235 7010 8121 9693
5th Prize Rs.100/-
1159 1609 1619 2721 5052
6321 6349 8343 8548 9559
6th Prize Rs.50/-
0127 1673 3101 5110 6532 8420
0209 1741 3196 5411 6586 8609
0449 1938 3310 5574 6636 8694
0484 2037 3338 5648 6945 8784
0653 2230 3362 5753 6946 9121
0752 2265 3576 5826 7021 9196
0787 2324 3730 5849 7114 9212
0862 2441 3811 5916 7207 9263
0927 2454 4176 6022 7230 9271
1122 2463 4332 6044 7511 9378
1357 2468 4582 6064 7520 9414
1430 2546 4636 6115 7543 9455
1435 2564 4666 6162 7941 9586
1520 2598 4891 6226 7991 9750
1581 2735 5073 6324 8080 9828
1584 3020 5075 6381 8124
1663 3093 5096 6418 8372

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 955920
2nd Prize Rs.7000/- 44971
3rd Prize Rs.3500/-
14992 16601 25847 29376 38381
46708 62058 71967 85824 96699
4th Prize Rs.200/-
0222 0788 1412 2778 2964
4864 5054 6246 7518 9375
5th Prize Rs.100/-
0255 0697 2243 2541 3100
3870 4455 5392 6767 8875
6th Prize Rs.50/-
0010 2779 4596 5723 7127 8275
0325 2900 4598 5777 7166 8277
0749 3026 4621 5802 7366 8766
0763 3101 4767 5898 7592 8785
0931 3140 4808 5932 7598 8872
1112 3177 4831 6048 7633 8941
1312 3236 4866 6074 7713 9120
1522 3449 4895 6110 7799 9174
1630 3483 4901 6151 7817 9176
1634 3733 5073 6171 7896 9291
1868 3989 5187 6338 7949 9348
1876 4049 5220 6493 8022 9483
1945 4270 5234 6592 8076 9744
2227 4353 5260 6717 8177 9815
2302 4391 5538 6753 8200 9943
2681 4431 5557 6998 8217
2698 4574 5637 7113 8221

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 468574
2nd Prize Rs.7000/- 28047
3rd Prize Rs.3500/-
00448 05330 07326 18008 36196
71719 71998 76948 77796 96282
4th Prize Rs.200/-
0698 0842 2888 3045 3135
3632 5684 8062 8163 9320
5th Prize Rs.100/-
3047 3954 4683 5638 5911
7877 7979 8399 8517 9541
6th Prize Rs.50/-
0189 1873 3506 4829 6408 8348
0242 1971 3584 4959 6504 8597
0337 2258 3653 5045 6705 8815
0384 2484 3709 5058 6727 8846
0431 2566 4070 5116 7010 9035
0482 2569 4149 5446 7230 9207
0580 2574 4340 5495 7231 9299
0781 2644 4379 5730 7411 9347
0868 2870 4396 5739 7414 9420
0869 2905 4429 5799 7438 9591
0956 2966 4463 5847 7489 9594
1274 2983 4513 5906 7522 9637
1383 3009 4602 6013 7533 9857
1409 3181 4621 6047 7560 9858
1489 3246 4682 6290 7898 9897
1521 3335 4706 6360 8281
1622 3338 4739 6396 8334

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 344719
2nd Prize Rs.7000/- 68944
3rd Prize Rs.3500/-
06385 13064 13531 13755 41027
44082 54503 67994 79248 89937
4th Prize Rs.200/-
1906 2160 2585 4639 4685
5077 5732 6654 8622 9607
5th Prize Rs.100/-
0122 0842 2199 2450 4652
7009 7964 8840 9727 9969
6th Prize Rs.50/-
0010 1232 3815 5840 7306 8554
0070 1266 3825 5910 7411 8577
0112 1489 3851 6006 7505 8602
0270 1586 3913 6011 7545 8612
0403 1697 3948 6098 7587 9051
0504 1731 4026 6169 7690 9057
0693 2116 4032 6197 7787 9149
0725 2321 4093 6290 7813 9282
0736 2452 4158 6450 7940 9476
0872 2601 4198 6483 8189 9568
0952 2624 4448 6499 8290 9690
1076 3089 4961 6742 8308 9708
1087 3107 5147 6945 8430 9743
1102 3489 5212 7062 8459 9800
1139 3490 5605 7174 8476 9835
1164 3541 5692 7192 8486
1219 3724 5729 7220 8507

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 673220
2nd Prize Rs.7000/- 76126
3rd Prize Rs.3500/-
02440 05286 08951 27202 53265
54181 78246 79223 81787 87313
4th Prize Rs.200/-
0279 2988 3146 4904 5429
5724 6115 6291 7317 9014
5th Prize Rs.100/-
0025 0359 2747 3023 3383
6672 7365 7420 7556 7598
6th Prize Rs.50/-
0062 1333 3596 5466 7075 8535
0120 1391 3667 5503 7173 8796
0214 1407 3684 5596 7241 9102
0393 1447 3766 5728 7353 9121
0476 1666 3767 5971 7392 9124
0557 1853 4013 6000 7462 9228
0625 1871 4357 6036 7594 9256
0764 2078 4572 6043 7624 9387
0780 2085 4617 6307 7677 9396
0890 2290 4748 6457 7754 9512
0930 2602 4791 6490 7813 9523
1151 2777 4968 6722 7914 9782
1163 2826 5000 6777 7950 9831
1204 3081 5177 6789 8084 9919
1226 3221 5186 6814 8103 9943
1246 3224 5333 6846 8464
1289 3236 5419 6957 8498

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 281952
2nd Prize Rs.7000/- 81555
3rd Prize Rs.3500/-
13249 13657 24820 46160 46370
57984 79228 79803 79923 92438
4th Prize Rs.200/-
0163 1424 1758 2096 2110
4664 5747 7241 8049 9964
5th Prize Rs.100/-
0513 2829 4319 4976 5410
6626 6754 6866 8115 9525
6th Prize Rs.50/-
0054 2314 3942 5925 7269 8782
0200 2477 3949 6016 7407 8792
0208 2609 3973 6234 7441 8961
0385 2628 4077 6294 7510 9087
0424 2657 4481 6307 7518 9126
0468 2688 4509 6436 7676 9156
0511 2732 4617 6438 7689 9157
0546 2865 4767 6471 7701 9370
0965 3040 4811 6505 7747 9420
1283 3275 4997 6577 7943 9431
1385 3364 5100 6701 8071 9666
1479 3392 5117 6719 8174 9712
1853 3433 5170 6858 8305 9965
1963 3581 5259 6863 8375 9984
1979 3717 5686 7036 8381 9997
1993 3798 5812 7039 8468
2020 3842 5828 7093 8476

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 434285
2nd Prize Rs.7000/- 56858
3rd Prize Rs.3500/-
12768 23535 34567 45485 56229
67591 67743 78459 89527 91289
4th Prize Rs.200/-
0599 1460 2436 2991 3008
5298 5517 5888 6687 9276
5th Prize Rs.100/-
0202 0426 2533 2562 3763
4812 6043 7892 8950 9396
6th Prize Rs.50/-
0153 2176 3437 5153 6737 8386
0288 2215 3527 5423 6770 8389
0457 2245 3859 5436 6796 8660
0494 2255 4114 5698 6886 8716
0537 2319 4230 5901 6952 8740
0738 2480 4250 6211 6978 8966
0842 2527 4300 6261 6981 8974
1189 2656 4328 6339 7000 9246
1261 2668 4425 6459 7150 9546
1311 2765 4436 6484 7187 9592
1396 2842 4458 6507 7266 9606
1401 2894 4510 6526 7518 9629
1765 3016 4841 6534 7574 9721
1949 3066 4954 6606 7605 9763
1957 3239 5052 6631 7920 9950
2027 3360 5053 6650 8149
2060 3415 5109 6724 8181

## అచ్యుతాపురంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన

# ఎమ్మెల్యే విజయ్‌కుమార్


ఆదివారం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

**ఎలమంచిలి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంకటేశ్వరస్వామి వారి నైవేద్యం లడ్డు ప్రసాదం తయారీ నందు అపచారం జరిగిన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ 11రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సనాతన ధర్మం ఈ ప్రపంచానికే ఓ దిక్సూచి ఈ దేశాన్ని దోచుకోవాలని సనాతన ధర్మాన్ని పాడు చేయాలని అనేక దేశస్తులు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ వారంతా ఓడిపోయారు. అదే మాదిరిగా గత పాలకులు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి నైవేద్యం తయారీలో అపచారాన్ని తలపట్టి అతిపెద్ద తప్పు చేశారు.

ఈ తప్పుకు ప్రాయశ్చిత్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ 11రోజులపాటు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మూడు రోజులు పాటు దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదేమాదిరిగా ఎలమంచిలి నియోజకవర్గం ప్రజలంతా ఈ మూడు రోజులు పాటు వైష్ణవ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు. ఆయనతో పాటుగా నియోజకవర్గంలోని వివిధ నాయకులు దీక్ష చేపట్టడం జరిగింది.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,సెప్టెంబరు 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పెట్టుబడిదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం,సిఐఐ ఉమ్మడి భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తూ పరి శ్రమల శాఖ జీవో నె.58ని విడుదల చేసింది.

ఇటీవల విజయవాడలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సదస్సులో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.సిఐఐ మధ్య కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తూ జీవో విడుదల చేసి ఇచ్చిన మాటను మంత్రి నిలబెట్టుకున్నారు. ప్రాథమికంగా రెండేళ్ల కాలపరిమితితో ఈ ఫోరం పనిచేయనుంది. పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం, పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించనుంది. ఆర్టీజీఎస్ సమన్వయం చేయనుంది.రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూలవాతావరణం, పారిశ్రామికవేత్తలకు సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కోసం ఇప్పటికే ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డును ప్రభుత్వం పునరుద్ధరించింది.వచ్చే ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 30-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.7.07
మఖ ఉ.6.18
వర్జ్యం : మ.3.17-5.05
దు.మ.12.30-1.18,
(2) మ.2.54-3.42
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. బంధువులనుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం:** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. భూ వివాదాలు కొంతవరకు చికాకు కలిగిస్తాయి.

**మిథునం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పరిశోధనాత్మక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. రుణబాధలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆస్తి వివాదాలు తీరి ఊరటచెందుతారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శివారు గ్రామాలకూ నీరు కచ్చితంగా అందాలి



## గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం: డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల ఆరోపించారు. మంచినీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి శివారు గ్రామానికి మంచినీరు అందాల్సిన అవసరం ఉందన్నారు.ఇంటింటికి మంచినీటి కుళాయి తప్పనిసరిగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఆ దిశలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. మంచి నీరు కలుషితం కాకుండా,ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జల్‌జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సంబంధించి,రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. గత ప్రభుత్వం ఈ పథకం నిధులను వినియోగించుకోలేక పోయిందన్నారు. మంచి నీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి వనరులన్నింటిని గుర్తించి జియో ట్యాకింగ్ చేసుకుని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఇందుకై అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మంచినీటిని శుద్ధిగా ఉంచాలని, ఆ విషయంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జలజీవన డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.మంచినీటి సౌకర్యం లేని శివారు గ్రామాలపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన మంత్రిత్వశాఖల పరిధిలోని వివిధ విభాగాలపై అధికారులతో కీలక సమీక్షలు కొనసాగిస్తున్నారు. అన్ని గ్రామ పంచాయతీలకు అంటే ప్రతి గ్రామానికి,గ్రామానికి మధ్య అనుసంధాన రోడ్లు ఉండాలన్నారు. ఇంకా శివారు గ్రామాలకు తగిన రహదారి లేదు. గ్రామాల్లో విద్యుత్తు సరఫరా వ్యవస్థ బాగుండాలన్నారు. చట్టాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని పనిచేద్దామన్నారు.ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చోటుండ కూడదన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉపాధి పనుల పరిధిలో చెల్లింపులు ఆగకూడదన్నారు. అంతేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండకూడదన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఈ రాష్ట్రమైన సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలను కనీస మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా ఉండాలన్నారు.అధికారులతో ఆయన తన ఆలోచనలు పంచుకుంటూ మంచి ప్రణాళికలతో గ్రామీణ వ్యవస్థ పూర్తి స్థాయిలో అభివృద్ధిచేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టాలు,ఆదే సందర్భంలో అటవీ చట్టాలపైన ఒక అవగాహన మనకుండాలన్నారు.తనకు వీటిపై జిజ్ఞాస ఎక్కువగానే ఉందన్నారు. గ్రామాల్లో గ్రామీణ మంచినీటి వ్యవస్థ ఇప్పటికి ఏ స్థితిలో లేదన్నారు.ఈ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో మన అడుగులుండాలన్నారు,ఆయా సమీక్షల సందర్భంలో అధికారులంతా తమ శాఖలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి మెట్టుమార్గంలో మళ్లీ చిరుత సంచారం

### భయాందోళనలో నడకదారి భక్తులు

**తిరుమల,సెప్టెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ఉన్న నడకమార్గాల్లో చంద్రగిరి శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టు మార్గంలో మళ్లీ చిరుతపులి కనిపించింది. ఐదునెలల తరువాత మళ్లీ చిరుతల సంచారం ఉండటంతో నడకదారి భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం రాత్రి శ్రీవారిమెట్టు మార్గంలో ఒక్కసారిగా కంట్రోల్‌రూమ్ సమీపంలోని అటవీప్రాంతం నుండి చిరుత రావను సిసి కెమెరాల్లో భద్రత సిబ్బంది గుర్తించారు. వెంటనే అటవీఅధికారులకు సమాచారం అందించారు. అయితే చిరుత పులి సంచారం ఈ మార్గంలో ఆదనెల తరువాత కనిపించడంతో అటు భద్రత సిబ్బంది కూడా ఒకింత ఆందోళన చెందుతున్నారు. గతంలో శ్రీవారిమెట్టుమార్గంలో ఓ బాలుడిపై దాడిచేసిన ఘటన విదితమే. శ్రీవారిమెట్టుమార్గంలో కూడా భక్తులు తిరుమలకు చేరుకుంటారు. ప్రతిరోజూ ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకే భక్తులను అనుమతిస్తారు. అయితే నవంబర్‌నెల వరకు వన్యప్రాణులు సంతానోత్పత్తికి గర్భందాల్చే సమయం కావున ఇవి అడవిలో విస్తృతంగా సంచరిస్తాయని, అక్టోబర్ నెలాఖరు వరకు భక్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారులు కూడా హెచ్చరించారు. ఇప్పటికే తిరుమల ఘాటురోడ్లలో రాత్రి 8.30గంటల తరువాత ద్విచక్రవాహనదారులను అనుమతించడం లేదు. వన్యప్రాణులు, చిరుతపులులు సంచరిస్తున్నాయనే ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మరో శ్రీవారిమెట్టుమార్గంలో కనిపించడంతో చిరుత పులుల నుండి భక్తులను కాపాడేందుకు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సివిఎస్‌ఓ శ్రీధర్ హెచ్చరించారు. కాలినడక మార్గాల్లో చిరుతలు సంచారంతో భక్తులు భయాందోళన చెందుతున్నారు.

# అక్టోబర్ నుంచి రైల్వే కొత్త టైంటేబుల్



## తెలుగు రాష్ట్రాలకు కొత్తరైళ్లు వచ్చేనా?

## తెలుగు రాష్ట్రాల రాజధానులకు రైళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## కనీసం రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరిస్తారా?

## ప్రశాంతి, అమరావతి ఎక్స్‌ప్రెస్‌లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలి

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** రానున్న అక్టోబర్ నుంచి కొత్తగా అమలులోకి రానున్న రైల్వే కొత్త టైం టేబుల్‌లో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే రైళ్ల కోసం తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తమ తమ అవసరాల నిమిత్తం తెలుగు రాష్ట్రాల రాజధానులకు రాకపోకలు సాగించేందుకు ప్రయాణికుల డిమాండ్ మేరకు కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. భారతీయ రైల్వేలో అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్న రైల్వే కొత్త టైంటేబుల్‌లో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడే.. బెంగుళూరు కంటోన్‌మెంట్-విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్ మధ్య తిరిగే రైలుతోపాటు, రాయచూరు-కాకినాడ-రాయచూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణికుల నుంచి అధజకంగా డిమాండ్ ఉంది. అమరావతి రాజధాని కావడంతో సీమాంధ్ర ప్రజలు, కేంద్ర రాష్ట్రాల సిబ్బంది రాజధానికి రాకపోకలు సాగించేంఉదకు తగినన్ని రైలు సర్వీసులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీమాంధ్ర నుంచి విజయవాడకు రద్దు చేసిన పాత రైలు సర్వీసులను పునరుద్దరించాలని ప్రజలు కోరుతున్నారు. హుబ్లీ-నర్సాపూర్-హుబ్లీ మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు, భువనేశ్వర్-బెంగుళూరు-భువనేశ్వర్ మధ్య తిరిగే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అదనంగా ఒక్కొక్క స్లీపర్, థర్డ్ ఏసీ బోగీలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. గుంతకల్లు-కాచిగూడ-బోధన్-గుంతకల్లు మధ్య తిరిగే రైలును, గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు ప్యాసింజర్ రైలు సర్వీసులను, తెలుగు రాష్ట్రాల మీదుగా కొల్హాపూర్-హైదరాబాద్-కొల్హాపూర్ మధ్య తిరిగిన రైలు సర్వీసులను బెలగావి-ఖాజీపేట మధ్య మార్చి వరకు నడిపి, రద్దు చేసిన ఈ రైళ్లను తెలుగు రాష్ట్రాలతోపాటు, కర్ణాటక రాష్ట్ర ప్రజలకు హుబ్లీ-సికింద్రాబాద్-హుబ్లీల మధ్య రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు రద్దు చేసిన రైలు సర్వీసులపై ప్రత్యేక దృష్టి సారించి పునఃప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎపిలో కన్సల్టేటివ్ ఫోరం చైర్మన్‌గా మంత్రి లోకేశ్

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ జీవోను విడుదల చేసింది. ఫోరం చైర్మన్‌గా మంత్రి నారా లోకేశ్ వ్యవహరించనున్నారు. రెండేళ్ల కాలపరిమితితో ఇది పని చేయనుంది. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం పారిశ్రామికవేత్తల మధ్య అనుసంధానకర్తగా ఈ ఫోరం పనిచేయనుంది. ప్రభుత్వశాఖలను ఆర్టీజీఎస్ శాఖ సమన్వయం చేయనుంది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత స్థాయిలో రాష్ట్రం నిలుస్తుందన్నారు.

# రూ.58817 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులు

## రోడ్లు, భవనాలు, పెట్టుబడులు,మౌలికవసతుల మంత్రి బిసి. జనార్దన్ రెడ్డి



**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన జాతీయరహదారుల ప్రాజెక్టుల భూసేకరణ మరియు అటవీ క్లియరెన్స్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో చర్యలను ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని అధికారులకు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు , మౌలికవసతుల శాఖ బీ.సీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలమేరకు అన్ని ఎన్‌హెచ్ ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు , మౌలికవసతుల శాఖ బీ సీ జనార్దన్ రెడ్డి సూచించారు. విజయవాడలోని రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి కమిటీ పలు అంశాలపై చర్చించింది. రాష్ట్రంలో ప్రస్తుతం జాతీయ రహదారులకు సంబంధించి రూ.58817 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకుగానూ 2594 కి.మీ రహదారుల పనులు కొనసాగుతున్నాయి. అయితే వీటిలో ఎమ్ఓఆర్‌టిహెచ్ మరియు ఎన్ హెచ్ నియంత్రణలో ఉన్న 31 ప్రాజెక్టులు మరియు ఎన్‌హెచ్ఎఐ నియంత్రణలో ఉన్న 28 ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సమస్యలపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ సమావేశంలో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఈ ఎన్‌హెచ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి భూసేకరణ ప్రక్రియను త్వరతగతిన పూర్తిచేసే, ఆయా భూములను కాంట్రాక్టు ఏజెన్సీలకు అప్పగించడానికి సంబంధిత జిల్లా కలెక్టర్లు/ జాయింట్ కలెక్టర్లు మరియు ఎన్‌హెచ్ అధికారులకు అవసరమైన సూచనలు మంత్రి జారీ చేశారు. ఎమ్ఓఆర్‌టిహెచ్ మరియు ఎన్‌హెచ్ నియంత్రణలో ఉన్న 11 ప్రాజెక్టులు మరియు ఎన్‌హెచ్ఎఐ నియంత్రణలో ఉన్న 15 ప్రాజెక్ట్ లకు సంబంధించిన అటవీ క్లియరెన్స్ సమస్యలపై సైతం మంత్రి సమీక్షించారు. అలాగే ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు మరియు అటవీ శాఖ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భూసేకరణ అటవీ క్లియరెన్స్‌ల సమస్యల పరిష్కారానికి కడప, ప్రకాశం, సత్యసాయి, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల కలెక్టర్లతో పాటు, కర్నూలు జాయింట్ కలెక్టర్‌తోనూ మంత్రి ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. ఇకపై ప్రతి వారం బుధవారం జాయింట్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించి, ఆ వారంలో భూసేకరణ అటవీ క్లియరెన్స్ ల పురోగతిని సమీక్షించాలని సూచించారు అలాగే తదుపరి వారం సమీక్షా సమావేశానికి లక్ష్యాలను కూడా నిర్ధేశించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మెరుగైన సమన్వయం మరియు సమాచారం కలిగి ఉండటానికి త్వరితగతిన పూర్తి చేయడానికి మంత్రి జిల్లా కలెక్టర్లు, అటవీ అధికారులు ఎన్‌హెచ్ఎఐ, ఎమ్ఓఆర్‌టిహెచ్, అధికారులతో కూడిన వాట్సాప్ గ్రూప్‌ను రూపొందించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హైవే మై వే అనే వాట్సాప్ గ్రూప్‌ను కూడా క్రియేట్ చేయడం జరిగింది. ఇదే విధంగా ప్రతివార సమీక్షా సమావేశాలు నిర్వహించడం ద్వారా వచ్చే 3 నెలల్లో మోజారిటీ సమస్యలు పరిష్కరించబడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంతిలాల్ దండే ప్రిన్సిపల్ సెక్రటరీ రవాణా, రోడ్లు భవనాల శాఖ, బాలాజీ శ్రీకుష్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ వి. రామచంద్ర సిఈ, ఎన్‌హెచ్, సిఆర్ఎఫ్ విజయవాడ, రాకేష్ కుమార్, ఆర్ఓ, ఎమ్ఓఆర్‌టిహెచ్, విజయవాడ, ఆర్. కె.సింగ్ ఆర్ఓ, ఎన్‌హెచ్ఎఐ విజయవాడ శేషుకుమార్, సిఇ, సిటిఇ, టిఆర్, బి, వెలగపూడి శాఖ దీప, అటవీ శాఖ అస్టిస్టెంట్ కమీషనర్ పిసిసిఎఫ్ మంగళగిరి శ్రీనివాస్ నుపుర్ అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ , సిసిఎల్ఎ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలు విజయవంతానికి మీడియా సహకారం అవసరం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, సిపి ఎస్‌వి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** రానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించి త్వరగా అమ్మవారి దర్శనాన్ని కల్పించి ఉత్సవాలను విజయవంతం చేయడంలో మీడియా సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన,పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు మీడియా ప్రతినిథుల సలహాలు,సూచనలు స్వీకరించేందుకు ఆదివారం జిల్లా కలెక్టర్ సృజన, పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు, డిసిపి గౌతమి శాలి,దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఈవో కెఎస్ రామారావు తదితరులతో కలిసి పోలీస్ కమీషనర్ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిథులు, పోలీస్,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలందించంలో మీడియా ప్రతినిథుల సలహాలు,సూచనలు అవసరమన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకొని ఈ ఏడాది ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. దసరా సమావేశంలో పాల్గొన్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిథులు దసరా ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందచేశారు. మీడియా ప్రతినిథుల సూచనలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి 27 ప్రాంతాలలో త్రాగునీటి బాటిల్స్ సరఫరా చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించామన్నారు. భక్తుల సౌకర్యార్థం లగేజి,చెప్పులు భద్రపర్చుకునేందుకు 30 క్లాక్ రూంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అమ్మవారి దర్శనానికి విచ్చేసే వీఐపి,వివిఐపిలు,ప్రజాప్రతినిథుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి దర్శనం కల్పించి సామాన్య భక్తులకు ఇబ్బంది కల్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీడియా ప్రతినిథులకవసరమైన ప్రత్యేక డ్యూటీ పాసులను జారీ చేయనున్నామని తెలిపారు. ఎప్పటిలాగే కొండపైన రాజగోపురం సమీపంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీడియా ప్రతినిథులకు ఎదురయ్యే ఇబ్బందులను సత్వరం పరిష్కరించేలా సమన్వయానికి సమాచార శాఖ అధికారులను లైజనింగ్ అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు,మధ్యాహ్నం ఒంటి గంట నుండ రాత్రి 9 గంటల వరకు,తిరిగి అప్పటి నుండి ఉదయం 7గంటల వరకు మూడుషిఫ్టలలో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది,విధుల్లో ఉండేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు.



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

**లోటుపాట్లను సరిచేసుకుంటూ ముందుఉ: సిపి రాజశేఖరబాబు:** సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ గతేడాది ప్రింట్ మీడియాలో ప్రచురితమైన కథనాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గతఉత్సవాలలో ఎక్కడైతే లోటుపాట్లు జరుగుతున్నాయి అనేది మీడియా ప్రతినిథులు కథనాల ద్వారా తెలియ చేశారో అటువంటివి పునరావృతం కాకుండా చూసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు, ఏబిటీఎస్ ఉదయరాణి, ఎం.కృష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డిసిపి జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాలు పిండుతూ పరలోకానికి ఆలుమగలు

## రెప్పపాటులో 4 ప్రాణాలను బలిగొన్న ఒక్క పిడుగు దెబ్బ

## గోరంట్ల మండలం దిగువపల్లి తాండాలో ఘటన

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గోరంట్ల సిఐ శేఖర్

## మృతులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు, పాడి ఆవులకు రూ.35 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రకృతి చూపిన ప్రకోపానికి నిండు ప్రాణాలు బలైబాధిత కుటుంబం పాలిట పిడుగుపాటు శాపమై ఆ ఫ్యామిలీని చిన్నాభిన్నం చేసిన ఘటన ఆ గిరిజనతాండాలో విషాదాన్ని నింపింది. ఈ సంఘటన గోరంట్ల మండలం దిగువగంగపల్లితాండాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. దశరథ్‌నాయక్ (45), దేవిబాయి (42) దంపతులు తమ కుటుంబ జీవనం కోసం పాడి ఆవులను పెంచుకుంటున్న నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున పాడి ఆవుల నుండి పాలు సేకరించే నిమిత్తం దంపతులిద్దరూ ఆవు నుండి పాలు పిండుతుండగా ఒక్కసారిగా వర్షం మొదలైన నేపథ్యంలో విపరీతమైన శబ్దంతో ఆ దంపతుల సమీపంలో పిడుగు పడడంతో షాక్‌కు గురై ఆ దంపతులతో పాటు రెండు పాడి ఆవులు సైతం అక్కడికక్కడే మృత్యువాతపడిన సంఘటన ఆ తాండాలో తీవ్ర విషాదాన్ని నింపింది. వారితో పాటు తమ కుమారుడైన జగదీశం సైతం ఈ షాక్‌కు గురై విషమ పరిస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనతో మృతులిద్దరూ కొన ఊపిరితో వున్నారన్న అనుమానంతో గ్రామస్తులు హుటాహుటిన వారిని పెదపల్లికి తరలించగా అప్పటికే ఇరువురు మృతి చెందినట్లు నిర్ధారణ కావడంతో తిరిగి వారిని స్వగ్రామానికి తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకున్న గోరంట్ల సిఐ శేఖర్ అక్కడికి చేరుకుని జరిగిన సంఘటనపై వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతులకు ఒక్కొక్కరికి 4 లక్షల చొప్పన పాడి ఆవులకు ఒక్కొక్కదానికి 35 వేల రూపాయల చొప్పున పరిహారం అందచేస్తామని హామి ఇస్తూ ఆ కుటుంబానికి మంత్రి సవితమ్మ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. బాధిత కుటుంబాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాచన్నపల్లి బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచు నరేష్, తదితరులు పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.

# రూ.250 స్టాంప్‌ను ఆవిష్కరించిన బార్ కౌన్సిల్

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమ నిధి కోసం ఏపీ బార్ కౌన్సిల్ రూ.250 సింగిల్ స్టాంప్‌ను ఆవిష్కరించింది. న్యాయస్థానాల్లో దాఖలు చేసే వకాలత్‌లు/మెమో ఆఫ్ అప్పీయరెన్స్‌లపై ఈ స్టాంప్‌ను అంటించాలని జిల్లాల్లోని వివిధ బార్ అసోసియేషన్లు, న్యాయవాదులను కోరింది. ఏపీ బార్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ కౌన్సిల్ కార్యదర్శి బి.పద్మలత రూ.250 స్టాంప్‌ను ఆవిష్కరించారు. ద్వారకానాథరెడ్డి మాట్లాడుతూ ఈ స్టాంపు విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమం కోసం వినియోగిస్తామని తెలిపారు.

# తిరుమల లడ్డూ కల్తీపై నిగ్గు తేల్చాలి

## భక్తిభావం ఉన్న వారినే టిటిడి బోర్డు మెంబర్లుగా నియమించాలి: సినీనటుడు సుమన్

**గుంతకల్లు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** తిరుమల లడ్డు కల్తీపై నిగ్గు తేల్చాలని సినీనటుడు సుమన్ అన్నారు. కల్తీకి పాల్పడిన వారిని ఉగ్రవాదుల తరహాలో శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు వున్నారని ఇలాంటి చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. ఏ మతంలోనైనా సరే ప్రసాదాలను కల్తీ చేయడం ఘోరమైన తప్పిదమన్నారు. టిటిడి బోర్డు మెంబర్లుగా నియమించేవారిని పార్టీలకు అతీతంగా దైవభక్తి వున్న వారిని నియమించాలన్నారు. ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో టిటిడి బోర్డుతో పాటు ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలన్నారు. ఒక్కసారి అనుమానం వచ్చినప్పుడు నివృత్తి చేయాల్సిన బాధ్యత పాలకమండలిపై వుందన్నారు. తాను వెంకటేశ్వరస్వామి పాత్ర చేశానని ఆ పవిత్రత ఏమిటో నాకు తెలుసన్నారు. ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడేవారికి రెండేళ్ల పాటు కఠినశిక్షపడేలా చట్టాలు తీసుకరావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ కల్తీ లడ్డు వ్యవహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యులను శిక్షించాలన్నారు. అనంతరం ఆయన ప్రసిద్ధ శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, వేదపండితులు స్వాగతం పలికి స్వామివారి ఫోటోతో పాటు శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందచేశారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సినీ నటుడు సుమన్

# విజయవాడలో విషాదం

## ఇద్దరు పిల్లలతో సహా కాల్వలో దూకిన మహిళ

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో విషాదం చోటు చేసుకుంది. విజయవాడ స్క్రూ బ్రిడ్జి వద్ద ఇద్దరు పిల్లలతో కలిసి ఓ మహిళ బందర్ కాలువలో దూకింది. గమనించిన స్థానికులు ఏడాది వయసు ఉన్న చిన్నారిని బయటకు తీశారు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చిన్నారి మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మహిళ మరో చిన్నారి కోసం కాల్వలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఐరిస్ హాజరు

**విజయవాడ సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల హాజరు పెంచే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విద్యాసంస్థల్లోచదివే విద్యార్థులకు ఐరిస్ హాజరు నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులు చదివే విద్యార్థులందరికీ అమలు చేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎంతమంది తరగతులకు హాజరవుతున్నారు? ఎంతమంది రెగ్యులర్‌గా కళాశాలకు వస్తున్నారు? అనే విషయాలను తెలుసుకునేందుకు ఐరిస్ హాజరును తీసుకువస్తోంది. గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ విధానంలో విద్యార్థుల హాజరు నమోదుచేసినా ఇటీవల దీన్ని నిలిపివేశారు. ప్రైవేటులో ఎలాంటి వివరాలూ ఉండటం లేదు. దీంతో అన్నింటికీ ఐరిస్ హాజరు అమలు చేయాలని నిర్ణయించింది. యాప్ ద్వారా ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయనుంది. ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చేరుతున్నవారిలో దాదాపు 40% మంది మధ్యలో ఆపేస్తున్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఉత్తీర్ణత 57% గా ఉంటోంది. ఎంబీఏ లాంటి కోర్సుల్లో 52% మంది ఉత్తీర్ణులవుతున్నారు. దీనిలో మార్పు తీసుకొచ్చేందుకు విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం విద్యార్థుల ఐరిస్ హాజరును జ్ఞానభూమి పోర్టల్‌కు అనుసంధానం చేయనుంది. విద్యార్థుల ఐరిస్‌ను ఒకసారి యాప్‌లో అప్‌లోడ్ చేప ఆ వివరాలు మూడేళ్ల వరకు అందుబాటులో ఉంటాయి. తరగతిలో యాప్‌ఆన్ చేసి, విద్యార్థి వద్ద పెడితే వివరాలు ప్రత్యక్షమవుతాయి. వాటిని ఓకే చేస్తే హాజరు నమోదు పూర్తవుతుంది.

ఒకేసారి ముగ్గురు, నలుగురి హాజరు నమోదుచేసేలా ప్రభుత్వం యాప్‌ఉ తీసుకొస్తోంది. బోధన రుసుముల చెల్లింపునకు 75% హాజరు ఉండాలనే నిబంధన కారణంగా విద్యార్థులకు ఆ స్థాయిలో హాజరు ఉండేలా ప్రైవేటు యాజమాన్యాలు చూస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. ఐరిస్ హాజరుతో బోధన రుసుముల చెల్లింపుల్లోనూ కచ్చితత్వం వస్తుంది. సక్రమంగా చదువుకునే వారికే చెల్లింపులు జరుగుతాయి.

# రోడ్డు ప్రమాదంలో తెగి పడిన బాలుడి కాలు

**గుడ్లూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం అడవిరాజుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన గౌడ్ పేరు అశోక్ చక్రవర్తి(13) అనే బాలుడు బంధువులు స్నేహితుల తోటి రామాయపట్నం పోయి విహారయాత్ర ముగించుకుని తిరిగి గుడ్లూరు నుంచి రాజుపాలెం వెళ్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ట్రాక్టర్ వెనుక వైపు ఉండే నాగేలు తగిలి కాలు తెగి కిందపడిపోయింది. దీంతో క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ ద్వారా కావలికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు వైద్యులు సలహా మేరకు చెన్నై తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.


వార్త

విచారణకు భయపడి పారిపోయే వ్యక్తి తన నేరాన్ని తనకు తానుగా అంగీకరించినట్లే.

-వైరస్

# అధ్యక్ష ఎన్నికల్లో సైబర్ గూఢచర్యం!

అమెరికా అధ్యక్ష ఎన్నికలు రోజురోజుకూ కొత్త కొత్త ప్రచారాలతో రంగులు మారుతున్నాయి. అటు రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్, ఇటు డెమొక్రాట్ల అభ్యర్థి కమలా హ్యారిస్‌లు ప్రచారంలో పోటీపడుతుంటే కమలా దూకుడుకు కళ్లెం వేసేందుకు రిపబ్లికన్ అభ్యర్థి కొత్తకొత్త వ్యూహాలు అనుసరించాల్సి వస్తోంది. ఎన్నికల ప్రచారం సంగతి అటుంచితే ఈసారి ఎన్నికల ప్రక్రియలో ఇతర దేశాల జోక్యం పెరిగిందంటూ రిపబ్లికన్ అభ్యర్థి చేస్తున్న వాదనలు ఇప్పుడు ఎన్నికలను ప్రభావితం చేస్తున్నాయి. తన ప్రత్యర్థిని గెలిపించేందుకు ఇరాన్ హ్యాకర్లు ఆదేశ రివల్యూషనరీ గార్డ్స్ తరపున రంగంలో ఉన్నారని, ఇరాన్ తనను హత్య చేసేందుకు సైతం కుట్రలు చేస్తోందన్న ప్రచారం తెరపైకి తెచ్చారు. ఇప్పటికే రెండు పర్యాయాలు హత్యాప్రయత్నాల నుంచి తప్పించుకోగలిగిన ట్రంప్ ఇప్పుడు విదేశీ శక్తుల ప్రమేయంపై ఎక్కువ కలవరపడుతున్నట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో కూడా రిపబ్లికన్లను ఓడించేందుకు డెమొక్రాట్లకు లబ్ధి చేకూర్చేందుకు రష్యా వేగులు పని చేసారని ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. అదే రీతిలో వచ్చే నవంబరులో జరిగే ఎన్నికల్లో కూడా తన ప్రత్యర్థులకు మేలు కలిగే విధంగా చైనా, ఇరాన్, రష్యా దేశాలు పనిచేస్తున్నాయంటూ కొత్త ప్రచారానికి ట్రంప్ శ్రీకారం చుట్టారు. సహజంగానే అమెరికా ఇతర దేశాల ఎన్నికలపై ఆసక్తి చూపిస్తుంటుంది. ఆ దేశ నిఘా వ్యవస్థ ఎన్నికలు జరిగే దేశాల్లోని పార్టీల వ్యవహారశైలి, ఆపార్టీ తీరుతెన్నులు అమెరికాకు లబ్ధి చేకూర్చే అంశాలు వంటి వాటిని సేకరిస్తుంది. అదే రీతిలో రష్యా, చైనా దేశాలు కూడా ఇప్పటివరకూ ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నాయని, తాజాగా ఇప్పుడు ఇరాన్ కూడా అందుకు తోడయిందని ట్రంప్ చేస్తున్న వాదనల్లో ఎంతమేరకు బలం ఉందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ అనుమానించడానికి కారణాలు కూడా లేకపోలేదు. 2020లో ఇరాన్‌లో అత్యంత ప్రభావశీలురైన నాయకుల్లో ఒకరైన టాప్ జనరల్ ఖాసిం సులేమానీని ఇజ్రాయిల్ సాయంతో మట్టుబెట్టింది అమెరికాయే అని అందరికీ తెలిసిందే. సులేమాని హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలన్న లక్ష్యంతో అప్పటి నుంచే ఇరాన్ నిఘా సంస్థల రకరకాల ముసుగులో అమెరికాలో తిష్టవేసారని ట్రంప్ అభియోగం. అంతేకాకుండా తనకు ఇంటెలిజెన్స్ కమ్యూనిటీకి చెందిన అనేక మంది ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్రలు చేస్తోందని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాయని కూడా ట్రంప్ తన ప్రచారంలో అన్ని చోట్లా చెప్పుకుంటూ వస్తున్నారు. అమెరికా ప్రభుత్వ ఉన్నత స్థాయిలోని అధికారులు సైతం ఈ ముప్పును కొట్టిపారేయలేకపోతున్నారు. ఈ వాదనకు మరింత బలం చేకూరుస్తూ ఇరాన్‌కు చెందిన ముగ్గురిపై అభియోగాలు కూడా అమెరికా ఏజెన్సీలు కేసులు నమోదు చేసాయి. ఏడుగురు ఇరాన్ జాతీయులపై ఆంక్షలు కూడా విధించారు. సైబర్ గూఢచర్యానికి సంబంధించి వీరు అమెరికాలో తిష్టవేసి ప్రచారానికి సంబంధించిన కీలక పత్రాలను తస్కరించి తమ దేశాలకు పంపిస్తున్నారని, అలాగే ప్రత్యర్థులకు సైతం చేరవేస్తున్నట్లు దర్యాప్తు అధికారుల అభియోగాలు. ఇప్పటికే చైనా, రష్యాలు అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకుంటున్నాయన్న ఆరోపణలు న్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు ఇరాన్‌పైనా అమెరికా ఆరోపణలు చేస్తోంది. సైబర్ గూఢచర్యం కింద కీలక పత్రాలను దొంగిలించి ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న ముఖ్య వ్యక్తులకు పంపించారని ప్రాసిక్యూటర్ల అభియోగం. జోబైడెన్‌తోపాటు ప్రస్తుత అభ్యర్థి కమలా హ్యారిస్‌కు అందించారని ట్రంప్ తరపు న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. స్పియర్ ఫిషింగ్, సోషల్ ఇంజినీరింగ్ టెక్నిక్‌లు వంటి అనేక వ్యవస్థలతో ఈ గూఢచర్యం సాగిస్తున్నట్లు ట్రంప్ ఏజెన్సీలు ఆరోపిస్తున్నాయి. అమెరికా ఉన్నతాధికారులు, రాజకీయ ప్రచారంతో సంబంధం ఉన్న వ్యక్తుల ఖాతాలను హ్యాక్ చేయడం వీరి ప్రధాన కర్తవ్యం. ఈ ఆరోపణలకు తోడు ప్రముఖ సర్చింజన్ గూగుల్ సైబర్ సెక్యూరిటీ విభాగం కూడా ఇరాన్ నుండి వచ్చిన హ్యాకర్లు ముందు జోబైడెన్ ప్రచారాన్ని కూడా హ్యాక్ చేసేందుకు యత్నించారని ప్రకటించింది. ట్రంప్ చేస్తున్న ఆరోపణలకు ఈ సంస్థ సెక్యూరిటీ విభాగం చేసిన ఆరోపణలు తోడవడంతో కేవలం డొనాల్డ్ ట్రంప్ పైనే ఇరాన్ సైబర్ గూఢచర్యం చేస్తోందా లేక బరిలో ఉన్న ఇతర అభ్యర్థులపైనా చేసిందా అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది. విదేశీ ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం అనేది నిజానికి అమెరికా నుంచే వ్యాపించింది. తనకు సానుకూలం కాని దేశాల ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం, ప్రత్యర్థులు ఎన్నికైతే ఈ ఎన్నికలను తాము గుర్తించడం లేదని ప్రకటించడం వంటివి చేయడం అమెరికాకు అలవాటే. ఇప్పుడు అదే పద్ధతిని తన శత్రుదేశాలు అనుసరిస్తుండటంతో అమెరికాకు సుతరాము మింగుడు పడటం లేదు. అందుకే ఇప్పుడు ఈ మూడు దేశాలపైనా అమెరికా నిప్పులు కురిపిస్తున్నదనే చెప్పుకోవాలి. గతంలో అమెరికాపై అటు పాకిస్థాన్, ఇటు బంగ్లాదేశ్, వెనిజులా వంటి దేశాలు తమ దేశ ఎన్నికల్లో జోక్యం చేసుకుని కుట్రలు చేస్తోందని అమెరికా ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్నట్లు ఇప్పుడు అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ మూడు దేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్న అంశాలుగా పరిణమించాయని సైబర్ గూఢచర్య సంఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి. ఇపుడు ఈ గూఢచర్యం నుంచి ట్రంప్ బయటపడతారో లేదో తెలియదు కాని ఆయనకు ఓటమి భయం మాత్రం వెంటాడుతున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు.



ముందు ఇతరులు చెప్పేది మారు మాట్లాడకుండా వినడం అలవాటు చేసుకోవడం మంచి లక్షణం.

ఫ్రాన్సిస్ బేకన్



ఎక్కువగా చదవడం కాదు, ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు.

వర్డ్స్‌వర్త్

# సమస్యల్ని పక్కదారి పట్టించడానికే జమిలి ఎన్నికలు!

**జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటే ప్రజాస్వామ్య మౌలిక తత్వానికి వ్యతిరేకమే అవుతుంది. సార్వభౌమాధికారం ప్రజలకు లేకుండా ఎన్నికలను కేవలం ఒక ప్రక్రియలా, తంతులా భావించినట్టుఅవుతుంది. ఈ పద్ధతి అనుసరించడం ప్రజల బాధ్యత కేవలం అయిదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితం చేసి ఆ తరువాత ప్రజలకు ఏ పాత్రా లేకుండా చేయడమే అవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గం చేతిలోనే ఉంటుంది. క్రియాశీలంగా ఉండే ప్రజలు అయిదేళ్ల పాటు వేచి ఉండలేరు అని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ప్రజా ఉద్యమాలతో పాటు రాష్ట్రాలలో మామూలు పద్ధతుల్లో ఎన్నికలు జరుగుతూ ఉంటే ప్రజాస్వామ్య భావాలు వ్యక్తం చేయడానికి వీలుంటుంది. నిజానికి ఎన్నికల నిర్వహణ అంటే ప్రజల కార్యకలాపాల, అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వడమే. ప్రజాస్వామ్య మనుగడకు ఇది అవసరం.**

నాదెండ్ల శ్రీనివాస్

ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ తీవ్ర వివాదాస్పదమైన జమిలి ఎన్నికల దిశగా కీలక అడుగువేసింది. దీని అమలుతీరుపై ఎన్నో సందేహాలు ఉన్నా ఇదేదో చాలా సింపుల్ వ్యవహారంగా కేంద్రం భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. వాస్తవానికి మీడియాతో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ పదవీ కాలంలోనే జమిలి ఎన్నికలను అమల్లోకి తీసుకొస్తామని ప్రకటించారు.ఆ మరుసటి రోజే కేంద్రం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను ఆమోదించింది. అయితే ఇక్కడ సందేహమేమంటే జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు ఐదు రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాలి అని 2018లో లా కమిషన్ ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించిన పలు సవరణలు చేయాలని ఇదే బిజెపి ప్రభుత్వానికిఆనాడు సూచించింది. వాటిని ఒకసారి పరిశీలిస్తే ఆర్టికల్ 356 రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేసే అధికారం కేంద్రానికి ఉన్నది. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం విఫలమైనప్పుడు మాత్రమే ఈ ఆర్టికల్‌ను ఉపయోగించి కేంద్రం ఈ చర్యకు దిగాల్సి ఉంటుంది. ఒకవేళ వేరే సందర్భంలో చట్టసభ రద్దుకు నిర్ణయిస్తే అది రాజ్యాంగ విరుద్ధమే అనిపించుకొంటుంది. ఆర్టికల్ 172(1) ప్రకారం అసెంబ్లీ కాలవ్యవధి ఐదేండ్లుగా కొనసాగుతుంది. అత్యయిక స్థితిలో తప్పించి అసెంబ్లీ కాలవ్యవధిని మరే ఇతర సందర్భాల్లో పొడిగించ కూడదు. సభ తొలిసారిగా సమావేశమైన నాటి నుండి కాల పరిమితి మొదలవుతుంది. ఆర్టికల్ 324 ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ,రాజ్యసభ, శాసనసభ, శాసన మండలి ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో జరుగుతాయి. సమయానుసారం, రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఈ ఎన్నికలు జరుగుతాయి. పార్లమెంట్, శాసనసభ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలంటే చట్టసభ కాల వ్యవధిని సహేతుక కారణాలతో సవరించాల్సి ఉంటుంది. ఆర్టికల్ 83(2) ప్రకారం ప్రజా తీర్పుతో కొలువుదీరిన లోక్‌సభ కాలవ్యవధి ఐదేండ్లు. ప్రత్యేక సందర్భాల్లో మినహాయించి దిగువ సభను రద్దు చేయడానికి వీలులేదు. ఆర్టికల్ 83 ప్రకారం పెద్దల సభ కాలపరిమితికి సంబంధించి ఆర్టికల్ 83 సూచిస్తుంది. దీంతో పాటు రాజ్యాంగంలోని 2, 3 చాప్టర్స్, పార్ట్-15లోని పలు అంశాలను, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని కొన్ని నిబంధనలను జమిలి బిల్లు కోసం సవరించాల్సి ఉంటుంది. మరి ఇన్ని సవరణలు చేయాల్సిన బిజెపికి ఇప్పుడు లోక్‌సభలో సొంతంగా ఉన్నవి 240 సీట్లు మాత్రమే. అసలు సొంతంగా ప్రభుత్వాన్నే ఏర్పాటు చేసుకోలేని స్థితిలో టిడిపి, జెడియు, ఎల్‌జెపి (రాంవిలాస్) వంటి పార్టీల మద్దతు ఆధారంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అలాంటప్పుడు మరి ఈ జమిలి ఎన్నికలకు ఈ పక్షాలు మద్దతు ఇస్తాయా లేదా అన్నది ప్రశ్నార్థకం.అయితే బిజెపి మాత్రం ఈ విషయంలో ఎన్డీయే పక్షాలన్నీ బిజెపికి మద్దతుగా ఉన్నాయని, ఈ సంస్కరణల ప్రక్రియ తమకు తగినంత సంఖ్యాబలం ఉన్నదని చెబుతున్నది. కేంద్రం భావిస్తున్నట్టు 2029 ఎన్నికల నాటికి జమిలి ప్రక్రియ అమల్లోకి రావాలంటే అందుకు ఏర్పాట్లు ఇప్పటి నుంచే మొదలు పెట్టాల్సి ఉంటుంది. అంటే లోక్‌సభ, అసెంబ్లీల కాలపరిమితులను పార్లమెంటు సవరించిన తర్వాత అనేక రాష్ట్రాల అసెంబ్లీలు తమ కాలపరిమితికంటే ముందే 2029లో రద్దవుతాయి. అప్పుడు వాటికి 2029లోక్‌సభ ఎన్నికలతోపాటే పోలింగ్ నిర్వహిస్తారు. గత ఏడాది 2023లో పది రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవి మళ్లీ 2028 నాటికి ఎన్నికలకు వెళతాయి. అప్పుడు 2028లో ఏర్పడే కొత్త ప్రభుత్వాల పదవీకాలం సుమారుగా ఏడాదికి అటూ ఇటూగా మాత్రమే ఉంటుంది. వాటిలో హిమాచల్‌ప్రదేశ్,




మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఉన్నాయి. ఇకపోతే ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు మళ్లీ2027లో నిర్వహిస్తారు.అంటే 2027లో ఆ రాష్ట్రాల్లో ఏర్పడే కొత్త ప్రభుత్వాలు సుమారు రెండేళ్లే అధికారంలో ఉంటాయి. ఇక పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ అసెంబ్లీ ఎన్నికలు 2026లోనే నిర్వహించనున్నందున వాటి పదవీకాలం మూడేళ్లకు పరిమితమవుతుంది. కాబట్టి ఇప్పుడు లోక్‌సభ, రాజ్యసభల్లో బిజెపికి ఉన్న సంఖ్యాబలం రీత్యాకీలక బిల్లులు ఆమోదం పొందడంలో ప్రతిపక్షాలనుండి తీవ్ర వ్యతిరేకతను మోడీ ప్రభుత్వం ఎదుర్కొంటుంది.ఎందుకంటే జమిలి ఎన్నికలను ప్రతిపక్షాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే ఇది అంతిమంగా అధ్యక్ష పాలనకు దారి తీసి సమాఖ్య స్ఫూర్తినే దెబ్బతీసే అవకాశం ఉన్నది. కాబట్టి వాస్తవంగా ఇప్పుడు కావాల్సింది ఒకేసారి ఎన్నికలు కాదు. ప్రజాస్వామ్యం మరింతగా వర్ధిల్లే విధంగా, ధన ప్రలోభాలను గణనీయంగా తగ్గించి, ప్రజాభిప్రాయానికి చట్టసభల్లో తగు ప్రాతినిధ్యం లభించేందుకు ఉన్నంతలో మెరుగైన దామాషా పద్ధతి ఎన్నికల సంస్కరణలు కావాలి. అమెరికాలో అయితే దేశాధ్యక్ష ఎన్నికల్లో 50రాష్ట్రాల్లో రెండు చోట్ల తప్ప మిగిలినచోట్ల మెజారిటీ ఓట్లు తెచ్చుకున్న పార్టీకి అధ్యక్షుడిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీ ప్రతినిధులను మొత్తంగా కేటాయిస్తారు. కానీ మన దేశంలో నియోజకవర్గాల ప్రాతిపదిక విధానంలో డబ్బున్నపార్టీలే ప్రాతినిధ్యం పొందగలుగుతున్నాయి. కొన్ని పార్టీలకు వచ్చిన ఓట్ల మేరకు ప్రాతినిధ్యం ఉండటం లేదు. దామాషా ప్రాతినిధ్య విధానంలో డబ్బుతో ఓట్లు కొన్నప్పటికీ అలాంటివారు ఎన్నికయ్యే అవకాశం ఉండదు కనుక ఎవరూ డబ్బు పెట్టరు. నిజమైన ప్రజాభిప్రాయం వెల్లడి కావటానికి అవకాశాలు ఎక్కువ. ఇప్పుడు అధికారమే పరమావధిగా ఉన్న పార్టీలు, వ్యక్తులు డబ్బున్న వారికే పెద్దపీట వేస్తూ అధికారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. అందుకే ఏ పార్టీకి ఎంత శాతం ఓట్లు వస్తే అన్ని సీట్లు కేటాయించే దామాషా ప్రాతినిధ్యం గురించి ఒక్క వామపక్షాలు తప్ప మిగిలిన పార్టీలేవీ మాట్లాడవు. తరచూ ఎన్నికల వలన ప్రభుత్వాలు దీర్ఘకాలిక విధానాలను రూపొందించే అవకాశాలకు ఆటంకం కలుగుతుందని, ఒకేసారి ఎన్నికలు జరిగితే ఇలాంటి అవకాశం ఉండదనేది కేంద్రంలో బిజెపి వాదన. పాలకులు మారినా లక్ష్యాల నిర్దేశం, పథకాలు కొనసాగేందుకు ఏర్పాటుచేసిన ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసిన పెద్దలు దీర్ఘకాలిక విధానాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం, జనాన్ని తప్పుదారిపట్టించే వ్యవహారమే. అభివృద్ధి, ఖర్చు తగ్గించాలనే పేరుతో ప్రజాస్వామిక సూత్రాలకే విఘాతం కలిగించే ప్రతిపాదనను ముందుకు తెస్తున్నారు. ఇది ఫెడరల్ సూత్రాలకు, రాజ్యాంగ మౌలిక స్వభావానికే విరుద్ధం. ఇది ఏక వ్యక్తి ఆధిపత్యానికి దారి తీస్తుంది. అందువలన ఇది ఇక్కడికే పరిమితం అవుతుందన్న హామీ ఏముంది? పాలకపార్టీ, అధికార యంత్రాంగంలో జరుగుతున్న ఈ చర్చ, కదలికల కారణంగానే అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ జాగ్రత్తలు తాము చేసుకుంటున్నాయి. దేశ అభివృద్ధి, ప్రయోజనాల గురించి తమకు తప్ప మరొకరికి పట్టవని, అలాగే దేశభక్తి ఇతరులకు లేనట్లుగా, దేశద్రోహులకు మద్దతు ఇస్తున్నట్లు గత 10 సంవత్సరాలుగా ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తున్నారు.కానీ జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటే ప్రజాస్వామ్య మౌలికతత్వానికి వ్యతిరేకమే అవుతుంది. సార్వభౌమాధికారం ప్రజలకు లేకుండా ఎన్నికలను కేవలం ఒక ప్రక్రియలా, తంతులా భావించినట్టుఅవుతుంది. ఈ పద్ధతి అనుసరించడం ప్రజల బాధ్యత కేవలం అయిదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితం చేసి ఆ తరువాత ప్రజలకు ఏ పాత్రా లేకుండా చేయడమే అవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గం చేతిలోనే ఉంటుంది. క్రియాశీలంగా ఉండే ప్రజలు అయిదేళ్ల పాటు వేచి ఉండలేరు అని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ప్రజా ఉద్యమాలతో పాటు రాష్ట్రాలలో మామూలు పద్ధతుల్లో ఎన్నికలు జరుగుతూఉంటే ప్రజాస్వామ్య భావాలువ్యక్తం చేయడానికి వీలుంటుంది.నిజానికి ఎన్నికల నిర్వహణ అంటే ప్రజల కార్యకలాపాల, అభిప్రాయాల వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వడమే. ప్రజాస్వామ్య మనుగడకు ఇది అవసరం. జమిలి ఎన్నికల ప్రతిపాదనను ముందుకు తోయడం అంటే జనాభిప్రాయ వ్యక్తీకరణకు అవకాశం లేకుండా చేయడమే. ●

# 'సెమి రెసిడెన్షియల్' ఏర్పాటు అవసరం

కొలిపాక వెంకన్న

పూర్వం ఆశ్రమ పాఠశాలలో గురువుల వద్ద విద్యార్థులు విద్యను అభ్యసించేవారు. గతంలో దళిత విద్యార్థులను నిరక్షరాస్యత వాతావరణం నుంచి బడి వాతావరణంలోకి రప్పించడానికి సంక్షేమ హాస్టల్స్‌ను ప్రారంభించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టలలో ఉంటూ పాఠశాలకు వెళ్లే విధంగా ఉండేవి. హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు తదానంతరం గురుకులాలుగా రూపాంతరం చెందినవి. గురుకులాలు అనేవి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, జనరల్ అని విధంగా ఉండేది. గత ప్రభుత్వం కేజి టు పిజి కార్యక్రమంలో 700పైగా గురుకులాలను ప్రారంభించింది. మౌలిక సౌకర్యాలైన మరుగుదొడ్ల నిర్మాణం, ఆట స్థలాలు, సొంత భవనాలు, ఫ్యాన్లు సీసీ కెమెరాలు,కాంపౌండ్ వాల్స్, ఫర్నిచర్, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఏర్పచడంలో విఫలమైంది.ఇప్పటికీ సుమారు 700పైగా అద్దె భవనాలలో గురుకులాలు నడుస్తున్నాయి. గురుకుల పాఠశాలలంటే క్యాంపస్‌లో అన్ని సౌకర్యాలు ఉండి విద్యార్థులు, ఉపాధ్యాయులు బయట నుండి రాకుండా క్యాంపస్ ఆవరణలో ఉండే విధంగా చూడాలి. కానీ ఇప్పుడు ఉన్న గురుకుల పాఠశాల ఆ విధంగా లేవు. అందుకే ఇన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గురుకుల పాఠశాలలో తరచూ జరుగుతున్న పలు సంఘటనలు తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి.పాము కాట్లకు లోనవడం, ఎలుకలు కరవడం, కాంపౌండ్ వాల్స్ లేక, పిల్లలు పారిపోవడం, అన్నంలో పురుగులు రావడం, ప్రభుత్వాలు తగిన సౌకర్యాల కల్పనలో ఆశించినంతగాలేవు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని అకారణంగా సస్పెండ్ చేస్తూ వాళ్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఉపాధ్యాయులను కేవలం టీచింగ్‌కే పరిమితం చేయకుండా నాన్ టీచింగ్ పనులైన డిప్యూటీ వార్డెన్, సూపర్వైజర్, కేర్ టేకర్, నైట్ స్టే డ్యూటీలు, హాలిడే డ్యూటీలు, టైం టేబుల్ మార్చడం మొదలగు డ్యూటీలతో శారీరక, మానసిక, ఒత్తిడితో ఉపాధ్యాయులు సతమతవుతున్నారు. భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ జనరల్ అనే కులాల పేరుతో గురుకులాలు ఉండడం సమాజంలో విద్యార్థుల అంతరాన్ని పెంపొందిస్తుంది.దీన్ని రూపుమాపుటకు అన్ని విద్యాసంస్థలను ఒకే గొడుకు కిందకుతీసుకువచ్చి,సమాజంలోని అన్ని సామాజికవర్గాలను ఒకే చోటుకి తెచ్చి విద్యను అందించవలసిన తక్షణ అవసరం ఎంతైనా ఉన్నది. దానిలో మార్పులు సంస్కరణలు తప్పక తీసుకురావాల్సిఉంది. సెమీ రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇంటి వద్ద నుండే బస్సు సౌకర్యాన్ని కల్పించాలి.నేడు విద్యకు మంచి వాతావరణ పరిస్థితులను కల్పించవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది.కానీ ఉపాధ్యాయులు విద్యార్థులు మానసిక ఒత్తిడితోఉండడం సమాజానికి అంత శ్రేయస్కరంకాదు. ప్రభుత్వం వాటిని కల్పించడంలో శ్రద్ధను కనపరిచి మంచి సమాజాన్ని నెలకొల్పాలి. పిల్లలు, తల్లిదండ్రులు పర్యవేక్షణలో మూడో తరగతి నుండి 12వ తరగతి వరకు ఇంటి వద్ద ఉండడం వల్ల వాళ్లకు మంచి చెడుల మధ్య తేడాలను చెప్పి తగు క్రమశిక్షణత మెలిగేవిధంగా తల్లిదండ్రులు వారి పిల్లల్ని తీర్చిదిద్దుతారు.కుటుంబ బాంధవ్యాలు బలపడతాయి. గురుకులాల వద్ద తల్లిదండ్రులు తమపిల్లలను చూసి వెళ్లే సందర్భంలో జైలు వాతావరణాన్ని తలపిస్తుంది.వాళ్లు ఏడవడం, వీళ్లు ఏడవడం వంటి చాలా బాధాకరమైన సంఘటనలు కనిపిస్తాయి. వీటిని నివారించడానికి సెమి రెసిడెన్షియల్ విధానాన్ని తీసుకొచ్చి పిల్లలు ఇంటి వద్దనుంచే వచ్చేవిధంగా వాళ్లకు తగిన బస్సు సౌకర్యం కల్పించినట్లయితే పిల్లల్లో మానసిక ఒత్తిడినీ, తల్లిదండ్రుల్లో అభద్రతను తొలగించి నాణ్యమైన విద్యను, భోజన సదుపాయాలను కల్పించేలా ప్రభుత్వం తక్షణమే తగిన నిర్ణయాన్ని తీసుకోవాలి. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా విద్యకుబడ్జెట్లో 20శాతం నిధులు కేటా యించాలి. విద్యను రాజకీయంగా కాకుండా సామాజిక కోణంలో ఆలోచించి వెంటనే తగు నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ నిర్ణయాలు ఆలస్యం అయ్యే కొద్దీ ఒక తరం వెనుకపడుతుందని రాజ్యమేలే పెద్దలు గుర్తించాలి. ●

# ప్రజావాక్కు



## కించపరిచే వ్యాఖ్యలు తగదు!

**తిరుమల** లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడకంపై కొంత మంది అన్య మతస్తులు, నాస్తికుల ముసుగులో వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. కల్తీ జరిగితే ఏమైంది, ఎవరూ చనిపోలేదుగా అంటూ మీడియా ముందుకు వస్తున్నారు. ఇది భక్తులమనోభావాలకు సంబంధించిన అంశం. ఇందులో ఇతరుల జోక్యం వ్యాఖ్యలు సబబు కాదు. అయితే కొన్నిఛానళ్లు దుర్బుద్ధితో ఇటువంటి వారిని ప్రలోభ పెట్టి ప్రభుత్వంపై బురద జల్లడం, ప్రజల మధ్య ద్వేషభావం పెంచే వికృత విన్యాసాలకు తెరలేపాయి. ప్రభుత్వం ఇలా ఉద్దేశ్యపూర్వకంగా విద్వేషాలను పెంచుతున్నవారిపై చట్టపరమైనచర్యలుతీసుకోవాలి.అలాగే ఒక్కనెయ్యి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని వివిధ దేవస్థానములు కొనుగోలు చేస్తున్న అన్ని వస్తువులపై పూర్తిస్థాయిలో పరీక్షలు జరపడానికి తగిన యంత్రాంగాన్ని,నాణ్యత పరీక్షలకు ఆధునిక పరికరాలతోప్రయోగశాలలను వెంటనే ఏర్పాటు చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## జీతాలు కట్..

**దెబ్బతగిలితే** కానీ నొప్పితెలియదన్నట్టు హిమాచలం నుండి ఒక బిల్ తయారుఅయింది. అదే పార్టీఫిరాయింపుల చట్టంను ప్రతిష్ఠతను పెంచేదిశగా చర్యలు చేపట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల జీతాలు పెన్షన్‌కట్ చేయడం, ఇంతకుముందు తీసుకున్న పెన్షన్స్ కూడా కట్ చేయాలి అని నిర్ణయం చేయడం గొప్ప ముందడుగు. స్పీకర్లు ప్రభుత్వం చేతిలో తోలు బొమ్మలుగామారడం దానివల్ల సుప్రీంకోర్టు మేమే సుమోటుగా స్వీకరించి మేమేవిచారణ చేపడుతామని చెప్పడం పరిస్థితి తీవ్రతను అద్దంపడుతోంది.

-భారత అవినాష్,జనగామ

## హుందాగా వ్యవహరించాలి

**ఇటీవల** ప్రసార మాధ్యమాల్లో పాన్ మసాలా యాడ్స్ విపరీతంగా వస్తున్నాయి. సమాజంలో హోదా కలిగిన సెలబ్రిటీలు వీటిలో నటించడం చాలా బాధాకరం. వీటి వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉంది. సమాజ హితంకోసం ప్రభుత్వ యంత్రాంగంవీటిని నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో డబ్బు కోసం ఇలాంటి వాణిజ్యప్రకటనల్లో నటించకుండా సెలబ్రిటీలు హుందాగా వ్యవహరించాలి.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

## దివ్య దర్శన యాత్ర పథకాన్ని పున: ప్రారంభించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ఆర్థిక కారణాల రీత్యా తీర్థయాత్రలకు నోచుకోని ఎస్సీ,ఎస్టీ,బిసిసామాజిక వర్గాలకు చెందిన హిందూ కుటుంబాలలో ఆధ్యాత్మిక భావన కలిగించేందుకు దేవాలయాల సందర్శన కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం అన్ని ఖర్చులు భరించి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 'దివ్యదర్శన యాత్ర' పథకాన్ని2017వసంవత్సరంలో అప్పటి,ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు ప్రారంభించి విజయవంతంగా అమలు చేశారు. ఈ పథకం ద్వారా సంవత్సరానికి పదివేలమంది యాత్రికులకు రూ.వంద కోట్లబడ్జెట్ కేటాయించి రాష్ట్రంలోనిప్రతిజిల్లా నుంచి మండలాల వారీగా ఒక్కో కుటుంబం నుండి అయిదుగురు చొప్పున నెలకు 200మందికి దశలవారీగా అవకాశం కల్పించారు. ఎంతో ప్రాముఖ్యతగల ఈ పథకాన్ని మళ్లీ ప్రారంభించాలి.

- అప్పన్న గొనప, విశాఖపట్నం

## గుడ్ గవర్నెన్స్‌కి నిర్వచనం..

**ఫ్రెండ్లీపోలీసు** తరహాలో అన్ని ప్రభుత్వ శాఖల వారికి కూడా వర్తింప చేయాలి. ముఖ్యంగా ఆస్పత్రులు మున్సిపల్ కార్యాలయాలుమండల ఆఫీసులు రిజిస్ట్రేషన్ ఆఫీసులు సచివాలయం, ఇన్కమ్‌టాక్స్ డిపార్మెంట్ ఇలా అన్ని రంగాలకు దీన్ని విస్తరించాలి. ప్రజలకు అవసరమైన సేవ చేయడానికి కొందరు ప్రభుత్వ ఉద్యోగులు వెనుకడుతారు. వారిని గౌరవించారు. కనీస మర్యాదలు సైతం ఇవ్వరు. పల్లెలో మరీ దారుణం. సర్కారు ఆఫీసులో ఉద్యోగులకు వొంగివొంగి సలాం కొట్టే పరిస్థితులున్నాయి. ఇక పట్నం ఆస్పత్రుల తీరు ఘోరం. గుడ్ గవర్నెన్స్ అంటే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, అధికారులు ప్రజలకు దగ్గరవ్వాలి. వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఎన్‌కౌంటర్ సబబే

**మహారాష్ట్రలోని** బద్లాపూర్లో ఇద్దరు స్కూలు విద్యార్థినులను మానభంగం చేసి ఆపై హత్య చేసిన నేరస్తుడు అక్షయ్‌షిండేను పోలీసులు ఎన్‌కౌంటర్‌చేసి చంపడం అందరూ ఆమోదించారు. దీనిని కోర్టులు హ్యూమన్‌రైట్స్ సంఘాలు తప్పుపట్టాయి. ఇవి పోయిన మాన ప్రాణాలను తిరిగి తీసుకురాలేవు. మనదేశంలో న్యాయస్థానాలలో న్యాయం జరగడం దుర్లభం. జరిగినా ఏళ్లు పడుతుంది.ఈలోగా నిందితుడు వయసైపోయిసహజ మరణం పొందుతాడు. లేదా సామాన్యశిక్షతో బయటపడతాడు. కఠిన శిక్షలు,విచారణలోజాప్యం కారణంగానేఇవి పెరిగిపోతున్నాయి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వృద్ధిరేటు సరే.. ఉపాధి కల్పనే అతిపెద్ద సవాల్

సట్ల మురళీకృష్ణ

దేశంలో కరోనా మహమ్మారి గాయాల తర్వాత ఇప్పుడిప్పుడే జిడిపి వృద్ధిరేటు ఆశాజనకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంక్‌తోపాటు అనేక అంతర్జాతీయ ఆర్థిక సర్వేలు ఏడు శాతానికి పెరగనున్నట్లు ప్రకటించడం శుభపరిణామం. వ్యవసాయరంగంలో రికవరీతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పుంజుకోవడం ఇందుకు కారణమని ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన తన నివేదికలో స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్ నుంచి అనేక సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ మధ్యకాలిక దృక్పథం సానుకూలంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థతోపాటు, ఆసియాభివృద్ధి బ్యాంకు సైతం ఇంచుమించు భారత్ ఆర్థికవృద్ధిరేటు విషయంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. 2024-25లో దేశవాస్తవ జాతీయోత్పత్తి (జిడిపి) 6.57 శాతానికి పెరుగుతుందని ఆర్థిక సర్వే సైతం అంచనా వేసింది.భారత రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి 7.2 శాతంగా ఉంటున్నట్లు తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ అంచనాలను ఏవైపు నుంచి చూసినా, ఏ విధంగా లెక్కగట్టినా భారత్ వృద్ధిరేటు, పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. ఇది దేశ ప్రగతికి ఎంతో ఆశాజనకంగా ఉంటుందని చెప్పవచ్చు. దేశంలో వృద్ధిరేటు పెరుగుతున్నప్పటికీ, ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో భారత్ తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటుంది. ఈ విషయంలో పలు ఇంటర్నేషనల్ సంస్థలు, సర్వేలు ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే వస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్ ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో నైపుణ్యాల అభివృద్ధి విషయంలోమరిన్ని చర్యలు తీసుకుంటేనే పరిస్థితి మెరుగవుతుందని, లేకుంటే నిరుద్యోగ సమస్య మరింత పెరిగి దేశంలో అసహనం, అశాంతి తాండవించి పరిస్థితులు అదుపు తప్పే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశ జిడిపిలో 20 శాతం వాటా కలిగిన వ్యవసాయరంగంలో అత్యధికంగా 46శాతం మంది ఉపాధి పొందుతున్నప్పటికీ మొత్తం ఉద్యోగాల్లో తయారీ రంగం వాటా 11.4 శాతంగా ఉంది. ఈ వాటా 2018 కంటే తక్కువగా ఉందన్న విషయాన్ని పాలకులు గుర్తించి అందుకు తగిన చర్యలు చేపడితే భవిష్యత్తులో మరిన్ని ఆశాజనకమైన ఫలితాలు అందిపుచ్చుకోవచ్చున్నది ఆర్థిక నిపుణుల అభిప్రాయంగా ఉంది. కరోనా



తర్వాత ఉపాధి కల్పన రంగం ఇంకా పూర్తిస్థాయిలో పుంజుకోలేదని గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న వారివాటా కేవలం 25.7శాతం మాత్రమే. ఇది 18 సంవత్సరాల కనిష్టమని సిటీ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. మొత్తం వర్క్‌ఫోర్సులో ఇది 21శాతం మాత్రమేనని లెక్క కట్టింది. కరోనాకు ముందు వర్క్‌ఫోర్సులో ఉద్యోగం చేస్తున్న వారు 24 శాతంగా ఉన్నారు. ప్రస్తుతం ఆ సంఖ్య క్రమక్రమంగా తగ్గుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య దినదినం పెరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. ఇటీవల ఎన్నికల సమయంలో వీరిలో ఉన్న సంతృప్తి పాలకపార్టీ సీట్లు తగ్గడానికి ప్రధాన కారణమని పలుసంస్థలు ఇప్పటికే తేల్చి చెప్పాయి. నిరుద్యోగ సమస్యను అధిగమించి ఉద్యోగ కల్పనకు సత్వరమే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తయారీ రంగంలో ఉన్న అవకాశాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్ల భారత దేశ జనాభాలో ఇప్పటికిప్పుడు ఉద్యోగం కోరుకుంటున్న వాళ్ల సంఖ్య22 కోట్లుగా ఉందంటేనిరుద్యోగ భారతం ఎంతగా పెరిగిపోతుందో అర్థంచేసుకోవచ్చు. డిగ్రీలు పూర్తయిన 42 శాతం యువతకు ఉద్యోగ అవకాశాలు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. ఉద్యోగ కల్పన విషయంలో భారతదేశం జీ-20 సభ్యదేశాలన్నింటికన్నా పూర్తిగా వెనుకబడిపోయిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీత గోపీనాథ్ ఇటీవల దేశ పర్యటన సందర్భంగా కుండబద్దలు కొట్టినట్టు తేల్చిచెప్పారు. 2030 నాటికి దేశంలో సుమారు 15కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె తన పర్యటనలో నొక్కి చెప్పారు. జీ20 దేశాలతోపాటు ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ఉద్యోగాల కల్పన అతి తక్కువగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు కూడా. ప్రభుత్వరంగంలో ఖాళీలుగా ఉన్నటువంటి 15లక్షల ఉద్యోగ ఖాళీలను సత్వరమే భర్తీ చేసి నిరుద్యోగులకు ఊరట కల్పించాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు ప్రభుత్వం భారీగా ఉపాధి కల్పన కార్యక్రమాలను ఏకీకృతం చేస్తే మెరుగైన ఫలితాలు మన కళ్లముందు ప్రత్యక్షమవుతాయి. మనదేశానికి బలమైన వృద్ధి అవకాశాలు ఎన్నో ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వాటన్నింటినీ అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసి తమ నిబద్ధతను చాటుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి పేదరికం తగ్గించడంలో అది ఎంతో కొంత సహాయపడుతుంది. ఇలాంటి సమయంలో దేశం ప్రపంచ వాణిజ్య సామర్థ్యాన్ని అందిపుచ్చుకొని మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగ, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తేనే భారత్ ప్రగతి అనేదారిలో మరింతగా పరుగులు పెట్టగలుగుతోంది. ●

## ప్రతీకార దాడులకు రంగంలోకి
# హెజ్బుల్లా 'బ్లాక్ యూనిట్'

### అప్రమత్తమైన ఇజ్రాయెల్

**జెరూసలేం, సెప్టెంబరు 29:** హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను మట్టుబెట్టడంతో ఇప్పుడు ఆ సంస్థ ప్రతీకారం ఎలా తీర్చుకొంటుందనే అంశాన్ని ఇజ్రాయెల్ వ్యూహకర్తలు జాగ్రత్తగా గమనిస్తున్నారు. గతంలో ప్రపంచ వ్యాప్తంగా ఇజ్రాయెలీలను లక్ష్యంగా చేసుకొన్న ఓ యూనిట్ మళ్లీ రంగంలోకి దిగొచ్చని నిపుణులు చెబుతున్నారు. అదే యూనిట్ 910. దానిని బ్లాక్ యూనిట్ లేదా షోడో యూనిట్‌గా చెబుతుంటారు. ఆ ఉగ్ర సంస్థలో యూనిట్ 910 ఓ కోవర్ట్ విభాగం. గతంలో అమెరికా, ఐరోపా, ఆఫ్రికా, ఆసియాలో ఇజ్రాయెల్ వాసులను లక్ష్యంగా చేసుకొని పలు దాడులు చేసింది. దాదాపు 32 యేళ్ల క్రితం కూడా నాటి హెజ్‌బొల్లా నాయకుడు అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన సమయంలో ఈయూనిట్ ప్రతీకార దాడులు చేసింది. హెజ్‌బొల్లా వద్ద ఉన్న అత్యంత రహస్య, ప్రమాదకర యూనిట్లలో దీనిని ఒకటిగా భావిస్తారు. తలాల్ హమియా అలియాస్ అబు జాఫర్ దీనికి నాయకత్వం వహిస్తున్నాడు. లెబనాన్ బయట హెజ్‌బొల్లా దాడులను ఇదే నిర్వహిస్తుంది. ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్ కోరుతో కలిసి పనిచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా దీనికి టెర్రర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని రీసెర్చర్ తాల్ బారీ పేర్కొన్నారు. వాటి సాయంతో ఇది వేగంగా దాడులు చేస్తుందన్నారు. గతంలో 1992లో ఈ యూనిట్ బ్యూనస్ ఎయిర్స్‌లో ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయంపై బాంబు దాడి చేసింది. 1994లో అర్జెంటీనాలో యూదు కమ్యూనిటీ సెంటర్‌పై, 2012లో ఇజ్రాయెలీ పర్యాటకుల బస్సుపై ఆత్మాహుతి దాడి చేసింది. కొన్నేళ్ల నుంచి ఈ యూనిట్ దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలో కార్యకలాలు నిర్వహిస్తోంది. అమెరికా, ఐరోపాలో కూడా దీని కదలికలు గుర్తించారు. పశ్చిమ దేశాలపై పరోక్ష యుద్ధానికి ఈ యూనిట్ ఇరాన్‌కు బాగా ఉపయోగపడుతోంది బారీ అన్నారు. ఇటీవల కాలంలో యూనిట్ 910 అమెరికాలోని జెకెఎఫ్ ఎయిర్‌పోర్టుపై దాడికి ప్రణాళిక సిద్ధం చేయగా చివరి నిమిషంలో భగ్నం చేశారు. దాని ఆపరేటివ్ అలీకౌరానిని అరెస్టు చేయడంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా కుట్ర వెలుగుచూసింది.



### ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హెజ్బుల్లా కీలకనేత హతం



లెబనాన్ ఉగ్రవాద గ్రూపు హెజ్‌బొల్లాకు మరోసారి ఊహించని దెబ్బ తగిలింది. ఇజ్రాయెల్ ఆదివారం జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా కీలక నేత నబిల్‌కౌక్ హతమయ్యాడు. హెజ్‌బొల్లా సెంట్రల్ కౌన్సిల్‌లో డిప్యూటీ హెడ్‌గా ఉన్న నబిల్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ధ్రువీకరించింది. అయితే, దీనిపై హెజ్‌బొల్లా నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. గత కొన్ని వారాలుగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న భీకర దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన పలువురు సీనియర్ కమాండర్లు హతమైన సంగతి విదితమే. శుక్రవారం జరిగిన దాడిలో హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా (64) మృతి చెందడం ఆ గ్రూపునకు శరాఘాతంలా మారింది. ఈ సమయంలో మరో కీలక నేతను కోల్పోవడం గమనార్హం. నబిల్ 1995 నుంచి 2010 వరకు దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సైనిక కమాండర్‌గా పనిచేశాడు. 2020లో అతడిపై అమెరికా ఆంక్షలు విధించింది.

## దివ్యాంగ పిల్లల సమస్యల్ని న్యాయవ్యవస్థ అర్థం చేసుకోవాలి

### సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయవ్యవస్థ మొత్తం దివ్యాంగ పిల్లల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారంపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. చైల్ ప్రొటెక్షన్‌పై తొమ్మిదో జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ డివై చంద్రచూడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక సవాళ్లతో పాటు, సమాజంలో ప్రబలంగా ఉన్న పక్షపాతం, మూస పద్ధతులు, అపోహలను ఎదుర్కోవాల్సి ఉందన్నారు. దివ్యాంగ పిల్లల సమస్యలను న్యాయ వ్యవస్థ అర్థం చేసుకోవాలన్నారు. పోలీసుస్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ ఈ పిల్లల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించేలా దృష్టి నిలపాలన్నారు. సమస్యల పరిష్కారానికి 'రెస్టొరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడ ఓ మార్గమన్నారు. న్యాయ సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, చదువు చెప్పడం, వృత్తి శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని జువెనల్ జస్టిస్ చట్టం చెబుతుందన్నారు. దివ్యాంగ పిల్లలు అభివృద్ధి కోసం ఆయా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ పిల్లల గురించి మాట్లాడే సమయంలో ఇంటర్ సెక్షనాలిటీ భావనను తోసిపుచ్చలేదన్నారు. లింగం, కులం, జాతి సామాజిక ఆర్థిక హోదా వంటి గుర్తింపునకు వైకల్యం అడ్డుగీత గీస్తుందన్న ఆయన దాంతో దివ్యాంగ పిల్లలు మరింత వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

ఈ పరిణామాలు భవిష్యత్‌లో భయంకరమైన ప్రభావం చూపుతుందని ఈ క్రమంలో వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యవస్థలు ఆ బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలని జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అవసరాలను చాలా సందర్భాల్లో వ్యక్తిగత అవసరాలుగానే చూస్తున్నామన్న ఆయన.. సామాజిక బాధ్యతగా చూడడం లేదన్నారు. వ్యవస్థలు వారి అవసరాలను తీర్చలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగ పిల్లలకు అదనపు రక్షణ లభించేలా రాష్ట్రాలు చూడాలన్నారు. యూనిసెఫ్ ఇండియా సహకారంతో సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఈ జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది.



## బెంగాల్ వరదలకు కేంద్ర సాయం శూన్యం

### సిఎం మమతా బెనర్జీ ధ్వజం

**కోల్‌కత్తా, సెప్టెంబరు 29:** పశ్చిమబెంగాల్‌లోని ఉత్తరాది జిల్లాల్లో వరదలపరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తంచేసారు. ఈ ప్రకృతి విపత్తులో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎలాంటి సాయం అందడంలేదని ఆరోపించారు. తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తరాదిజిల్లాలను పరిశీలించిన ముఖ్యమంత్రి సహాయ చర్యలకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంద న్నారు. ఉత్తర బెంగాల్ వరదలతో కొట్టుమిట్టాడుతోందని కూచ్‌బెహార్, జల్పాయిగురి ఇతర జిల్లాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కోశినది పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఇతర జిల్లాలుకూడా అతలాకుతలం అవుతున్నాయని ఆమె అన్నారు. విపత్తును ఎదుర్కొనడానికి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సాయం అందించట్లేదన్నారు. ఫరక్కాబ్యారేజి నిర్వహణ పనులు సైతం చేపట్టలేదని దానివల్ల అందులో నీటినిల్వ సామర్థ్యం తగ్గిపోతున్నదని ఆగ్రహం వ్యక్తంచేసారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో విఫలం అయిందని, అందువల్లనే బెంగాల్‌లోని పలు జిల్లాల్లో వరదలు సంభవించాయని ఆరోపించారు. మానవప్రమేయంతో వచ్చిన ఈ వరదలకు డివిసిదే బాధ్యత అని అన్నారు. జార్ఖండ్ బెంగాల్ సరిహద్దుల్లో మైథాన్, పంచేత్‌లవద్ద డివిసి డ్యామ్‌లు ఉండగా డివిసి ఈ ఏడాది 5.5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలచేయడం వల్లనే తాజా వరదల పరిస్థితికి కారణమయిందని ఆమె ఆరోపించారు.

## హెజ్బుల్లా తదుపరి చీఫ్ హాషీం సైపుద్దీన్



**బీరూట్, సెప్టెంబరు 29:** ఇజ్రాయిల్ నిర్వహించిన న్యూఆర్డర్ ఆపరేషన్‌తో హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా, సంస్థ ఆపరేషన్స్ చీఫ్ ఇబ్రహీం అకీల్, టాప్ కమాండర్ ఫౌద్ షుక్ర్ ఇపుడు సెంట్రల్ కౌన్సిల్‌డిప్యూటీ హెడ్ నబిల్‌కౌక్‌లు ఇలా ఒకరివెంట ఒకరిని హతమార్చడంతో ఒక్కసారిగా హెజ్‌బొల్లాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ వాతావరణంలో హెజ్‌బొల్లా చీఫ్‌గా దివంగత చీఫ్ నస్రల్లాకు వరుసకు సోదరుడయ్యే హాషీం సైఫుద్దీన్ పేరు వినిపిస్తోంది. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గా ఉన్నాడు. హెజ్‌బొల్లాప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో ఆతడు సైతం మరణించినట్లు వార్తలు వచ్చాయి. కానీ అదేమీ లేదని ఇతర వార్తాసంస్థలు తర్వాతప్రకటించాయి. హాషీం ప్రస్తుతం హెజ్‌బొల్లా రాజకీయ వ్యవహారాల చీఫ్‌గానే కాక సంస్థ జీహాద్ కౌన్సిల్‌లో కీలక సభ్యుడు. 2017లోనే అమెరికా ఆతడిని ఉగ్రవాదిగా నిషేధిత జాబితాలో ప్రకటించింది. హెజ్‌బొల్లాకు కొమ్ముకాసే ఇరాన్‌తో ఆతడికి అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. 2020లో అమెరికా మట్టుపెట్టిన ఇరాన్ సైనిక జనరల్ ఖాసిం సులేమాని కూతురు జైనబ్‌కు హాషీం మామ అవుతాడు. నస్రల్లా మాదిరిగానే ఇతడు కూడా మతాధికారి. తలపాగతో అచ్చం నస్రల్లాను తలపించేవిధంగా కనిపిస్తాడు. 1964లో దక్షిణ లెబనాన్‌లో పుట్టాడు. 1990ల్లో ఇరాన్‌లో ఉన్నత చదువులు చదువుతుండగానే హెజ్‌బొల్లా ఆతన్ని వెనక్కు పిలిపించింది. తర్వాత ఏడాదికే నస్రల్లా హెచ్‌బొల్లాకు చీఫ్ అయ్యాడు. రెండేళ్లకే హాషీం సంస్థ కార్యనిర్వాహక మండలి సారధి అయ్యాడు. అప్పటినుంచే దివంగత నస్రల్లా వార సునిగా గుర్తింపు పొందుతూ వస్తున్నాడు. విద్యావ్యవస్థ, ఆర్థిక వ్యవహారాలు తదితరాలు చూసుకుంటున్నాడు. మారినపరిస్థితుల్లో హెజ్‌బొల్లాకు సారథి కావాలంటే సంస్థ ఇతర అగ్రనేతలతో పాటు ఇరాన్ మద్దతునూ హాషీం కూడగట్టుకోవాల్సి ఉంటుందని హెజ్‌బొల్లాకేడర్ భావిస్తోంది. ఇప్పటివరకూ నస్రల్లా హెజ్‌బొల్లాను తిరుగులేని సాయుధశక్తిగా నడిపించాడు. ఇపుడున్న కష్టకాలంలో హెజ్‌బొల్లాకు హాషీం వంటి నాయకులే ఉండాలన్న వాదన బలంగా వినిపిస్తోంది.

## నేపాల్ వరదల్లో పెరిగిన మృతుల సంఖ్య

### హిమాలయ దేశంలో 112 మంది మృతి



**ఖాట్మండు, సెప్టెంబరు 29:** నేపాల్ దేశాన్ని భారీ వర్షాలు వరదలు సతమతం చేస్తున్నాయి. గడచిన మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో వరదలు వెల్లువెత్తాయి. ఈ వరదలకు రాజధాని ఖాట్మండుతోపాటు ఎనిమిది జిల్లాల్లో భారీ సంఖ్యలో చనిపోయారు. ఆదివారం ఉదయానికి నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 112 కు చేరుకుంది. మరో 68 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు. మృతుల్లో కాభ్రే పాలన్‌చౌక్ ఏరియాకు చెందినవారు 34 మంది, లలిత్‌పూర్‌కు చెందినవారు 20 మంది దాడింగ్‌కు చెందినవారు 15 మంది, ఖాట్మండుకు చెందినవారు 12 మంది మక్వాన్‌పూర్‌కు చెందినవారు ఏడుగురు, సింధ్‌పాల్‌చౌక్‌కు చెందినవారు నలుగురు, డోలఖ్‌కు చెందినవారు ముగ్గురు, పంచ్‌తర్ భక్తపూర్ జిల్లాలకు చెందినవారు ఐదుగురు చొప్పున ఉన్నారు. వరదనీరంతా సమీపంలోని గ్రామాల్లోకి పోటెత్తింది. దాంతో అనేకప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకుపోయాయి. దాదాపు 1244 ఇళ్లు పూర్తిగా నీటమునిగాయి. దేశంలోని 44 జిల్లాల్లో వరదలు భీభత్సం సృష్టించాయని నేపాల్ మీడియాలో కథనాలు వచ్చాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడటం లాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. రోడ్లు ధ్వంసం అయ్యాయి. వరదల కారణంగా అధికారులు 39 జిల్లాల్లో రహదారులనుపూర్తిగా మూసివేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలుచేపట్టినట్లు స్థానిక మీడియా తెలిపింది. సుమారు మూడువేలమంది భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు వెల్లడించింది. ఇప్పటివరకూ వెయ్యిమందికిపైగా బాధితులను సురక్షితప్రాంతాలకు తరలించారు. సహాయక చర్యలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.


## బస్సు, ట్రక్ ఢీ: ఆరుగురు మృతి, 24 మందికి గాయాలు



**భోపాల్, సెప్టెంబరు 29:** మధ్యప్రదేశ్‌లోని మైహార్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు రోడ్డుపక్కన ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీనితో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో 24 మంది గాయపడ్డారు. మృతుల్లో నాలుగేండ్ల చిన్నారి కూడా ఉంది. ప్రయాగరాజ్‌నుంచి నాగ్‌పూర్ వెళుతుండగా ఈప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 45మంది ప్రయాణీకులున్నారు. ఈ ఘటనలో బస్సు పూర్తిగాధ్వంసం అయింది. జెసిబి, గ్యాస్ కట్టర్ సాయంతో బస్సు డోర్ కట్‌చేసి ప్రయాణీకులను బయటకు తీసుకువచ్చారు. ప్రయాణీకుల్లో కొందరు కిటికీలోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. గాయపడినవారిని సమీప ఆసుపత్రులకు తరలించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## మనతో మంచిగా ఉంటే పాక్‌కు ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చే వాళ్లం

### జమ్ముకాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**శ్రీనగర్, సెప్టెంబరు 29:** పొరుగుదేశం పాకిస్థాన్ భారత్‌తో సత్సంబంధాలుకొనసాగించి ఉంటే ఐఎంఎఫ్‌కంటే పెద్ద ఆర్థిక ప్యాకేజి ఇచ్చేవాళ్లమని కేంద్రమమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలకోసం ప్రచారంనిర్వహించిన రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ పాక్‌తీరుపై ధ్వజమెత్తారు. భారత్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న దేశంగా ఉంటే ఐఎంఎఫ్‌కంటే మంచి ప్యాకేజి ఇచ్చేవారమని అన్నారు. 370వ అధికరణం రద్దుపై అక్కసుతో జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తోందని ఇక్కడ ప్రజాస్వామ్యం వేళ్లూనుకోవడం ఆదేశానికి ఇష్టంలేదన్నారు. 2014-15లోనే జమ్ముకాశ్మీర్‌కు ప్రధాని మోడీప్రత్యేక ప్యాకేజి ఇచ్చారని, ఆప్యాకేజి ఇపుడు 90 వేల కోట్ల రూపాయలకు చేరిందన్నారు. ఐఎంఎఫ్‌నుంచి పాకిస్థాన్ కోరిన బెయిల్ ఔట్ ప్యాకేజికంటే మాప్యాకేజి ఎంతో పెద్దదని ఒకవేళ ఆదేశం స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించి ఉంటే ఐఎఉంఎఫ్‌కంటే ఎక్కువే సాయం చేసేవారమని గురేజ్ ఎన్నికల సభలో రాజ్‌నాథ్ ప్రకటించారు. పొరుగుదేశం చాలాకాలంగా ఆర్థికసాయం దుర్వినియోగంచేస్తోందని, తనభూభాగంపై ఉగ్రకార్యకలాపాల నిర్వహణకు ఇతరదేశాలనుంచి సొమ్ములు అడుగుతోందని ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ ఇపుడు దాని మిత్రదేశాలు కూడా వదిలేసాయని, అంతర్జాతీయ వేదికలపై ఒంటరిగా మారిందన్నారు. పాక్‌కు మద్దతుగా నిలిచే తుర్కియే ఇటీవల యుఎన్‌జిఎలో కాశ్మీర్‌గురించి ప్రస్తావించలేదని గుర్తుచేసారు. భారత్‌పై ఎవరైనా దాడికి పాల్పడితే వాళ్లభూభాగంపైనే గుణపాఠం చెపుతామన్నారు. ఇదిలా ఉండగా తీవ్ర ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్న పాకిస్థాన్ సాయంకోసం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలను ప్రాధేయ పడుతున్న సంగతి తెలిసిందే.



## ప్రశాంత్‌కిశోర్ కొత్తరాజకీయ పార్టీ 'జన్‌సురాజ్'

**పాట్నా,సెప్టెంబరు 29:** జన్‌సురాజ్ నేత ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కొత్త పార్టీపేరు నాయకత్వం తదితర వివరాలను అక్టోబరు రెండో తేదీ ప్రకటిస్తామని తెలిపారు. 2022 అక్టోబరు రెండున జన్‌సురాజ్‌పేరుతో ఆయన ప్రారంభించిన యాత్ర రెండేళ్లు పూర్తికానున్న సందర్భంగా పాట్నాలో ఆయన ఆదివారం మాట్లాడారు. ప్రజలు నాయకత్వ బాధ్యతలుచేపట్టేందుకు సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తపార్టీకి తాను నాయకుడిని కాదని అలా ఉండాలని తాను ఎన్నడూ అనుకోలేదని ప్రశాంత్‌కిశోర్ మరో ట్విస్ట్ ఇచ్చారు. ప్రజలే నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి ఇదే సరైన తరుణమని అన్నారు. 2022 మే 5న జన్‌సురాజ్ జర్నీ మొదలవుతోందని తానుప్రకటించానని, మూడు ప్రధాన ఉద్దేశ్యాలతో జన్‌సురాజ్ యాత్ర చేపట్టానని, ప్రజలతో చర్చించానని అన్నారు. రెండున్నరేళ్లపాటు సాగినప్రయాణం అక్టోబరు రెండోతేదీ కీలకమైలురాయికి చేరుకుంటున్నదన్నారు. ఇప్పటివరకూ సాగించిన ప్రయత్నాలతో జన్‌సురాజ్ అక్టోబరు రెండున కొత్త రాజకీయపార్టీగా అవతరిస్తుందన్నారు. రాష్ట్రప్రజలు వారి చిన్నారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడం మొదటిదని ఇందుకోసం గ్రామగ్రామానికి వెళ్లి వారిని చైతన్యవంతులను చేసామని, తప్పుదారి పట్టించే నేతలకు ఓటు వేయరాదని ప్రజల్లో అవగాహన కల్పించడం రెండవ లక్ష్యం అన్నారు. బీహార్ ప్రగతికి పనిచేయడం మూడోలక్ష్యమన్నారు. విద్య, వ్యవసాయం ఉద్యోగితపై దృష్టిపెట్టి 8500 పంచాయతీల అభివృద్ధికి వ్యూహాలను రూపొందించడం తమ ఉద్దేశ్యమని చెప్పారు.

## ఎన్నికల సభలో సొమ్మసిల్లి పడబోయిన ఖర్గే

### ఆస్పత్రికి తరలింపు



**శ్రీనగర్, సెప్టెంబరు 29:** ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అస్వస్థతకు లోనయ్యారు. కళ్లుతిరిగి కిందపడపోబోయారు. ఖర్గేపరిస్థితిని గమనించిన కాంగ్రెస్‌నేతలు వెంటనే ఆయన్ను పట్టుకుని ఆస్పత్రికి తరలించారు. ఈ విడియోక్లిప్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆదివారంనిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకూడా పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం చేసారు. కేంద్ర ప్రభుత్వం బిజెపిపై నిప్పులుకురిపించే విమర్శలుచేసారు. ఈ వ్యక్తులు ఎన్నడూ ఎన్నికలు నిర్వహించాలని కోరుకోలేదని, సుప్రీంకోర్టు ఆదేశం తర్వాతనే ఎన్నికలకు సిద్ధం అయ్యారని వారికి ఎన్నికలు అవసరం లేదని, లెఫ్టినెంట్ గవర్నర్లతో రిమోట కంట్రోల్‌తో ప్రభుత్వం నడిపేద్దామనుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రధానిమోడీ పదేళ్లలో భారతీయ యువతకు ఏమీ ఇవ్వలేదన్నారు. పదేళ్లలో మీశ్రేయస్సును తిరిగి తీసుకురాలేని వ్యక్తిని మీరెందుకు విశ్వసిస్తారని బిజెపినేత మీముందుకు వస్తే ముందు మీశ్రేయస్సు మాటేమిటని అడగాలని ఆయన కోరారు. మాట్లాడుతూనే ఖర్గే కళ్లుతిరిగి కిందపడిపోతుంటే కాంగ్రెస్‌నేతలు ఆయన్ను పట్టుకున్నారు. అయినా కూడా ఖర్గే ప్రసంగించారు. నాకు 83 ఏళ్లు నేను అంత త్వరగా చనిపోను, ప్రధాని మోడీని అధికారంనుంచి తొలగించేంత వరకూ నేను బతికే ఉంటానని అన్నారు. అనంతరం ఖర్గేను కాంగ్రెస్ నాయకులు ఆయన సీటువద్దకు తోడ్కొని వెళ్లారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను తీసుకువస్తామని, అందుకోసం పోరాడుతూనే ఉంటామని ఖర్గే ప్రకటించారు. చివరి విడతగా అక్టోబరు ఒకటవ తేదీ జరిగే పోలింగ్ కోసం జమ్ముకాశ్మీర్‌లో రాజకీయ పార్టీలు పోటీపడుతూ ప్రచారం చేస్తున్నాయి.

## సిరియాలో అమెరికా దాడులు

# 37 మంది ఉగ్రవాదులు హతం



**డమాస్కస్, సెప్టెంబరు 29:** పశ్చిమాసియాలో పెరిగిపోయిన ఉద్రిక్తపరిస్థితులకు తోడు ఇపుడు అమెరికా బలగాలు సిరియాలో కూడా వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ వరుస దాడులుతో ఈ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. అమెరికా చేసిన వైమానిక దాడుల్లో 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అగ్రరాజ్యం వెల్లడించింది. వారంతా కూడా ఇస్లామిక్ స్టేట్‌గ్రూప్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలకు చెందిన వారేనని తెలిపింది. మృతుల్లో ఇద్దరు కీలక నేతలు కూడా ఉన్నట్లు తెలిపింది. అల్‌ఖైదా అనుబంధ హుర్రాస్ ఆల్‌దీన్‌గ్రూప్‌నకు చెందినొక సీనియర్ ఉగ్రనేతతోపాటు మరో ఎనిమిది మంది లక్ష్యంగాచేసుకుని వాయవ్య సిరియాపై దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్‌కమాండ్ తెలిపింది. ఆ సీనియర్ ఉగ్రవాది స్థానికంగా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. అంతకుముందు మధ్యసిరియాలోని ఐసిస్ శిక్షణ స్థావరంపై పెద్ద ఎత్తున వైమానిక దాడి నిర్వహించి 28మంది ఉగ్రవాదులను అంతమొందించినట్లు చెప్పింది. తాజా దాడులతో ఐసిస్ శక్తిసామర్థ్యాలు క్షీణించాయని అమెరికా తెలిపింది. తమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించేవారిని సహించబోమని తెలిపింది. ఇదిలా ఉండగా గతంలో స్థానికంగా పెద్ద ఎత్తున భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్న ఐసిస్‌గ్రూప్‌మళ్లీ పంజా విసరకుండా అడ్డుకునేందుకుగాను సిరియాకు అమెరికా ప్రస్తుతం సుమారు 900 మంది భద్రతా సిబ్బందిని పంపించింది.

## పట్టణ ఓటర్లలో పోలింగ్ పట్ల పెరుగుతున్న అనాసక్తి

### సమీక్షలో సిఇసి రాజీవ్‌కుమార్



**ముంబయి, సెప్టెంబరు 29:** పట్టణ ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనడానికి అనాసక్తత చూపడం ఆందోళనకరమని మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గరిష్ట ఓటింగ్ జరిగేలా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. శాసనసభ కాలపరమితి ముగిసే నవంబరు 26 లోపు జరగనున్న ఎన్నికలు ఏర్పాట్లను పరిశీలించడానికి సహ ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూలతో కలిసి మహారాష్ట్రలో పర్యటించారు. నగరానికి చుట్టుపక్కల కొలాబా, కల్యాణ్‌ప్రాంతాల్లో ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువ పోలింగ్ నమోదయినట్లు తెలిపారు. అసంఘటిత రంగంలోని రోజువారి కూలీలకు పోలింగ్‌ర ఓజు వేతనంతో కూడిన సెలవు లభిస్తుందనిఅధికారులు ప్రచారం చేయాలని సూచించారు. మూడేళ్లకు మించి ఒకే చోట, సొంతజిల్లాల్లో పనిచేస్తున్న ప్రభుత్వాధికారులను బదిలీచేసి రెండుమూడు రోజుల్లో తమకు నివేదిక ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించామన్నారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు, ఇతర కానుకలు ఇవ్వడానికి హెలికాప్టర్లను ఉపయోగించకుండా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల వేళ సామాజిక మాధ్యమాల ద్వారా బోగస్ వార్తలు, డీప్‌ఫేక్ విడియోలు వ్యాపింపచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకోసం 1,00,186 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేస్తామని సిఇసి తెలిపారు. ఎన్నికల సన్నద్ధతపై రాజకీయ పార్టీలు అధికారులు సహా అందరితో సమావేశం అయి చర్చించినట్లు వెల్లడించారు. అభ్యర్థులకు నేర చరిత్ర ఉంటే రాజకీయ పార్టీలు ఆ విషయాన్ని ఓటర్లకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.

## తమిళనాట సన్‌రైజ్, డిప్యూటీ సిఎంగా ఉదయనిధి స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 29:** తమిళనాట డిఎంకె రాజకీయాల్లో పుత్రోత్సాహం ఊపందుకుంది. డిఎంకె గుర్తు ఉదయించే సూర్యుడి తరహాలోనే వారసుడిని డిఎంకె అధినేత క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. తమిళనాడు యువజన క్రీడలశాఖ మంత్రి ఉదయనిధిస్టాలిన్ ఆదివారం ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. మంత్రవర్గ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా మొత్తం నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేసారు. మనీలాండరింగ్‌కేసులో జ్యుడిషియల్ కస్టడీలో గడిపి బెయిల్‌పై వచ్చిన మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ కూడా మంత్రిగా ప్రమాణంచేయడం గమనార్హం. గోవి చెళియన్,ఎస్ఎం నాజర్, ఆర్.రాజేంద్రన్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. సెంథిల్‌కు విద్యుత్ ఎక్సైజ్‌శాఖ, చెళియన్‌కు విద్యాశాఖ నాజర్‌కు మైనార్టీ వ్యవహారాలు రాజేంద్రన్‌కు పర్యాటక శాఖలను కేటాయించారు. పునర్‌వ్యవస్థీకరణ సాధారణమైనదే అయినప్పటికీ ఈసారి ఉదయనిధికి డిప్యూటీ సిఎంగా బాధ్యతలు అప్పగించడంతోప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్న ఉదయనిధి ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మళ్లీ ప్రమాణం చేయలేదు. ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్లేముందు మాట్లాడిన ఉదయనిధి ఉపముఖ్యమంత్రి అనేది తనకు పదవికాదని, ఒక పెద్ద బాధ్యత అని అన్నారు. మరోవైపు ఉదయనిధికి డిప్యూటీసిఎం బాధ్యతలు అప్పగించడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. కాగా గతకొంతకాలంగా ఉదయనిధికి డిప్యూటి సిఎం బాధ్యతలు అప్పగిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే సీఎం స్టాలిన్ వీటికి చెక్‌పెడుతూ కాలక్రమంలో పార్టీ నిర్ణయాలు అమలవుతాయని చెప్పుకుంటూ వచ్చారు. రాజకీయాల్లో పరిణతి సాధిస్తే ఏదైనా సాధించవచ్చని నర్మగర్భంగా మాట్లాడుతూ దాటవేస్తూ వచ్చినా చివరకు ఆదివారం డిప్యూటి సీఎంగా పదోన్నతి కల్పించడంతో ఆప్రచారం నిజం అయింది.



లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# సమ సమాజం కోసం పాలక వర్గం స్వభావంలో మార్పు రావాలి

## దేశంలో గత రెండేళ్లలో 94 మంది బిలీనియర్లు పుట్టుకొచ్చారు

## ఆర్థిక అసమానతలు రూపుమాపే దిశలో సిపిఎం అడుగులు

## లెనిన్ శతవర్ధంతి సభలో ప్రొఫెసర్ వి.కె.రామచంద్రన్

**అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** అధికార మార్పిడి జరిగినంత మాత్రాన సమ సమాజ స్థాపన సాధ్యం కాదు.. పాలక వర్గ స్వరూపంలోనే మార్పు రావాల్సి ఉంది అని కేరళ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసరు వికె.రామచంద్రన్ పేర్కొన్నారు. లెనిన్ శతజయంతి సందర్భంగా అనంతపురం నగరంలోని అలేఖ్య ఫంక్షన్ హాల్‌లో సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యం విప్లవం అన్న అంశంపై సదస్సు జరిగింది. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికె.రామచంద్రన్ మాట్లాడుతూ.. నేటి పెటుబడిదారి వ్యవస్థలో పేద, ధనికుల మధ్య అంతరాలు అనివార్యమని మార్క్స్, లెనిన్‌లు ఇద్దరూ ఆనాడే తమ రచనల ద్వారా తెలిపారన్నారు. ఈ సమాజంలో పాలకవర్గాన్ని కూడా పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకే పని చేస్తాయని చెప్పారు. అందుకే ఈ సమాజంలో ఆర్థిక అసమానతలు అధికమని వివరించారు. రష్యాలో సోవియట్ పతనమైన 1991 తరువాత పెట్టుబడి దారి వ్యవస్థ మరింత బలపడిందన్నారు. భారతదేశంలోనూ స్వాతంత్రానికి పూర్వం సమసమాజ భావనలే అధికంగా ఉండేవని తెలిపారు. అయితే క్రమంగా వారు మారుతూ బడాపెట్టుబడి, పెట్టుబడి, భూస్వామ్య లక్షణాలు పెరిగాయని పేర్కొన్నారు. 1991లో సరళీకరణ ఆర్థిక విధానాలు దేశంలో అమలు చేయడం ప్రారంభించాక మరింత వేగవంతమయ్యాయన్నారు. దీనికి మతత్వం కూడా తోడైందని చెప్పారు. అప్పటి నుంచి ఆర్థిక అంతరాలు మరింత పెరుగుతున్నాయన్నారు. దేశంలో 271 మంది బిలియనీర్స్ ఉన్నారన్నారు. ఇందులో 94 మంది గడిచిన రెండేళ్లలో కొత్తగా పుట్టుకొచ్చారన్నారు. మరోవైపు పేదరిక, దారిద్ర్యం పెరుగుతోందన్నారు. ప్రతి నలుగురు చిన్నారుల్లో ముగ్గురికి సరైన పౌష్టికాహారం లభించడం లేదని వివరించారు. ఇది యునెస్కో చెబుతున్న గణాంకాలేనని వివరించారు. కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ అంశాలు పోవాలంటే పాలకవర్గం యొక్క స్వభావం మారాల్సి ఉంటుందన్నారు. స్వభావం మారడమంటే సమాజ మార్పు జరగాల్సి ఉందన్నారు. ఈ లక్ష్యంతోనే 1964 తరువాత సిపిఎం ఏర్పాటైందన్నారు. ఆ దిశగా దేశంలో ఆర్థిక అసమానతలను రూపుమాపే దిశగా ప్రభుత్వాలు సాగుతున్నాయన్నారు.

ఈ కార్యక్ర మంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో లెనిన్ యొక్క ఆలోచనలను మరోమారు పునరుచ్చరణ చేసుకోవాల్సి ఉందన్నారు. అందుకోసమే ఆయన శత వర్ధంతి సభలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు, డాకట్ భానుకిరణ్, ఎస్ఎం.బాషా, గోవిందరాజులు, సత్యబోస్, రాజ్‌మోహన్, రమణయ్య, లాయర్స్ సతీష్, రంగనాయకులు, సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సావిత్రి, ఒ.నల్లప్ప, బాలరంగయ్య, నాగేంద్ర, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు రామాం జినేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణ, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, పరమేష్, విద్యా సంస్థల ప్రతినిధులు జయచంద్ర, శ్రీదేవి, రామకృష్ణారెడ్డి, మనోహర్, ఇర్ఫాన్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో దసరా ఉత్సవాలు విజయవంతం చేస్తాం: మంత్రి ఆనం, ఎమ్మెల్యే సుజన





సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి, క్యూలైన్ల ద్వారా దుర్గమ్మను దర్శించుకుంటున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవ ఏర్పాట్లపై రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3 నుండి 12 వరకు జరిగే దసరా ఉత్సవాల ఏర్పాట్లను 13 శాఖలను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తిచేస్తున్నామన్నారు. సామాన్యభక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. విఐపిలకు, వివిఐపిలకు ప్రత్యేక సమయాన్ని కేటాయించడం ద్వారా సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శనమయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. 250 సిసి కేమేరాలతో భద్రతాచర్యలు, నిఘా ఏర్పాట్లు చేశామన్నారు. విఐపిలకు ఉదయం 8 నుండి 10 గంటలవరకు, మధ్యాహ్నం 2 నుండి 4 వరకు దర్శనం వుంటుందని తెలిపారు. విఐపి దర్శనాలు సమయంలో సామాన్య భక్తుల క్యూలైన్లు ఆపకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వృద్దులు, వికలాంగులకుసాయంత్రం 4 నుండి 5 వరకు దర్శనం ఏర్పాట్లు చేశామన్నారు. అక్టోబర్ 9న మూలా నక్ష త్రం సందర్భంగా దుర్గమ్మకు ముఖ్యమంత్రి పట్టువస్త్ర సమర్పణ జరుగుతుందన్నారు. తిరిగి అక్టోబర్ ఒకటవ తేది సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షిస్తామన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయంలో 2024లో జరిగే దసరా ఉత్సవాలను అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పలు సమీక్షలు నిర్వహించామని, ఉత్సవాల విజయ వంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్‌సత్యనారాయణ. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**దసరా ఉత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్దపీట :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవ ఏర్పాట్లపై ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ దసరాఉత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దసరా ఉత్సవాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు పూర్తిసాయి సౌకర్యాలందించి త్వరితగతిన శ్రీ అమ్మవారి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, మీడియా ప్రతినిధుల సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఈ సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయన్నారు. క్యూలైన్లు, స్నానఘాట్లు, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు నిరంతరం తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. 27 చోట్ల తాగునీరు బాటిల్స్ ను 24గంటలు 3 షిఫ్టుల్లో భక్తులకు అందించేలా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. లగేజి, చెప్పులకు 30 క్లాక్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విఐపి, వివిఐపిలు, ప్రజాప్రతి నిధులకోసం ప్రత్యేక సమయం కేటాయించి వారికి ఆయా సమయాల్లో దర్శనం ఏర్పాటు చేసి, సామాన్యభక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**లోటుపాట్లు సరిచేస్తు ముందుకెళ్తాం: సిపి**

గతేడాది దసరా ఉత్సవాల్లో జరిగిన లోటుపాట్లను దృష్టిలోవుంచుకుని వాటిని సరిచేస్తూ ఎవరికి ఎటువంటి ఇబ్బందితలెత్తకుండా సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది ఎక్కువమంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. వివిధ శాఖలకుచెందిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాల విజయవంతం అవడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, వైదిక ఆగమ సలహాదారులు, డిసిపిలు, ఏడిసిపిలు, పలు శాఖల అధికారులు, దేవదాయశాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**దుర్గమ్మ ఆలయానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116 ల విరాళాన్ని ఆదివారం విజయవాడకుచెందిన డి కాంతి లక్ష్మి అందించారు. అలాగే దుగ్గిరాలకు చెందిన కె శివనాగేశ్వరరావు శ్రీ అమ్మవారి స్వర్ణ తాపడం పనులకు రు.1లక్ష విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**కూచిపూడి నృత్యంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు కూచిపూడి నృత్యంతో కళాకారులు నీరాజనాలర్పించారు. ఆదివారం శ్రీ కృష్ణవేణి కళానిలయం నాట్యాచార్యులు సముద్రాల కాంచన శిష్యబృందం పలు కీర్తనలకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా ఆదివారం సూర్యోపాసన సేవను నిర్వహించారు.

# ధర్మవరంలో ఏం జరుగుతోంది?

**ముస్సిపల్ కమిషనర్ మల్లికార్జునను మంత్రి సత్యకుమార్ వెనకేసుకు రావడానికి కారణమేమిటి?**

**ధర్మవరం పట్టణంపై అనువణువు పట్టు ఉండడమేనా?**

**బిజెపి పాగా వేయడానికి వ్యూహం రచిస్తున్నారా?**



**అనంతపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంజిల్లా ధర్మవరం పట్టణంలో రానున్న రోజుల్లో బిజెపి బలాన్ని పెంచుకునేందుకు ఆ పార్టీ నేత, మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యూహంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. విశ్వహిందూ పరిషత్‌కు చెందిన కొందరు నాయకులను తన అంతరంగికులుగా పెట్టుకుని ధర్మవరంలో పట్టు సాధించేందుకు మంత్రి సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ముస్సిపల్ కమిషనర్‌గా వైసీపీ హయాంలో పనిచేసిన ముస్సిపల్ కమిషనర్ మల్లికార్జునను మంత్రి ఏరి కోరి తెచ్చుకున్నారని అభిప్రాయం ఉంది. 2021-2023 మధ్య కాలంలో వైసిపి హయాంలో ధర్మవరం ముస్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున పని చేశారు. ధర్మవరం ముస్సిపాలిటీలను అన్ని వార్డుల్లో వైసిపి, టిడిపి కార్యకర్తలు, నాయకుల బలాలు బలహీనతలపై మల్లికార్జునకు మంచి అవగాహన ఉందని, వాళ్లని ప్రస్తుతం కట్టడి చేయాలన్నా, బిజెపి వైపు తిప్పుకోవాలనుకున్నా ముస్సిపల్ కమిషనర్ మల్లికార్జున అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ధర్మవరం పట్టణంలో టిడిపి వారిని కట్టడి చేసి బిజెపి వారు వార్డుల్లో బలము పెంచుకోవాలని అంటే ముస్సిపల్ కమిషనర్ మల్లికార్జున వ్యూహాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలని బిజెపి భావిస్తోంది. విశ్వహిందూ పరిషత్‌లో ఇతర ప్రాంతాల్లో కీలకంగా పనిచేసిన కొందరు నాయకులను మంత్రి స్థానికంగా తన అంతరంగికులుగా నియమించుకుని ధర్మవరంలో పట్టు కోసం వ్యూహాలు రచిస్తున్నట్లు తెలియ వచ్చింది. రాబోయే రోజుల్లో ఇతర నేతలపై ఎక్కువ ఆధారపడకుండా ఉండాలని బిజెపి వారి ఆలోచన, అందులో భాగంగా వైసిపి హయాంలో ధర్మవరం ముస్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టిడిపి వర్గీయులు ఇక్కట్ల గురి చేశారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చెప్పిందే విధంగా నడుచుకున్నాడని అలాంటి అధికారిని మళ్లీ ఇప్పుడు ఎలా నియమించారని టిడిపి నేత పరిటాల శ్రీరామ్, ఇతర టిడిపి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు.

ముస్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున వద్దని మంత్రి కాన్వాయ్‌ని టిడిపి వర్గీయులు అడ్డుకున్నప్పటికీ మంత్రి తన పట్టు విడువటం లేదు. ముస్సిపల్ కమిషనర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో అన్నది వేచిచూడాలి. అయితే ముస్సిపల్ కమిషనర్ మల్లికార్జున విషయంలో సత్యకుమార్ మాటాడుతూ కమిషనర్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నట్లు కనిపిస్తోంది. అధికారిని అధికారిగా మాత్రమే చూడాలి, ఏ ఎమ్మెల్యే ఉంటే వారికి కొద్దొగొప్పో అనుకూలంగా చేస్తారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కొత్త అధికారుల్ని సృష్టించలేం కదా అని మంత్రి వివరణ ఇస్తున్నారు. ఇదే సమయంలో ధర్మవరం నియోజకవర్గంలో తన మద్దతుదారులకు, బిజెపి సానుభూతిపరులకు 50 శాతం కోటాను నామినేటెడ్ పోస్టులను, స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర పోస్టులు ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ వర్గీయులు పట్ల పడుతుండడం టిడిపి స్థానిక నాయకులకు, కార్యకర్తలకు మింగుడు పడలేదు.

ధర్మవరం నియోజ కవర్గంలో స్థానికంగా టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు ఉన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ కార్యకర్తలు, నాయకులు, టిడిపి వారే ఉన్నందున ఎక్కువ నామినేటెడ్ పోస్టులు టిడిపి వారికే తగ్గాలని టిడిపి వాళ్ల పట్టుబడుతున్నారు. ఇదే సమయంలో బిజెపి వారు కూడా ఎక్కువ పోస్టులు అడుగుతున్నారు. స్టోర్ డీలర్లు, తదితర నామినేటెడ్ పోస్టుల్లో విషయంలో కూటమి నేతల మధ్య పంచాయితీ కుదరడం లేదు. అందుకే స్టోర్ డీలర్లుగా ఇంకా ఎక్కువగా వైసీపీ వారు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో గత ఎన్నికల్లో మంత్రి సత్యకుమార్ విజయం కోసం పని చేసిన ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు కూడా స్థానిక పరిస్థితులను మింగుడు పడటం లేదు. మంత్రి సత్యకుమార్, యువ నేత పరిటాల శ్రీరామ్ మధ్య గ్యాప్ పెరిగే అవకాశం కనిపిస్తోంది. టిడిపి కార్యకర్తలు, టిడిపి నాయకులు ఎన్నో ప్రశ్నలు స్పందిస్తున్న మంత్రి సత్యకుమార్, ఆయన మద్దతుదారులు సమాధానం ఇస్తూనే మీరే కాదు మేము కూడా జగమొండి అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. ముస్సిపల్ కమిషనర్ విషయంలో ఎవరి మాట అని అడుగుతుందో వేచి చూడాల్సిందే. టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో ధర్మవరం నుంచి బజిఎపి తరపున గెలుపొందిన సత్యకుమార్ యాదవ్ కూడా రాష్ట్ర క్యాబినెట్‌లో ధర్మవరం నుంచి బిజెపి తరపున గెలుపొందిన సత్యకుమార్ కూడా క్యాబినెట్‌లో ఉన్నాడు. బిజెపి తరుపున ఒకే ఒక్కడున్నట్లు ఒకరేక్యాబినెట్‌లో ఉన్నారు.

కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండగానే గతంలో వివిధ రాష్ట్రాలకు బిజెపి తరపున పరిశీలకునిగా, ఇన్‌చార్జ్‌గా సత్యకుమార్ పని చేసి బిజెపి అధిష్టానం వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అందుకే ధర్మవరం సీటును బిజెపి కోటా కింద మాజీ ఎమ్మెల్యే గోనుగుట్ల సూర్యనారాయణ తెచ్చుకునేందుకు గట్టి ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదు. ఒకవైపు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ మరోవైపు బిజెపి పెద్దల అండదండలతో వ్యాపార రంగంలోకి కోట్లకు పడగలెత్తిన గోనుగుంట్ల సూర్యనారాయణ కాదని సత్యకుమార్‌కు బిజెపి టికెట్ ఇచ్చారు. ఎన్నికల్లో సత్యకుమార్ గెలిచి మంత్రి కూడా అయి ఇప్పుడు తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు.

# చిరుతపులి జింకల వద్దకే వెళ్లిందా?

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడ చూసినా చిరుత పులి గురించే చర్చ జరుగుతుంది. పాతిక రోజులుగా దివాన్ చెరువు అభయారణ్యం, కడియం నర్సరీ ప్రాంతాలలో సంచరించి ఆయా ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మూడు రోజులుగా ఎక్కడా కనిపించకుండా కూడా భయభ్రాంతులకు గురిచేస్తుంది. చిరుత కదలికలు ఉంటే ఆ ప్రాంతంలోనే కలవరపెడుతుంది. కాని అది ఎక్కడా కనిపించకపోతే మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఆందోళన కల్గిస్తుంది.

**'చిరుత కదలికలు మూడు రోజులుగా లేవు'**

ఈనెల 6న దివాన్‌చెరువు అభయారణ్యంలో ఈ చిరుత కదలికలు ప్రారంభమయ్యాయి. దాన్ని పట్టుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో ఈనెల 24న కడియం మండలం కడియపులంక దోసాలమ్మ కాలనీ ప్రాంతం నర్సరీలో మళ్లీ కనిపించింది. ఆ మరుసటి రోజు కడియపులంక గ్రామం చెంతకు చేరింది. చెక్కపల్లి వారి వీధి సమీపంలో చిరుత కదలికలు స్పష్టంగా ఉన్నాయి. అక్కడి నుంచి ఓ నర్సరీలో ఉండిపోయింది. దాన్ని పట్టుకోవడానికి 25వ తారీఖున అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. అరవై మంది అటవీ శాఖ అధికారులు పది బృందాలుగా విడిపోయి నాలుగు బోన్లు, 20 ట్రాప్ సీసీ కెమెరాలు, నాలుగు మేకపిల్లలు వంటి ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ చిరుత చాకచక్యంగా తప్పించుకుని పోయింది. శుక్ర, శని, ఆదివారాల్లో దీని జాడ ఎక్కడా కనిపించలేదు. ఆలమూరు మండలం చొప్పెల్ల లాకులు వద్ద, మండపేట శశి కాలేజీ వద్ద కనిపించింది అంటూ శనివారం పుకార్లు రాగా అటవీశాఖ అధికారులు అక్కడకు వెళ్లి వాస్తవం కాదని తేల్చారు. అయితే ఆదివారం రావులపాలెం బ్యారేజీ వద్ద చూసినట్లు పలువురు చెబుతున్నప్పటికీ అక్కడ అటవీ శాఖ అధికారులకు ఎక్కడా ఆనవాళ్లు కనిపించలేదు. అందువల్ల చిరుత అక్కడ ఉన్నట్లు వారు నిర్ధారించలేకపోతున్నారు.

**'చిరుత జింకల ప్రాంతానికి వెళ్లి ఉంటుందా...**

ఇటువంటి పరిస్థితుల్లో శనివారం రాజమహేంద్రవరంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎంఈ ప్రసాదరావు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతానికి చిరుత జాడ ఎక్కడా కనిపించలేదని వెల్లడించారు. కడియపులంక సమీపంలో గల జింకలు ఉండే పులస లంక ప్రాంతానికి వెళ్లి ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అప్పటినుంచి జింకలు ఉండే గోదావరి లంక ప్రాంతానికి చిరుత వెళ్లి ఉంటే దాన్ని పట్టుకోవడం చాలా కష్టమనే చెప్పాలి. ఎందుకంటే అక్కడ ఎలాంటి చెట్లు, నివాస షెడ్‌లు ఉండవు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా అది స్వేచ్ఛగా తప్పించుకుని పారిపోయే అవకాశం ఉంటుంది. ఇక ఆహార లేని అభి ప్రాయాలను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. కాని చట్టరీత్యా అధికారులు అలా చేయడం కుదరదు. సజీవంగానే పట్టుకోవాలి. ఒకవేళ పరిస్థితులు ప్రమాదకరంగా మారి చిరుత ప్రజలకు హాని చేసే పరిస్థితులు ఉంటే తుపాకి ద్వారా మత్తు ఇంజక్షన్ ఇవ్వాలి. అలా ఇవ్వడానికి

**కడియం ప్రాంతంలో జింకలు ఎక్కడ ఉంటాయో తెలుసా?**

**చిరుత ఆచూకీ మూడు రోజులుగా లేదు**



కడియం ప్రాంతంలో జింకలు ఉండడం వెంటనే చర్చ విపరీతంగా జరుగుతుంది. అయితే ఆ ప్రాంతంలో వందలాది జింకలు ఉంటాయి. ధవళేశ్వరం బ్యారేజీ దిగువన బుర్రిలంక, వేమగిరి ఏటిగట్టు సమీపంలో ఎత్తుగా లంక ఏర్పడింది. ఆ ప్రాంతంలో పులస చేపలు ఎక్కువగా దొరకడం వల్ల పూర్వకాలం నుంచి దాన్ని పులసల లంకగా పిలుస్తుంటారు. వందలాది ఎకరాల విస్తీర్ణంలో ఈ లంక విస్తరించి ఉంటుంది. అక్కడ వ్యవసాయ భూములు కూడా ఎక్కువగా ఉన్నాయి. దశాబ్దాల కాలంగా ఈ జింకలు ఇసుక తిన్నెలుపై ఉండే పచ్చిక బయళ్ళ చిగుర్లు తింటూ చెంగుచెంగున ఎగురుతూ జీవిస్తూ ఉంటాయి. 2022లో వచ్చిన వరదలకు అనేక జింకలు గోదావరి వరద నీటిలో కొట్టుకుపోయాయి. అయినప్పటికీ అక్కడ జింకల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఆ ప్రాంతానికి చిరుత వెళ్లి ఉంటుందని ఫారెస్ట్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**'గోదావరి లంకలో చిరుతను పట్టుకోవడం కష్టమే..** విషయంలో ఎలాంటి ఢోకా ఉండదు. జింకలతో పాటు వందలాది గొర్రెలు, మేకలను ఆ ప్రాంతంలో పెంచుతూ ఉంటారు. మందలు మందలుగా గొర్రెలు మేకలు ఉండడం వల్ల చిరుతకు ఆహారం సమస్య తలెత్తదు. అలాంటి ప్రదేశంలో చిరుతను పట్టుకోవడం కష్టంతో కూడుకున్నది. అసలు అక్కడికి వెళ్ళడానికి పడవలపై వెళ్లాల్సి ఉంటుంది. కాని డ్రోన్ కెమెరా ద్వారా చిరుత కదలికలను గుర్తించడం సులువుగానే ఉంటుందది. జన సాంద్రత తక్కువగా ఉండే అక్కడ చిరుత సంచరిస్తే ఆ ప్రాంతంలో ఉండే కొద్దిపాటి రైతులకు, గొర్రెల, మేకల కాపరులకు తప్ప పెద్దగా ప్రమాదం ఉండదని చెప్పవచ్చు.

**'చిరుతను సజీవంగా పట్టుకోవాలి..** పాతిక రోజులుగా చిరుత పులిని పట్టుకోకపోవడంతో అటవీ శాఖ అధికారులపై పలువురు విమర్శలు చేస్తున్నారు. చిరుత కనిపించిన వెంటనే కాల్చిపాడేస్తే సరిపోతుంది అంటూ అవగాహన కూడా ఎంతో అనుభవం ఉన్న వారు కావాలి. అందుకే విశాఖపట్నం నుంచి ఆ బృందాన్ని కూడా ఫారెస్ట్ అధికారులు ఇక్కడకు తీసుకొచ్చారు. ఆ చిరుత బరువు వయస్సును బట్టి మత్తు మోతాదు ఉండాలి. తక్కువ ఉంటే తిరగబడి దాడి చేసే ప్రమాదం ఉంటుంది. అలాగని ఎక్కువ ఉంటే దాని ప్రాణానికి హాని జరిగే అవకాశం ఉంటుంది. అంతేకాదు మత్తు ఇచ్చిన తర్వాత దానిని బంధించి మళ్లీ విరుగుడు ఇవ్వడానికి వెంటనే వైద్య బృందం కూడా అక్కడే ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ చిరుత సజీవంగానే పట్టుకుని తిరిగి అడవుల్లో వదిలి వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా చట్టం చెబుతున్న మాట. కాని ఇవన్నీ తెలియక చాలా మంది అధికారులు అసమర్థుల వల్ల అది తిరుగుతుందనే విమర్శలు చేస్తున్నారు. ఇవన్నీ అవగాహన లేని ఆరోపణలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి అటవీ శాఖ అధికారులు శక్తి వంచన లేకుండా దాన్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# స్వర్ణముఖి ఆనకట్ట పనులకు జైకా గ్రీన్ సిగ్నల్

## పనుల నిర్వహణకు సన్నాహాలు, పరిశీలించిన కమిటీ

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని జీవనది స్వర్ణముఖి నదిపై ఆనకట్ట వద్ద ఆధునీకరణ పనులకు గత ప్రభుత్వంలో అనుమతించింది. రూ.54కోట్లతో టెండర్లు పిలిచారు. టెండర్లను ఖరారు చేసారు. అయితే కాంట్రాక్టర్ పనులును ఎన్నికల కోడ్ రావటంతో చేపట్టలేదు. ఎన్నికల్లో అప్పటి ప్రభుత్వం ఓడిపోవటంతో కొత్త ప్రభుత్వం విధి విధానాలేమిటో తెలియక కాంట్రాక్టర్ మౌనం వహించారు. ఈ నేపధ్యంలో ఆయా నియోజకవర్గాల్లో సాగునీటి పనులకు సంబంధించి సమీక్షించిన ఉమ్మడి ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత 25శాతం కన్నా తక్కువగా జరిగి చేపట్టని పనులను ఆపివేయాలని అలాగే దాని కన్నా అధికంగా జరిగిన పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**కమిటి ప్రత్యేక పరిశీలన:** శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖి ఆనకట్ట వద్ద ఆధునీకరణ పనులతో పాటు హైదరాబాదులోని ట్యాంక్ బండ్‌లా తీర్చి దిద్దుటకు ప్రణాళిక రూపొందించారు. ఈ పనులకు సంబందిచి నిధులు మంజూరు చేసినజైకా కమిటి పనుల పరిస్థితిని ఆదివారం పరిశీలించారు. కమిటిలో నిపుణులు ఎస్ సాబజాన్, శ్రీనివాసులు రెడ్డిలు ఆకస్మికంగా పర్యటించారు. శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాల్లోని స్వర్ణముఖి ప్రాజెక్టు సత్యవేడు నియోజకవర్గంలోని ఆరణియార్,కాళంగి రిజర్వాయర్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా జైకా కమిటి ప్రతినిధులకు ఇరిగేషన్ ఇఇ మదన గోపాల్ వివరించారు. స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు సంబంధించి వివరిస్తూ ఇక్కడ పురాతన కాలం నాటి ఆనకట్టలను ఆధునీకరించటంతో పాటు ఎస్ ఎస్ కెనాల్ నుంచి నీటిని స్వర్ణముఖి నదిలో అనుసంధానం చేసి శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో బోట్ క్లబ్‌ను నిర్వహించే రీతిలో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అంతేకాక ఆనకట్ట వద్ద అభివృద్ధి పరచి సాగు నీటికి ప్రాధాన్యత కల్పించనున్నట్లు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఇక కాళంగిరిజర్వాయర్ వద్ద సుమారు 6 సంవత్సరాల నుంచి అంచనా ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఒకటి రెండు రోజుల వర్షాలకే కాళంగి రిజర్వాయర్ నిండి మిగిలిన నీరు సముద్రం పాలౌతుందని రిజర్వాయర్‌ను ఆధునీకరించాల్సి ఉందని వివరించారు. మూడు సంవత్సరాల క్రితం ప్రాజెక్టుకు సంబందించిన షట్టర్లు దెబ్బతిన్నాయని మరమ్మత్తులకు రూ.10లక్షలతో టెండర్లు పిలిచామన్నారు.



ఆరణియార్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న జైకా బృందం

**రూ.2కోట్లతో టెండర్లు:** శ్రీకాళహస్తి నీటిపారుదల శాఖ సబ్ డివిజన్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2కోట్ల నిధులతో అత్యవసరంగా పనులు చేయాల్సిన14చెరువులకు సంబందించి టెండర్లు పిలిచినట్లు ఇఇ మదనగోపాల్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈ టెండర్లు పనులు వర్షాకాలానికి ముందే చేసి చెరువులను పటిష్టం చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక తెలుగుగంగ నుంచి కండలేరు వద్ద 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేసారన్నారు. ఇందులో 400 క్యూసెక్కుల నీటిని చెన్నై తాగునీటి కోసం తిరుపతి, శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంకటగిరిల ప్రజల దాహార్తిని తీర్చటానికి ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఇంకా వ్యవసాయానికి ప్రభుత్వం నుంచి అనుమతి రాలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# అంతర్జాతీయ సెమినార్‌కు పీఆర్ ప్రాజెక్ట్స్ డీఈఈ రాంబాబు



**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

బెంగుళూరు లో నిర్వహించిన అడ్వాన్సెస్ ఇన్ బ్రిడ్జి మేనేజ్మెంట్ అంతర్జాతీయ స్థాయి సేమీనార్ కు ఏపీ నుంచి పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్స్ డీఈఈ అన్యం రాంబాబు హాజరు అయ్యారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పబ్లిక్ వర్క్స్ మినిస్టర్ సతీష్ జర్కొలి లు ముఖ్య అతిథిలుగా హాజరైన ఈ అంతర్జాతీయ స్థాయి సెమినార్ లో ఏపీ నుంచి ఒకే ఒక్క ఇంజనీరింగ్ అధికారి గా రాంబాబు పాల్గొన్నారు. ఈ సెమినార్ లో దేశంలోని మౌలిక సదుపాయాలు, అత్యాధునిక విధానాలు పై చర్చ జరిగింది.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ భారతదేశం వంతెనల విషయంలో చాలా సమస్యలను ఎదుర్కొంటోందని, ముఖ్యంగా తీర ప్రాంతాలలో ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియల వల్ల ప్రాజెక్టులు తరచుగా నిలిచిపోతాయని, దీన్ని వీలైనంత త్వరగా మరియు ప్రతి స్థాయిలో పరిష్కరించాలని ఆయన అన్నారు. సెమినార్ చర్చలో పలు అంశాలను రాంబాబు ప్రస్తావించారు. అనంతరం బెంగుళూరు మెట్రో టూ ఎయిర్పోర్ట్ ఫీల్డ్ విజిట్ లో పాల్గొని బృంద చర్చల్లో పాల్గొన్నారు.. ఈ సెమినార్ కు ప్రత్యేకంగా ఏపీ నుండి సెలెక్ట్ చేసి పంపించిన పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బి.బాలునాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు రాంబాబు. ఈ సెమినార్ లో పాల్గొన్నందు వల్ల మన లాంటి కోనసీమ ప్రాంతాలలో తుప్పు పట్టకుండా అదునాతన సాంకేతికత తో బ్రిడ్జి ల నిర్మాణం పై అవగాహనాన వచ్చిందన్నారు.





# సోమవారం "పీజీఆర్ఎస్ ప్రజల అర్జీల పరిష్కార వేదిక 'మీ కోసం"

## జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ సెప్టెంబరు 30 వ తేదీన చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. సెప్టెంబరు 30 సోమవారం "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయిలో "మీ కోసం" కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, మీ మీ అర్జీలని క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండే డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. అర్జి దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారులకి, మునిసిపల్ కమిషనర్లకు, తహసిల్దార్, ఎంపిడివో ఇతర మండల స్థాయి అధికారులకి అందచేయాలని ఆ ప్రకటనలో తెలియ చేశారు.

# రావులపాలెం గౌతమి గోదావరి లంకలో చిరుతపులి సంచారం..?

### చూసామని చెబుతున్న మత్స్యకారులు

### వెతుకులాట ప్రారంభించిన అటవీ శాఖ అధికారులు

**రావులపాలెం, సెప్టెంబరు 29 (ప్రభాతవార్త) :**

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలోని నర్సరీల వద్ద కనిపించిందని చెబుతున్న చిరుతపులి తాజాగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలోకి ప్రవేశించిందని వదంతులు వ్యాపిస్తున్నాయి. రావులపాలెం గౌతమి గోదావరి లంకల్లో చిరుతపులిని చూసామని మత్స్యకారులు చెప్పడంతో అటవీ శాఖ జిల్లా అధికారి ఎం.వి. ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆదివారం వెతుకులాట ప్రారంభించారు. ఊబలంకకు చెందిన మత్స్యకారులు గంగరాజు, వేంకటేశ్వరరావులు నదిలో చేపల వేటకు వెళ్ళినపుడు చిరుతపులిని లంకల్లో చూసామని చెబుతున్నారు. తమ అన్వేషణలో చిరుతపులి ఈ ప్రాంతంలో ఉన్నట్టుగా ప్రస్తుతానికి నిర్ధారణ కాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డి.ఎఫ్.ఓ ప్రసాదరావు చెప్పారు. అయినప్పటికీ మత్స్యకారులు చెబుతున్న దృష్ట్యా చిరుత పాద ముద్రల కోసం అన్వేషిస్తామని తెలిపారు. ఫేక్ న్యూస్ వైరల్: తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ప్రస్తుతం చిరుతపులి ఫోబియా పట్టుకుంది. సోషల్ మీడియాలో అయితే వేరు వేరు ప్రాంతాల్లో చిరుతపులి పాద ముద్రలు కనిపించాయంటూ ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. దీంతో సామాన్య ప్రజలు ఒక పక్క ఆందోళన, మరో పక్క అయోమయానికి గురవుతున్నారు. నిన్న రాత్రి ఆలమూరు, మండపేట ప్రాంతాల్లో చిరుతపులి దాడి చేసినట్టు ఒక వీడియో షేర్ అవుతుండగా, రావులపాలెం పరిసరాల్లో చిరుత పాద ముద్రలు కనిపించాయంటూ మరో పోస్ట్ వైరల్ అవుతోంది. దీనిపై అటవీ శాఖ అధికారులు స్పష్టత ఇవ్వడంతో పాటు, ఫేక్ న్యూస్ వైరల్ కాకుండా చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.





# చిరుతపులి జింకల వద్దకే.. వెళ్లిందా..?

### -కడియం ప్రాంతంలో జింకలు ఎక్కడ ఉంటాయో తెలుసా...?

### -చిరుత ఆచూకీ మూడు రోజులుగా లేదు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడ చూసినా చిరుత పులి గురించే చర్చ జరుగుతుంది. పాతిక రోజులుగా దివాన్ చెరువు అభయారణ్యం, కడియం నర్సరీ ప్రాంతాలలో సంచరించి ఆయా ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మూడు రోజులుగా ఎక్కడా కనిపించకుండా కూడా భయభ్రాంతులకు గురిచేస్తుంది. చిరుత కదలికలు ఉంటే ఆ ప్రాంతంలోనే కలవరపెడుతుంది. కాని అది ఎక్కడ కనిపించకపోతే మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఆందోళన కలిగిస్తుంది.

**చిరుత కదలికలు మూడు రోజులుగా లేవు**

ఈనెల 6న దివానచెరువు అభయారణ్యంలో ఈ చిరుత కదలికలు ప్రారంభమయ్యాయి. దాన్ని పట్టుకోడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో ఈ నెల 24న కడియం మండలం కడియపులంక దోసాలమ్మ కాలనీ ప్రాంతం నర్సరీలో మళ్లీ కనిపించింది. ఆ మరుసటి రోజు కడియపులంక గ్రామం చెంతకు చేరింది. చెక్కపల్లి వారి వీధి సమీపంలో చిరుత కదలికలు స్పష్టంగా ఉన్నాయి. అక్కడినుంచి ఓ నర్సరీ లో ఉండిపోయింది. దాన్ని పట్టుకోడానికి 25వ తారీఖున అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. అరవై మంది అడవీ శాఖ అధికారులు పది బృందాలుగా విడిపోయి నాలుగు బోన్లు, 20 ట్రాప్ కెమెరాలు, ఆరు సీసీ కెమెరాలు, నాలుగు మేకపిల్లలు వంటి ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ చిరుత చాకచక్యంగా తప్పించుకుని పోయింది. శుక్ర,శని, ఆదివారాల్లో దీని జాడ ఎక్కడా కనిపించలేదు. ఆలమూరు మండలం చొప్పెల్ల లాకులు వద్ద, మండపేట శశి కాలేజీ వద్ద కనిపించింది అంటూ శనివారం పుకార్లు రాగా అటవీశాఖ అధికారులు అక్కడకు వెళ్ళి వాస్తవం కాదని తేల్చారు. అయితే ఆదివారం రావులపాలెం బ్యారేజ్ వద్ద చూసినట్లు పలువురు చెబుతున్నప్పటికీ అక్కడ అటవీ శాఖ అధికారులకు ఎక్కడ ఆనవాళ్లు కనిపించలేదు. అందువల్ల చిరుత



అక్కడ ఉన్నట్లు వారు నిర్ధారించలేకపోతున్నారు.

**చిరుత జింకల ప్రాంతానికే వెళ్లి ఉంటుందా...**

ఇటువంటి పరిస్థితుల్లో శనివారం రాజమహేంద్రవరంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎంఈ ప్రసాదరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతానికి చిరుత జాడ ఎక్కడా కనిపించడం లేదని వెల్లడించారు. కడియపులంక సమీపంలో గల జింకలు ఉండే పులస లంక ప్రాంతానికి వెళ్లి ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అప్పటినుంచి కడియం ప్రాంతంలో జింకలు ఉండడం వెంటనే చర్చ విపరీతంగా జరుగుతుంది. అయితే ఆ ప్రాంతంలో వందలాది జింకలు ఉంటాయి. ధవళేశ్వరం బ్యారేజి దిగువన బుర్రిలంక, వేమగిరి ఏటిగట్టు సమీపంలో ఎత్తుగా లంక ఏర్పడింది. ఆ ప్రాంతంలో పులస చేపలు ఎక్కువగా దొరకడం వల్ల పూర్వకాలం నుంచి దాన్ని పులసల లంక గా పిలుస్తుంటారు. వందలాది ఎకరాల విస్తీర్ణంలో ఈ లంక విస్తరించి ఉంటుంది. అక్కడ వ్యవసాయ భూములు కూడా ఎక్కువగా ఉన్నాయి. దశాబ్దాల కాలంగా ఈ జింకలు ఇసుక తిన్నెలుపై ఉండే పచ్చిక బయళ్ళు చిగుర్లు తింటూ చెంగుచెంగున ఎగురుతూ జీవిస్తూ ఉంటాయి. 2022 లో వచ్చిన వరదలకు అనేక జింకలు గోదావరి వరద నీటిలో కొట్టుకుపోయాయి. అయినప్పటికీ అక్కడ జింకల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఆ ప్రాంతానికి చిరుత వెళ్లి ఉంటుందని ఫారెస్ట్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**గోదావరి లంకలో చిరుతను పట్టుకోవడం కష్టమే...**

జింకలు ఉండే గోదావరి లంక ప్రాంతానికి చిరుత వెళ్లి ఉంటే దాన్ని పట్టుకోవడం చాలా కష్టమనే చెప్పాలి. ఎందుకంటే అక్కడ ఎలాంటి చెట్లు, నివాస షెడ్ లు ఉండవు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా అది స్వేచ్ఛగా తప్పించుకుని పారిపోయే అవకాశం ఉంటుంది. ఇక ఆహార విషయంలో ఎలాంటి డోకా ఉండదు. జింకలతో పాటు వందలాది గొర్రెలు, మేకలను ఆ ప్రాంతంలో పెంచుతూ ఉంటారు. మందలు మందలుగా గొర్రెలు మేకలు ఉండడంవల్ల చిరుతకు ఆహారం సమస్య తలెత్తదు. అలాంటి ప్రదేశంలో చిరుతను పట్టుకోవడం కష్టంతో కూడుకున్నది. అసలు అక్కడికి వెళ్ళడానికే పడవలపై వెళ్లాల్సి ఉంటుంది. కాని డ్రోన్ కెమెరా ద్వారా చిరుత కదలికలను గుర్తించడం సులువుగానే ఉంటుంది. జన సాంద్రత తక్కువగా ఉండే అక్కడ చిరుత సంచరిస్తే ఆ ప్రాంతంలో ఉండే కొద్దిపాటి రైతులకు, గొర్రెల,మేకల కాపరులకు తప్ప పెద్దగా ప్రమాదం ఉండదని చెప్పవచ్చు.

**చిరుతన సజీవంగా పట్టుకోవాలి**

పాతిక రోజులుగా చిరుత పులిని పట్టుకోకపోవడంతో అడవి శాఖ అధికారులపై పలువులు విమర్శలు చేస్తున్నారు. చిరుత కనిపించిన వెంటనే కాల్చిపాడేస్తే సరిపోతుంది అంటూ అవగాహన లేని అభిప్రాయాలను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. కాని చట్టరీత్యా అధికారులు అలా చేయడం కుదరదు. సజీవంగానే పట్టుకోవాలి. ఒకవేళ పరిస్థితిలు ప్రమాదకరంగా మారి చిరుత ప్రజలకు హాని చేసే పరిస్థితులు ఉంటే తుపాకి ద్వారా మత్తు ఇంజక్షన్ ఇవ్వాలి. అలా ఇవ్వడానికి కూడా ఎంతో అనుభవం ఉన్న వారు కావాలి. అందుకే విశాఖపట్నం నుంచి ఆ బృందాన్ని కూడా ఫారెస్ట్ అధికారులు ఇక్కడకు తీసుకొచ్చారు. ఆ చిరుత బరువు వయసును బట్టి మత్తు మోతాదు ఉండాలి. తక్కువ ఉంటే తిరగబడి దాడి చేసే ప్రమాదం ఉంటుంది. అలాగని ఎక్కువుంటే దాని ప్రాణానికి హాని జరిగే అవకాశం ఉంటుంది. అంతేకాదు మత్తు ఇచ్చిన తర్వాత దానిని బంధించి మళ్లీ విరుగుడు ఇవ్వడానికి వెంటనే వైద్య బృందం కూడా అక్కడే ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ చిరుత సజీవంగానే పట్టుకుని తిరిగి అడవుల్లో వదిలి పెట్టాల్సి ఉంటుంది. ఇదంతా చట్టం చెబుతున్న మాట. కాని ఇవన్నీ తెలియక చాలామంది అధికారులు అసమర్థుల వల్ల అది తిరుగుతుందనే విమర్శలు చేస్తున్నారు. ఇవన్నీ అవగాహన లేని ఆరోపణలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి అటవీశాఖ అధికారులు శక్తివంచన లేకుండా దాన్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## శారీరక దృఢత్వం

# క్రీడలతోనే సాధ్యం

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్



**శంఖవరం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

శారీరక మానసిక దృఢత్వం క్రీడలతోనే సాధ్యమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ పేర్కొన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి హై స్కూల్ లో ఆదివారం యుటిఎఫ్ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, క్రీడలను మన వ్యక్తిగత జీవితంలో భాగం కావాలని క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, తద్వారా మానసిక శారీరక దృఢత్వం పెంపొందించుకుని, ఉత్సాహంగా ఉండవచ్చు అన్నారు. చేబ్రోలు హై స్కూల్ గ్రౌండ్ లో పెద్దాపురం, కాకినాడ అర్బన్, తాళ్ళరేవు, ప్రత్తిపాడు మండలాల పోటీలు నిర్వహించామని ,వీటిలో ప్రత్తిపాడు, కాకినాడ అర్బన్ సెమీ ఫైనల్ కు కాకినాడ అర్బన్ ఫైనల్కు చేరాయని, కత్తిపూడి హై స్కూల్లో జగ్గంపేట, కాకినాడ రూరల్ ,తుని ,పిఠాపురం నియోజకవర్గం టీములు పోటీ పడగా, జగ్గంపేట పిఠాపురం సెమీఫైనల్కు వచ్చి, పిఠాపురం ఫైనల్ చేరిందన్నారు ఫైనల్ పోటీల్లో పిఠాపురం నియోజకవర్గం టీము కాకినాడ అర్బన్ టీం పై 62 పరుగులు తేడాతో విజయం సాధించింది అన్నారు. క్రీడలకు ఎంపైర్ గా టి వెంకట రాజు వ్యవహరించారు .విజయం సాధించిన టీం ని ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, గౌరవ అధ్యక్షులు ఎం సాయిరాం, జిల్లా కార్యదర్శి తోట సీతారామయ్య, సిహెచ్ సూరిబాబు, సత్యనారాయణ ,ఎస్ వీరబాబు, టి సత్తిబాబు ,పైడిరాజు జయప్రకాష్ లు గెలిచిన టీమ్ని అభినందించారు .

# దొంగతనాలతో ప్రజల బెంబేలు..

### వెలుగు చూసేవి కొన్నే... తెలియనివి ఎన్నో..

### బయటకు వెళ్లేందుకు భయపడుతున్న మహిళలు..

**అంబాజీపేట,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త..**

మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాలతో మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అంబాజీపేట పోస్టాఫీస్ ఎదురుగా ఉన్న ఎరువుల దుకాణం, సమీపంలో ఉన్న విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలోను ఆదివారం అర్ధరాత్రి సమయంలో చోరీలు జరిగాయి. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తేలుగుంట్ల మాచరరావు (రాజు)కు చెందిన విజయలక్ష్మి ఏజెన్సీ ఎరువులు,పురుగు మందుల షాపునకు వెనుక ఉన్న గోడౌన్ నుండి గుర్తు తెలియని వ్యక్తి షాపులోకి ప్రవేశించి సుమారు రూ.70 వేలు నగదును అపహరించుకుపోయాడు. షాపులో ఉన్న క్యాష్ కౌంటర్లో నగదును గుర్తు తెలియని వ్యక్తి దొంగలిస్తున్నట్లుగా సీసీ కెమెరాలో నమోదు అయ్యిందని షాపు యజమాని రాజు తెలిపారు. అలాగే షాపునకు కూత వేటు దూరంలో వీరభద్ర థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో చోరీ జరిగింది. గుడిలో ఉన్న ధర్మ డిబ్బిని పగలకొట్టి అందులో ఉన్న సుమారు రూ.5వేలు నగదును అపహరించుకుపోయారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. చోరీ జరిగిన రెండు ప్రాంతాలను స్థానిక పోలీసులు పరిశీలించారు. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో అంబాజీపేట మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నా చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించినట్లు దాఖలాలు లేవు. గంగలకుర్రు అగ్రహారం, ముక్కామల కాలువ గట్టు, కముజువారిలంక గ్రామాలలో మహిళల మెడలో ఉన్న బంగారు ఆభరణాలను లాక్కెల్లిపోయారని బాధితులు ఫిర్యాదు చేశారు. అలాగే ఆలయాలలో ధర్మ డిబ్బీలు, దుకాణాల్లో చోరీలు జరుగుతున్నా స్థానిక పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చోరి జరిగిన కేసుల్లో కొన్నే వెలుగులోకి వస్తున్నాయని, బహిర్గతం కాని కేసులు మరెన్నో ఉంటాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మహిళలు గుడి,గోపురాలు, దేవాలయాలకు పగటి సమయంలో కూడా ఒంటరిగా వెళ్లేందుకు భయపడుతున్నారు. వచ్చేనెల 3 నుండి ప్రారంభమయ్యే దేవీ శరన్నవరాత్రులు మహోత్సవాల సందర్భంగా ఉదయం,సాయంత్రం, రాత్రి సమయాలలో తొమ్మిది రోజులపాటు మహిళలు అమ్మవారి దేవాలయాలకు వెళుతుంటారని,ఈ సమయాలలో పోలీసు నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# పేదల బ్యాంక్ ఆర్యపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

## పేదల పక్షాన నిలవాలని మంత్రి కందుల దుర్గేష్ సూచన

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ఆర్యపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పేద ప్రజల బ్యాంక్ అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం రాజమహేంద్రవరంలోని వీటీ డిగ్రీ కాలేజ్ లో ఆర్యపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 105వ సాధారణ మహాజన సభ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఒకానొక దశలో ఆర్యపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రగతి కుంటుపడిపోతుందన్న భయం అందరిలో ఉన్న సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సంబంధిత బ్యాంక్ పాలకులు అభివృద్ధిని సాధించేలా పట్టాలెక్కించారన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఎంతో అనుభవం ఉన్న చైర్మన్ చల్లా శంకర్రావు నేతృత్వంలో, ఇతర డైరెక్టర్ల సారథ్యంలో పేద ప్రజలకు లోన్ లు ఇవ్వడం, బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించడంలో సఫలీకృతులయ్యారని మంత్రి తెలిపారు. రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన చల్లా శంకర్రావు తన తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారన్నారు ఆర్యపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అద్భుతమైన ప్రగతి సాధించాలని, పేదల పక్షాన నిలిచి నెంబర్ 1 బ్యాంకుగా కీర్తి ప్రతిష్టలు గడించాలని మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. ప్రస్తుతం అర్బన్ బ్యాంక్ సరైన పాలకవర్గం చేతిలో ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్యపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆర్యపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, వైస్ చైర్మన్ పరమేష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సహకార బ్యాంకు సేవలను
# సద్వినియోగం చేసుకోవాలి..
### డిసిసిబి నోడల్ అధికారి శ్రీనివాస్..



**అంబాజీపేట,సెప్టెంబరు 29, ప్రభాతవార్త..**
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహకార బ్యాంకు అందిస్తున్న సేవలను రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి పి శ్రీనివాస్ తెలిపారు. అంబాజీపేటలో డీసీసీ బ్యాంకు అందిస్తున్న సేవలు, డిపాజిట్లు సేకరణపై ఆదివారం క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ డిపాజిట్లపై ఎక్కి వడ్డీనిస్తూ, తక్కువ వడ్డీతో అందిస్తున్న పంట రుణాలను, ఖాతాదారులు రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతు నేస్తం స్కీమ్ ద్వారా ఎకరానికి రూ.8లక్షలు చొప్పున రుణాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నామని, చిన్న మొత్తాల పొదుపు డిపాజిట్లు సదుపాయం కలదని, బ్యాంక్ ఖాతాదారులుగా చేరి వినియోగించుకోవాలన్నారు. సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయం, బంగారం పై రుణాలు,గృహ నిర్మాణం, మరమ్మతులకు రుణాలు ఇస్తున్నామన్నారు. అనంతరం డిపాజిట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ బి.నాగేశ్వరరావు,అసిస్టెంట్ మేనేజర్ సత్య,అంబాజీపేట, చిరతపూడి సొసైటీల సీఈఓలు కుంపట్ల అయ్యప్ప నాయుడు,భీమరాజు, సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీమాద్రామాయణ ప్రవచనాలు..
### శ్రీరామ పట్టాభిషేకం జరిపించిన అప్పన రవికుమార్, రేవతి దంపతులు..



**అంబాజీపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త..**
అంబాజీపేటలో జరుగుతున్న శ్రీమాద్రామాయణ ప్రవచనాలు ఆదివారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకంతో ముగిశాయి.స్థానిక పెద్ద వీధిలో ఉన్న ఎ. వి.ఆర్ గ్రాండ్ ఎ. సి కల్యాణ మండపంలో ఈ నెల 22 నుండి శ్రీ మద్రామాయణ ప్రవచనాలు జరుగుతున్నాయి.గుంటూరు జిల్లా నంబూరు కాళీవన ఆశ్రమ ప్రవచన కర్త శ్రీనివాస రామానుజదాసు ప్రవచనాల రూపంలో రామాయణ ఘట్టాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించారు. ప్రవచనాలు ముగింపు సందర్భంగా నిర్వాహకులు అప్పన రవికుమార్, రేవతి దంపతులు ఆదివారం శ్రీరామపట్టాభిషేకం నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు సుసర్ల బుజ్జి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,పూజలు,శ్రీరామ పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం రామానుజదాసు మాట్లాడుతూ శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించడం వల్ల సకల శుభాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామానుజదాసును కార్యక్రమ నిర్వాహకులు రవికుమార్,రేవతి దంపతులతో పాటు గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అప్పన వాసు,బాలాజీ,ప్రభాకర్,సీతారాం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కుక్క కాటుకు వేగంగా వేగంగా రేబిస్ వ్యాధి



**అమలాపురం,సెప్టెంబరు29,ప్రభాతవార్త**
కుక్క కాటు వల్ల రేబిస్ వ్యాధి మనుషులకు త్వరగా సోకుతుందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటరావు సూచించారు.ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా అమలాపురం పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ విజయ రెడ్డి ఆధ్వర్యంలో పెంపుడు వీధి కుక్కల కు ఉచితంగా రేబీస్ వ్యాధి టీకా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మార్కెట్లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పసుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి,కమిషనర్ కెవిఆర్ఆర్ రాజు హాజరై ఈశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మార్కెట్ ఏరియాలో ఉన్న వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి టీకాలు వేశారు.వీటితో పాటు పెంపుడు కుక్కల యజమానులు కూడా తమ కుక్కలను తీసుకువచ్చి టీకాలు వేయించారు.మున్సిపల్ మార్కెట్ ఏరియాలో 102 కుక్కల కుట్టికాలు వేసినట్లు సహాయ సంచాలకులు డాక్టర్ విజయ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారు గోవింద్, యండమూరి గంగా, లైన్స్ క్లబ్ గవర్నర్ అనిల్ కుమార్, పశువైద్యాధికారులు శ్రీనివాస రావు,నారాయణరావు,పూర్ణిమ ఏబిసిపా తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేట సిఐ గా వై ఆర్ కె శ్రీనివాస్
### -ఎమ్మెల్యే నెహ్రూ కలిసిన సిఐ



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):**
జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వై ఆర్ కే శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు చేపట్టిన అనంతరం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయన గతంలో జగ్గంపేట, గండేపల్లి పోలీస్ స్టేషన్లలో ఎస్ఐ గా పనిచేశారు. జగ్గంపేట సర్కిల్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటానని శాంతిభద్రతలు కాపాడుతానని సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు
# మద్దతుగా ఒంటికాళ్ల పై దీక్ష



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):**
కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష కు మద్దతుగా జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఒంటి కాళ్లపై నిలబడి దీక్ష తీసుకుని తమ మద్దతును తెలియజేశారు.తొలుత ఆలయం వద్ద శుభ్రం చేసి ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాయల మణికంఠ, సుంకర రాజు, ఎలుగుబంటి శ్రీను భవాని,సంకాబత్తుల రాంబాబు,కాయల తాతీలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ హాస్పిటల్లో మెగా కార్డియాక్ క్యాంపు
### : పాత్రికేయులకు ఉచిత గుండె సంబంధిత పరీక్షలు





**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 29(ప్రభాతవార్త):**
ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భముగా సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో మెగా కార్డియాక్ క్యాంపు ఏర్పాటు చేశారు. హాస్పిటల్ అధినేత డా బి హెచ్ పి ఎస్ వీర్రాజు పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా 'గుండె సంబంధిత పరీక్షలు' నిర్వహించారు. ఈ అవకాశాన్ని అనేక మంది మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకున్నారు. ఈ సందర్భముగా ప్రముఖ హృదయ వైద్య నిపుణులు డా.యూ. ఆదినారాయణ , ఎస్ ఎన్ పాండా మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలకు మూలం ఆహారపుఅలవాట్లు మాత్రమేనన్నారు. ఆరోగ్యకరమైన మరియు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని,క్రమం తప్పకుండా గుండె సంబంధిత పరీక్ష పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కోవిడ్ అనంతరం హృద్రోగుల సంఖ్య పెరిగిందన్నారు. సకాలంలో హాస్పటల్ కు వచ్చినట్లయితే గుండెపోటు వలన కలుగుతున్న అకాల మరణాలను 80% తగ్గించవచ్చు అన్నారు. సూర్య గ్లోబల్ హాస్పిటల్స్ అధినేత డా.బిహెచ్ పీఎస్.వీర్రాజు మాట్లాడుతూ 24 గంటలు కార్డియాలిజిస్ట్స్ అందుబాటులో ఉన్నందున అనేక మందికి త్వరితగతిలో వైద్య సేవలు అందించ గలుగుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజా, సీఈవో తిరుపతి రావు, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భావనారాయణ ఆలయంలో అడిషనల్ కమిషనర్ ప్రత్యేక పూజలు



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 29(ప్రభాతవార్త):**
సర్పవరం క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయానికి అడిషనల్ కమిషనర్, అన్నవరం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి రామచంద్ర మోహన్ దంపతులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో లక్ష్మీనారాయణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని వేద పండితులతో వేద ఆశీర్వచనం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రత్తిపాడు సబ్ రిజిస్టర్ గా డేనియల్....



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**
ప్రత్తిపాడు సబ్ రిజిస్టర్ గా డానియల్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన పిఠాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి బదిలీపై ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ డానియల్ ని దస్తావేజు లేకర్లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన సబ్ రిజిస్టర్ సుబ్బారెడ్డి తుని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి బదిలీ పై వెళ్లారు.

## భట్లపాలెం బివిసిలో ఫ్రెషర్స్ డే వేడుకలు




**అమలాపురంరూరల్ ప్రభాతవార్త సెప్టెంబర్ 29**
అమలాపురం మండలం భట్లపాలెం బివిసి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సైన్స్ లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మక ప్రతిభను వెలికితీసే ఉద్దేశ్యంతో బివిసి విద్యా సంస్థలు ప్రతీఏటా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు.ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో జాయిన్ అయ్యిన విద్యార్థులుకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు ఈసిఈ,సివిల్,ఈఈఈ, సియస్ఈ, ఏఐ సీనియర్ విద్యార్థులు తమజూనియర్ విద్యార్థులు కు స్వాగతం పలుకుతూ చేసే ఈ కార్యక్రమలులో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి అనంతరం బివిసి గ్రూప్స్ అధినేత బోనం కనకయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యధిక యువ జనాభా కలిగిన దేశం మన భారతదేశమని, మానవ వనరులను మించిన సంపద లేదన్నారు. దేశ అభివద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని అభిలాషించారు. ప్రతిభ ఉన్న విద్యార్థులుకు ప్రోత్సాకాలు అందించారు నూతన విద్యార్థులు ను ,చైర్మన్ కృష్ణ సతీష్ అభినందించారు,ప్రిన్సిపాల్ జీవిజే.రామారావు, ఏవో జక్కం కృష్ణారావు వివిధ విభాగ అధిపతులుపాల్గొన్నారు.

## బాలుర వసతి గృహానికి ఇన్వెర్టర్ బహుకరించిన కొత్త కొండబాబు



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):**
సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం శిథిలావస్థలో ఉండడంతో తాత్కాలికంగా కోనేటి వీధిలో గల పాత మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనానికి 10 లక్షల రూపాయల తో ఆధునికరించి బాలురకు వసతి కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విద్యుత్ సమస్య ఎక్కువగా ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులుగా ఉన్నాయని వార్డెన్ ప్రభాకర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు తెలియజేయడంతో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి అన్నవరం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు కొత్త కొండబాబుకు ఇన్వర్టర్ బహూకరించమని కోరడం ఆయన ఆదివారం 21 వేల రూపాయలతో కొనుగోలు చేసిన ఇన్వేటర్ ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా హాస్టల్ వార్డెన్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఆదినారాయణ, బద్ది సురేష్, పాలకుర్తి లక్ష్మీపతిరావు,యర్ర పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాషువా జయంతి



**అమలాపురం,సెప్టెంబర్29,ప్రభాతవార్త**
కవి కోకిల,నవయుగ కవి చక్రవర్తి, కవితా విశారద గుర్రం జాషువా 129వ జయంతి ఎంప్లాయిస్ కాలనీలో డా.బాబూ జగజ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొరుకూరి కృపావరం అధ్యక్షతన తెన్నేటి రాజబాబు గృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడికి శ్రీరాములు, ఎ.ఐ.సి.సి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర ముఖ్య అథితులుగా హాజరై జాషువా రచనల గురించి, వారి కవితలు గబ్బిలం,ఫిరదౌషి, క్రీస్తు చరిత్ర మొదలగు రచనలు గురించి తెలియజెసారు.ఈ సమావేశంలో అసోసియేసన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తెన్నేటి రాజబాబు, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు మడికి సత్య నారాయణ,కాకినాటి ఆగమన రావు,మడికి సత్యనారాయణ, నవుంద్రూ లక్ష్మణరావు, మల్లిపూడి బుజ్జి బాబు తదితరులు పాల్గొనిరి.

## ఘనంగా కిమ్స్ హాస్పిటల్ వరల్డ్ హార్ట్ డే





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):**
కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నిర్వహించిన త్రీ కే హెల్త్ వాక్ ని ఎస్.పి నరసింహ కిషోర్, కేతాన్ గార్గ్ పచ్చ జెండా ఊపి కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ నుంచి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్. ఎస్. రామరాజు, నగర మున్సిపల్ కమిషనర్ కేతన్ గర్గ్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ కిషోర్, కిమ్స్ బొల్లినేని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు, నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఇలా గుండె మీద అవగాహన తీసుకురావడానికి కిమ్స్ బొల్లినేని యాజమాన్యం చేస్తున్న ఈ కృషి ప్రశంసనీయమని అన్నారు. చీఫ్ కార్డియాలజిస్ట్ ఎన్.ఎస్ రామరాజు మాట్లాడుతూ గుండె ఆరోగ్యంగా ఉండడానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. గుండె జబ్బులు ఎలా నివారించవచ్చు అనే అంశాలను తెలిపారు, నగరం మున్సిపల్ కమిషనర్ కేతన్ గర్గ్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి వ్యాయామం చేయాలి అని అన్నారు. కిమ్స్ బొల్లినేని చేపట్టిన ఈ కార్యక్రమానికి ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్),విజెఎస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, రోటరీ క్లబ్ అఫ్ రాజమండ్రి రివర్ సిటీ, లయన్స్ క్లబ్, రాజమహేంద్రవరం,సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ యాజమాన్యాలు తమ మద్దతుని తెలుపుతూ ఈ త్రీ కే హెల్త్ వాక్ లో భాగస్వాములు అయ్యారు. కిమ్స్ బొలినేని హాస్పిటల్ వద్ద ప్రారంభమైన ఈ త్రీ కె హెల్త్ వాక్ ఆజాద్ చౌక్, దేవి చౌక్ గోకవరం బస్టాండ్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా సాగి పుష్కర్ ఘాట్ వద్ద ముగిసింది.ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు క్రీడాకారులు కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి 50 లక్షలు కేంద్ర
# ప్రభుత్వ నిధులుతో అభివృద్ధి
### -జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):**
స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ నెల రోజుల క్రితం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలవడం ఆయన కేంద్ర సహకారంతో మోడల్ డిగ్రీ కాలేజీ ల్యాబ్ కు వాటికి అవసరమైన పరికరాల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎస్ పి ఎం సి ఎల్ నిధులు కేటాయించాలని కోరడం వెంటనే నిధులు రావడం జరిగిందని పనిచేసే నాయకుడు జ్యోతుల నెహ్రూ లాంటి వ్యక్తికి అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కాలేజీకి కోరిన వెంటనే కేంద్ర ప్రభుత్వ నిధులు సమకూర్చిన రామ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని గత 2019 నుండి 2024 వరకు కాలేజీ గత పాలకులు వల్ల ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేదని ఈరోజు కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు రాష్ట్ర మంత్రి లోకేష్ ను కూడా 35 లక్షల రూపాయలు కోరడం ఆయన వెంటనే స్పందించి నిధులు కేటాయించడం జరిగిందని పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అనడానికి ఇదే నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు కామినేని జయ శ్రీ, దాసరి తమ్మన్న దొర, తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ రాయ్‌పూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాలు పట్టి. "సంప్రదించండి : 9425203443"
(Ro.No.25770)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మహిళల సంపూర్ణ ఆరోగ్యం కుటుంబాలకు బలం




పింక్ పవర్ రన్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## పింక్ పవర్ రన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి

### విజేతలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి మూలం మహిళలని, వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటే కుటుంబాలు బలంగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా మారుస్తారని, సమాజ శ్రేయస్సుకు అదే పునాది అని తెలిపారు. బ్రెస్ట్ కేన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మెయిల్ ఫౌండేషన్ సహకారంతో సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలిలో పింక్ పవర్ రన్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన ఈ రన్‌లో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన మహిళలు, ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెల్లవారు జామున నిర్వహించిన ఈ రన్‌ను 10, 5, 3 కిలోమీటర్ల కేటగిరీల్లో ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమైన 10 కిలోమీటర్ల రన్ ట్రిపుల్‌ఐటి జంక్షన్ మీదుగా ఐఎస్‌బి, టిఎన్‌జిఓ కాలనీ వరకు కొనసాగి తిరిగి గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంది. 5 కిలోమీటర్ల రన్ గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమై ట్రిపుల్‌ఐటి జంక్షన్ మీదుగా ఐఎస్‌బి వరకు.. అక్కడి నుంచి తిరిగి గచ్చిబౌలి స్టేడియానికి వచ్చారు. 3 కిలోమీటర్ల రన్ గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమై ట్రిపుల్‌ఐటి జంక్షన్ మీదుగా పుల్లెల గోపిచంద్ స్టేడియం నుంచి తిరిగి గచ్చిబౌలి స్టేడియం వరకు సాగింది. పింక్ పవర్ రన్ సందర్భంగా వలంటీర్లు పక్షి ఆకారంలో అతిపెద్ద మానవ హారంగా ఏర్పడి అబ్బురపరిచారు. ఈ రన్‌ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామెదర రాజనర్సింహ ముఖ్యఅతిధిగా హాజరై జెండాఊపి ప్రారంభించగా, రన్ ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలకు సాధికారతతోపాటు ఆరోగ్యకర భవిష్యత్తును అందిస్తామ న్నారు. మహిళలు అనారోగ్యానికి గురికాకుండా, బ్రెస్ట్ కేన్సర్ బారిన పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని అన్నారు. మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్య సంరక్షణపై ద ృష్టి సారించాలని, ప్రతిరోజు వ్యాయామానికి తగిన సమయం కేటాయించాలని సూచించారు.

వ్యాధిని ముందుగానే నిర్ధారిస్తే చికిత్స సులభతరం అవుతుందన్నారు. పింక్ పవర్ రన్ నిర్వా హకులు మాట్లాడుతూ మహిళలు బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. 2022 గ్లోబల్ బ్రెస్ట్ కేన్సర్ ఇండెక్స్‌లో భారత్ 3వ స్థానంలో ఉందని, వీటి మరణాల ఈ ఇండెక్స్‌లో భారత్ మొదటిస్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా రన్‌లో పాల్గొన్న వారికి న్యూట్రీషియన్ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శాట్స్ చైర్మన్ శివ సేనారెడ్డి, మెయిల్ ఫౌండేషన్, సుధారెడ్డి ఫౌండేషన్ సభ్యులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఆదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి భౌతికకాయం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి కన్నుమూత

### సిఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, పలు పార్టీల నేతల నివాళులు

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** రాష్ట్రనీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఆదివారం ఉదయం కన్నుమూశారు. పురుషోత్తమ్‌రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడవడంతో సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తాటి పాములలో విశాదం నెలకొంది. పురుషోత్తం రెడ్డి భౌతికకాయానికి నివాళ్ళు అర్పించేందుకు పలువరు గ్రామస్తులు హైదరాబాద్ తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం మహాప్రస్తానంలో పురుషోత్తమ్‌రెడ్డి అంత్యక్రియలు ముగిసాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాయంత్రం మహాప్రస్థానానికి వెళ్లి పురుషోత్తమరెడ్డి భౌతిక కాయంపై పుష్పగుచ్చం వుంచి నివాళ్ళు అర్పించారు. మంత్రి ఉత్తమ్‌ను,ఆయన భార్య కోదాడ ఎమ్మెల్యే పద్మావతిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు ఉదయం పురుషోత్తమ్‌రెడ్డి మరణించినట్లు సమాచారం రావడంతో తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. పురుషోత్తంరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తోపాటు పలువురు ఉత్తమ్ నివాసానికి వెళ్లి నివాళులె అర్పించారు. ఉత్తమ్ కుటుంబ సభ్యులకు మహేష్‌కుమార్ తన ప్రగాఢ సంతాపం తెలిపారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్ ధర్మపురి అరవింద్ ఉత్తమ్ కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతిని ప్రకటించారు. టిపిసిసి క్యాంపెన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ సంతాపం వ్యక్తం చేస్తూ ఈ విషాదకరమైన సందర్భంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ సంతాపం వ్యక్తంచేశారు. మంత్రి సీతక్క ఉత్తమ్ నివాసానికి వెళ్లి పురుషోత్తమ్‌రెడ్డికి నివాళి అర్పించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బిజెపి నాయకుడు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి పురుషోత్తం పార్థీవదేహంపై పుష్పగుచ్చం వుంచి నివాళ్ళు అర్పించారు. ఎంపి కొండా విశ్వేశ్వరెడ్డి పురోషోత్తంరెడ్డితో ఉన్న అనుబంధం గుర్తు చేసుకున్నారు. మా చిన్నాన్న, పురోషత్తమ్‌రెడ్డి కలిసి ఏవీ కాలేజిలో చదువుకున్నారని, పురోషత్తమ్‌రెడ్డి వారి ఇల్లు,మా అమ్మమ్మ ఇల్లు పక్కపక్కనే ఉండేవని ఆయన గతాన్ని గుర్తు చేసుకున్నారు. భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పురుషోత్తమ్‌రెడ్డి మహోన్నతమైన వ్యక్తి అని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఎంతో క్రమశిక్షణగా పెంచి ఆర్మీ ఆఫీసర్‌గా ప్రజానాయకుడిగా తీర్చిదిద్దారని అన్నారు. ఎంపి మల్లురవి సానుభూతిని వ్యక్తంచేశారు. పురుషోత్తమ్‌రెడ్డి మృతి సమాచారం తెలియడంతో కొండాపూర్‌లోని ఉత్తమ్ నివాసంకు బిఆర్‌ఎస్ నాయకులు కౌశిక్‌రెడ్డి, తల సాని శ్రీనివాస్ యాదవ్ వెళ్ళి నివాళులు అర్పించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## రూ.24 కోట్ల సిఎమ్మార్ ధాన్యం మాయం

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సిఎమ్మార్ బియ్యంలో అక్రమాలు జరుగుతున్నాయి. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ నిమిత్తం రైస్ మిల్లులకు అప్పగించగా, వాటిని పలు చోట్ల పక్కదారి పట్టిస్తుండటంతో ప్రభుత్వం వాటిపై దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాలోని పలు రైస్ మిల్లులపై అధికారులు దాడులు చేయడంతో 24 కోట్ల 55 లక్షల 33 వేల రూపాయల సిఎమ్మార్ ధాన్యంను మాయం చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ధాన్యం మాయం చేసిన మిల్లులపై అధికారులు ఫిర్యాదు చేశారు. ఖరీఫ్, రబీ మార్కెటింగ్ సీజన్లకు సంబంధించి జిల్లాలోని పలు మిల్లులకు ధాన్యం కేటాయించగా, బియ్యంను అప్పచెప్పని మిల్లులను తనిఖీ చేయడంతో వీటి వ్యవహారం బట్టబయలైంది. రైస్ మిల్లులకు సరఫరా చేసిన ధాన్యం ఉండాల్సిన నిల్వలు లేకపోవడంతో వాటిని అమ్ముకున్నట్లు అధికారులు గుర్తించారు. వాటిపై రెవెన్యూ రికవరీ యాక్టు కింద చర్యలు తీసుకోవడంతోపాటు, క్రిమినల్ కేసులు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

## జాతీయ లోక్‌అదాలత్ ద్వారా 1.38 లక్షల కేసుల పరిష్కారం

### సైబర్ బాధితులకు రూ.27.2 కోట్లు అందజేత

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** ఈ నెల 28వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్రంలో లక్షా 38 వేల 427 కేసు లు పరిష్కారం అయ్యాయి. ఇదే సమయంలో సైబర్ నేరాలకు సంబంధించి 5355 మంది బాధితులకు 27 కోట్ల 20 లక్షల రూపాయల నగదును చెల్లించారు. సిఐడి చీఫ్ శిఖా గోయల్ దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం నాడు మీడియాకు వెల్లడించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జరిగిన జాతీయ లోక్ అదాలత్ కోసం ఈ నెల 10వ తేదీ నుంచి కసరత్తులు మొదలుపెట్టి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పరిష్కారం అయ్యేందుకు వీలున్న లక్షా 38 వేల 427 కేసులను గుర్తించి వాటిని రె ండు పక్షాల మధ్య అంగీకారంతో శనివారం నాడు ఆయా ప్రాంతాల కోర్టుల్లో ఓ కొలిక్కి తెచ్చినట్లు ఆమె తెలిపారు. మొత్తం కేసుల్లో 23 వేల 252 కాంపౌండింగ్ వి భాగానికి చెందినవి కాగా 4186 కేసులు విపత్తులకు సంబంధించినవి. 57 వేల 475 కేసులు ఈ పెట్టి కేసులు కాగా 53 వేల 515 మోటార్ వాహన చట్టం కింద నమోదైనవి. మొత్తం కేసుల్లో నిజామాబాద్ జిల్లాలో 19,053, హైదరాబాద్‌లో 12,247, సూర్యాపేట్‌లో 11,178, సైబరాబాద్‌లో 10,935, రాచకొండలో 9,823 వున్నాయి. ఇక సైబర్ నేరాల వరకు వస్తే ఈ లోక్ అదాలత్‌లో భాగంగా 5355 మంది బాధితులకు 27.20 కోట్ల రూపాయలను అందజేశారు. గత జూన్ నెలలో జ రిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 4800 మంది బాధితులకు 21.60 కోట్ల రూపాయలను అందించగా ఈసారి ఇది 27.20 కోట్లకు పెరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్ల బారినపడ్డ 11,868 మంది బాధితులకు 114.70 కోట్ల రూపాయలను నేరగాళ్ల ఖాతాల నుంచి జప్తు చేసి తిరిగి ఇప్పించారు. సైబర్ నేరాల బాధితులకు ఎక్కువగా డబ్బులు ఇప్పించిన పోలీసు విభాగాల్లో సైబరాబాద్ 1860 మంది బాధితులకు 13.73 కోట్ల రూపాయలు, రాచకొండలో మూడు కోట్ల లక్ష రూపాయలు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో 93 మంది బాధితులకు 2.50 కోట్ల రూపాయలు, సంగారెడ్డిలో 140 మంది బాధితులకు 1.91 కోట్ల రూ పాయలు, కరీంనగర్‌లో 176 మంది బాధితులకు 84.21 లక్షల రూపాయలు వున్నాయి. కాగా జాతీయ లోక్‌అదాలత్ విజయ వంతం అయినందుకు డిజిపి జితేంద ర్ రాష్ట్ర నేర గణాంకాల విభాగంతో పాటు ఆయా జిల్లా పోలీసు విభాగాలను అభినందించారు.

## వచ్చే యేడాది హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ గోల్ఫ్ టోర్నమెంట్ నిర్వహిస్తాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** వచ్చే ఏడాది జనవరిలో హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ గోల్ఫ్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఇందుకోసం అంతర్జాతీయ ప్రమాణాలతో గోల్ఫ్ కోర్స్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఆదివారం గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ తెలంగాణ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విజేతగా నిలిచిన శంకర్‌దాస్‌కు ట్రోఫి రూ.15 లక్షల ప్రైజ్ మనీని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్‌ను ఇంటర్ణేషనల్ ప్రొఫెషనల్ టోర్నమెంట్‌గా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇందులో అంతర్జాతీయ గోల్ఫర్స్ పాల్గొంటారని చెప్పారు. ఏషియన్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ సర్క్యూట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి గోల్ఫ్ సీఈవో మనవి జైనీ, హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ ప్రసిడెంట్ బీవీకే రాజు, డీఎస్ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ చైర్మన్ అజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కారణంగా మూడు ప్రాణాలు పోయాయి

### పేదలకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలం రక్షణ కవచంగా ఉంటాం

### రాహూల్‌గాంధీ.. తెలంగాణలో జరుగుతున్న బుల్డోజర్ పాలన ఆపండి

### కొడంగల్ కుంటలో కట్టుకున్న సిఎం ఇళ్లు ముందు కూల్చాలి

### సిఎంకు, ఆయన తమ్ముడికి ఓ రూలు.. పేదలకు మరో రూలా?: హరీశ్‌రావు



హైదర్షాకోట్‌లో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** పేదలంతా ధైర్యంగా ఉండండి... భయ పడకండి.. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలమంతా మీకు రక్షణ కవచంగా ఉంటాం... బుల్డోజర్ సర్కార్‌ను అడ్డుకుంటాం... అని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లో ఇళ్లు కోల్పోతున్న బాధితులను బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల బృందం పరామర్శించింది. వారి ఇళ్లకు వేసిన మార్కింగ్‌ను పరిశీలించారు.

మీడియా ముందే బాధితులతో మాట్లాడించారు. బాధితులు ప్రశాంత్, సరిత, ఆశీష్, చిరంజీవి, ఆశం తదితరులు మాట్లాడుతూ హుడా లేవుట్‌లో ప్లాట్లు కొని, బ్యాంకుల నుంచి లోన్లు తీసుకొని 20.ఏళ్లకిందనే ఇళ్లు కట్టుకున్నామని, నెలకు రూ.30వేల వరకు ఇఎంఐలు చెల్లిస్తున్నామని, సడన్‌గా ఇప్పుడు అధికారులు వచ్చి మీ ఇళ్లు మూసీ బఫర్ జోన్‌లో ఉన్నాయని, కూలుస్తా మని మార్కింగ్ వేసి మాకు నిద్రలేకుండా చేస్తున్నారని కన్నీళ్ల పర్యంత మయ్యా రు. నా భర్త ఆర్మీ జవాన్ గా దేశంను రక్షిస్తున్నా డని, కానీ మా ఇంటిని కాపాడుకోలేక మేము బాధపడుతున్నామని జవాన్ భార్య కన్నీరు కార్చింది. బాధితుల మాటలు విన్న తరువాత హరీశ్‌రావు మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ మీకు అండగా ఉండాలని మమ్ములను మీ దగ్గరకు పంపించారని, కాంగ్రెస్ సర్కారు పంపించే బుల్డోజర్లు ముందు మాపై ఎక్కినాకనే మీ ఇళ్ల వద్దకు వస్తాయన్నారు. అర్ధరాత్రి పిలిచినా 15నిమిషాలలో మీ వద్దకు వస్తామని, బాధితులకు కాలనీల్లోని ఇతర ప్రజలంతా అండగా ఉండాలన్నారు.

హైడ్రా వలన ఇప్పటికే ముగ్గురు చనిపోయారని, మరొక్క ప్రాణం కూడా పోవడానికి వీలు లేదని, మా బిఆర్‌ఎస్ భవన్‌లో లీగల్‌సెల్ ప్రతినిధులు అన్ని వేళలా అందుబాటులో ఉన్నారని, ఎవరైనా వారిని సంప్రదించి మీ బాధలు చెప్పుకోవచ్చున్నారు. బీదలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, న్యాయపరంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. రాహూల్‌గాంధీ నోరు తెరిస్తే బుల్డోజర్ పాలన నడుస్తుందని పదేపదే విమర్శిస్తుంటాడని, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ సర్కారు కూడా అదే బుల్డోజర్ పాలన చేస్తుంటే ఎందుకు ఆపడం లేదని హరీష్‌రావ్ ప్రశ్నించారు. అనంతరం మాజీ మంత్రులు సబితారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలం బీదల గొంతుకగా మారుతామని, సీఎం రోమ్ చక్రవర్తిలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

మీరు ధైర్యంగా ఉండండి, మీకు మేము అండగా ఉంటాము, ఇక నుంచి ఒక్క ఇంటిని కూడా కూల్చకుండా పోరాడుతామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు మహ్మద్‌అలీ, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ శాసన మండలి చైర్మన్ స్వామీగౌడ్, నాయకులు కార్తిక్‌రెడ్డి, నాగరాజు, కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, పాండు, వెంకటేష్, సీతారాం, రూపారెడ్డి, ఆరిఫ్‌లతోపాటు వందలాది మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు, బాధిత ప్రజలు పాల్గొన్నారు.

## మూసీ బాధితులకు న్యాయం చేస్తాం

### తెలంగాణకు హైదారాబాద్ గుండెకాయ వంటిది: మంత్రి పొన్నం ప్రభాకర్



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** హైదారాబాద్‌లోని మూసి పరివాహక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది...పర్యావరణాన్ని రక్షించడానికి ప్రభుత్వం చర్యలు చేపడితే ప్రతిపక్ష పార్టీలు అనవసరంగా రాద్దాంతం చేస్తున్నాయని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మండిపడ్డారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రాకు మూసి పరివాహక ప్రాంతా అభివృద్ధికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మూసి, హైడ్రా వేర్వేరన్నారు. మూసి పరివాక ప్రాంతంలో నివాసముంటున్న వారి నివాసాలను కూలగొట్టడం కానీ బలవంతంగా బయటకు పంపడం లేదన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించిన తర్వాతనే తరలించడం జరుగుతుందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో భూ నిర్వాసితులపై చేసినట్లు లాఠీ చార్జి చేయడం లేదు ప్రొక్లన్ల పెట్టడం లేదన్నారు. మూసి బాధితులకు న్యాయం చేస్తామే తప్ప అణివేసే ప్రసక్తి లేదన్నారు. ప్రజలను రెచ్చగొడుతూ వారి జీవితాలతో ఆడుకొవద్దని హెచ్చరించారు. మూసినది అభివృద్ధిపై బిఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ హరీష్‌రావు లాంటి నాయకులు రాజకీయం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదారాబాద్ తెలంగాణకు గుండె కాయలాంటిదని హైదారాబాద్ ఇమేజిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ కర్తవ్యమన్నారు. హైడ్రాను యావత్ రాష్ట్రం స్వాగతిస్తుందన్నారు. భవిష్యత్‌లో చెరువు, కుంటలను రక్షిస్తామన్నారు.త్వరలోనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పోస్టులను కేటాయించడం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం,పూజల హరికృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), బొమ్మల యాదగిరి, పూజల గోపికృష్ణ, గయాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 'దళిత ఎస్ఐ ఆత్మహత్యకు కారణమైన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు లక్ష్మయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సిఐ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుల్స్‌కు హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి తక్షణమే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద అరెస్టు చేయాలని, ఎస్ఐ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన భార్య, న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఐ భార్య కృష్ణవేణి, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు బండారు లక్ష్మయ్య, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ తదితరులు మాట్లాడుతూ సిఐ వేధింపులు భరించలేక వేధింపులు శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నారని, సిఐ వేధింపుల గురించి జడ్జి ఎదుట శ్రీరాముల శ్రీనివాస్ చెప్పడం జరిగిందన్నారు. శ్రీరాముల శ్రీనివాస్ చనిపోయి మూడు నెలలు కావస్తున్నదని, పోలీసులు వారిని అరెస్టు చేయకుండా హైకోర్టు నుంచి ముందుస్తు బెయిల్ వచ్చేవరకు కాలయాపన చేశారని, ఇప్పుడు విచారణ ప్రారంభించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, శ్రీరా ముల భార్యకు గ్రూప్-1 ఉద్యోగం కల్పించాలని, పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వమే వహించాలని, నష్టపరిహారం ఒక కోటి రూపాయలు చెల్లించాలని, ఆయన కుటుంబానికి, సాక్షులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రీరాముల సోదరి శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జన్యుమార్పిడితో విత్తన సాధికారత కోల్పోనున్న రైతాంగం

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** జన్యుమార్పిడి విత్తనాలతో రైతులు విత్తనసాధికారత కోల్పోయి విత్తుకోసం కార్పొరేట్ కంపెనీలపై ఆధారపడే దుస్థితి నెలకొంటుందని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఆ సంస్థచైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డ అధ్యక్షతన జన్యుమార్పిడి పంటలపై దక్షిణాది రాష్ట్రాలరైతు సంఘాల నాయకులరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ జన్యుమార్పిడి విత్తనాలతో పండిన పంటలు ప్రజల ఆరోగ్యంకు చేటుతెస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. పర్యావరణంపై జన్యుమార్పిడి విత్తనాలు తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం జన్యుమార్పిడి విత్తనాలను పంటలసాగుకు వినియోగించాలనే ఆలోచన నుంచి వెనక్కి పోవాలని ఆయన కోరారు. తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రైతు సంఘాల నాయకులు హాజరయ్యారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ నాయకులు కోదండరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, రైతు స్వరాజ వేదిక ప్రతినిధులు కవిత, కె.రవి, తమిళనాడు రైతాంగం ప్రతినిధులు పిఎస్‌పాండ్యన్, సందర విమలనందన్, భారతీయ కిసాన్ సంఘం ప్రతినిధులుశ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుకు గురైన వారిని రక్షించడం కోసం

# ప్రతి ఒక్కరికి సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

### -చినజీయర్‌స్వామి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చినజీయర్‌స్వామి

**హైదరాబాద్ (శంషాబాద్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** గుండెపోటుతో ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని గుండెపోటు వచ్చిన వారికి తక్షణం అందించే సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉన్నదని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి శ్రీమన్నారయణ చిన్న జీయర్‌స్వామి సూచించారు. శంషాబాద్ మండలం శంకరపురం గ్రామానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మల్‌రెడ్డి హనుమంతరెడ్డి చర్మ వైద్యాన్ని పుణులు డాక్టర్ మిథిని రెడ్డి సంయుక్తంగా శ్రీరామనగరం లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి త్రిదండి చినజీయర్‌స్వామి ప్రారంభించారు. ఈసందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ మారిన పరిస్థితుల కారణంగా ప్రతిఒక్కరు ఏదో ఒక అనారోగ్యానికి గురవుతున్నారని అయితే రోగం వల్ల వచ్చే వ్యాధి కన్నా ఫలానా వ్యాధి సోకిందని తెలిస్తేనే ప్రజలు అధికంగా భయ పడుతున్నారని అన్నారు. గుండె పోటు వచ్చిన వెంటనే ప్రథమ చికిత్స చేయడం కోసం సిపిఆర్ విధానం ఎంతో ఉపయోగ పడుతుందని సూచిం చారు. గుండెపోటు వచ్చిన వెంటనే గుర్తించి వైద్యులు సూచించిన విధంగా సిపిఆర్ చేస్తే మనిషి బతికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సూచించారు. సిపిఆర్ విధానంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ దంపతులు మితినిరెడ్డి హనుమంతరెడ్డిలనుఅభినందించారు. విద్యార్థులు ఉద్యోగులు వైద్య సిబందికి దీనిపై అవగాహన కల్పించడం మనుషుల ప్రాణాలపట్ల వారికి ఉన్న ఆప్యాయ తను తెలియజేస్తున్నదని అన్నారు. అక్కడికి విచ్చేసిన 3000 వేల మందికి సిపిఆర్ విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో త్రిదండి అహోబిల స్వామి రిటైర్ట్ ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు డాక్టర్ ప్రేమ్‌రాజ్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్ డాక్టర్ పార్థసారథి స్థానిక మాజీ సర్పంచ్ వద్దే సుజాత చంద్రయ్య ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయంతో డెయిరీలకు నెయ్యి, పాల కష్టాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** తెలంగాణలోని పాల డెయిరీలకు నెయ్యి, పాల కష్టాలు ప్రారంభ మయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని సహకార రంగంలో గల పాల డెయిరీలతో పాటు, ప్రైవేటు డైరీలకు శాపంగా పరిణమించింది. లక్షలాది మంది పాడి రైతులు వీటిల్లో సభ్యులుగా ఉండి వాటికి పాలను సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయం కారణంగా ఈ డెయిరీల్లో నెయ్యి అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో వీటి పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. రాష్ట్రంలో కరీం నగర్, హెరిటేజ్, దొడ్ల, శ్రీచక్ర, అమృత తదితర డెయిరీ మనుగడ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు విజయ డెయిరీ నుండి నెయ్యి కొను గోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో డెయిరీల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తమవుతోంది. పండుగలు, పబ్బాలు, జాతరలు తదితర సమయాల్లో ఏటా ఆలయాలకు ఈ డెయిరీల నుండే దాదాపు 1,000 కోట్ల రూపాయల వరకూ నెయ్యి విక్రయాలు జరుగుతున్నట్లు అంచనా. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఒక్క కరీంనగర్ డెయిరీకి ప్రతీ నెలా సాధారణ సమయాల్లో సుమారు 2 కోట్ల రూపాయల విలువ చేసే నెయ్యి విక్రయాలకు బ్రేక్ పడింది. ఇక పండుగలు, జాతర, బతుకమ్మ తదితర సమయాల్లో ఏటా కరీంనగర్ డెయరీ 30 నుండి 40 కోట్ల రూపాయల వరకూ విలువ కలిగిన నెయ్యిని విక్రయిస్తోంది. ఈ డెయిరీ పరిధిలో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల, జనగామ జిల్లాలకు చెందిన పాడి రైతులు పాలను సరఫరా చేస్తూ ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఈ డెయిరీ నుండి వేములవాడ రాజరాజేశ్వరీ, భద్రాచలం రామాలయం, బాసర సరస్వతీ, కొడగట్టు ఆంజనేయ, ధర్మపురి లక్ష్మీనరసింహ, కొమురవెల్లి మల్లిఖార్జున, కాళేశ్వరం ముక్తేశ్వరుడు, వరంగల్ భద్రకాళి తదితర ఆలయాలకు ప్రతీ నెలా 30 టన్నుల నెయ్యిని సరఫరా చేస్తోంది. ఇతర ఆలయాలకు మరో 30 టన్నుల నెయ్యిని విక్రయిస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఆలయాలకు విజయ డెయిరీ నుండే నెయ్యి కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ఇప్పుడు వీటి మనుగడ ప్రశ్నార్థకమవు తోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పాల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురు కులాలు, మోడల్ స్కూళ్లు, హాస్టళ్లు తదితర వాటికి ఇతర డెయిరీల నుండి పాల సరఫరాను నిలిపివేసి, విజయ డెయిరీ నుండే విక్రయాలు జరుతుండటంతో రాష్ట్రంలోని డెయిరీలు కొంతకాలంలో కష్టాలను ఎదుర్కొంటున్నాయి. తాజాగా నెయ్యి అమ్మకాల విష యంలో నిబంధనలు విధించడంతో ఇక వాటి మనుగడకు ముప్ప తప్పదని డెయిరీల నిర్వహకులు వాపోతున్నారు.

# గ్రాండ్‌గా ఐఫా - 2024 అవార్డులు



**నేచురల్ స్టార్** నాని ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అరుదైన ఘనతను సాధించారు, ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం 'దసరా'లో తన అద్భుతమైన నటనకు మూడు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు (తెలుగు), సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) అందుకున్న నాని ఇప్పుడు ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డు(ఐఐఎఫ్ఎ) ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డుని అందుకున్నారు. ఐఫాలో దసరా సినిమాకిగానూ ఉత్తమ చిత్రం అవార్డును నిర్మాత సుధాకర్ చెరుకూరి అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన 'దసరా' అద్భుతమైన కథాంశం, పెర్ఫార్మెన్స్‌లతో ప్రశంసలు అందుకుంది. ధరణి పాత్రలో నాని ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్‌తో విమర్శలు, ప్రేక్షకులని ప్రశంసలని పొందారు. అవార్డ్ అందుకున్న

## ఉత్తమ నటుడు నాని, ఉత్తమ చిత్రం దసరా, ఉత్తమ దర్శకుడు అనిల్ రావిపూడి

సందర్భంగా నాని మాట్లాడుతూ.. 'దసరాకు లభించిన ప్రేమ, గౌరవం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ అవార్డులు మొత్తం నటీనటులు, టీం కృషి,అంకిత భావానికి నిదర్శనం. అందరికీ కృతజ్ఞతలు' తెలిపారు.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'భగవంత్ కేసరి' సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఐఎమ్ఎ) 2023లో ఉత్తమ చిత్రం అవార్డు అందుకుంది. ఇప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి ఐఐఎఫ్ఎలో భగవంత్ కేసరి చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నాడు. ఎంటర్‌టైన్మెంట్, యాక్షన్ సినిమాలు చేసే అనిల్ రావిపూడి 'భగవంత్ కేసరి'లో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కాన్సెప్ట్‌తో బిగ్ హిట్ కొట్టారు. గొప్ప కథాంశంతో విమర్శకులు, ప్రేక్షకులు ప్రశంసలు అందుకొని ఇప్పుడు ఐఐఎఫ్ఎలో ఉత్తమ దర్శకుడు అవార్డ్‌ని అందుకున్నారు. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన భగవంత్ కేసరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లోని యూనిక్ ఎలిమెంట్స్‌తో సీరియస్ సబ్జెక్ట్‌ను బ్లెండ్ చేయడం డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎబిలిటీ నిదర్శనంగా నిలిచింది. ప్రతిష్ఠాత్మక ఐఫా (ఐఐఎఫ్ఎ-2024) అవార్డుల ఉత్సవం అబుదాబి వేదికగా ఘనంగా జరిగింది. హీరో తేజ సజ్జా, రానా హోస్ట్ చేసిన ఈ వేడుక కన్నుల పండుగగా సాగింది. ఈ వేడుకలో తేజ సజ్జా ఎనర్జిటిక్ హోస్టింగ్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచింది.

# 'జిగ్రా' మూవీని తెలుగులో విడుదల చేస్తున్న రానా దగ్గుబాటి..

సినిమాకు భాషతో, హద్దులతో సంబంధం లేదు. అందుకు ఉదాహరణగా నిలుస్తోంది 'జిగ్రా' మూవీ. ఆలియా భట్, వేదంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంపై బాలీవుడ్‌లో మంచి అంచనాలున్నాయి. ఇప్పుడు ఈ అంచనాలు దక్షిణాదికి వ్యాపించనున్నాయి. మంచి సినిమాలకు తనవంతు ఆదరణను ఎప్పుడూ తెలియజేసే హీరో రానా దగ్గుబాటి. ఈ సినిమాను తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. 'జిగ్రా' చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా.. ధర్మ ప్రొడక్షన్స్ సి.ఇ.ఒ అపూర్వ మెహతా మాట్లాడుతూ 'ప్రతిష్టాత్మక చిత్రమైన బాహుబలి, ఘాజి ఎటాక్ వంటి సినిమాలతో ధర్మ ప్రొడక్షన్స్‌తో రానా దగ్గుబాటికి మంచి అనుబంధం ఏర్పడింది. ఇప్పుడు 'జిగ్రా' తెలుగులో విడుదల కోసం రానాతో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థతో చేతులు కలపటం గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులకు మంచి సినిమాలు అందించాలనే మా అంకితభావం మరోసారి దీంతో స్పష్టమవుతోంది. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మాండంగా విడుదల చేయడానికి సమాయత్తమవుతున్నాం.ఇండియన్ సినిమాలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకోవటానికి మరో ముందడుగుగా మేం భావిస్తున్నాం' అన్నారు.

రానా దగ్గుబాటి మాట్లాడుతూ, 'జిగ్రా' కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇది కనెక్ట్ అవుతుంది. ఇలాంటి వైవిధ్యమైన కథతో రూపొందిన ఈ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించాలని భావించాం. అందుకనే ధర్మ ప్రొడక్షన్స్‌తో కలిసి నేను, ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నామని గర్వంగా తెలియ జేస్తున్నాం. ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం భాష, సరిహద్దులతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుందనటంలో సందేహం లేదు' అన్నారు.

ఆలియా భట్‌ను ఇప్పటి వరకు ఎన్నడూ చూడనటువంటి ఓ సరికొత్త యాక్షన్ ప్యాక్ట్ రోల్‌లో చూడబోతున్నాం అన్నారు. ధర్మ ప్రొడక్షన్స్ సమర్పణలో విడుదలైన బాహుబలి ఫ్రాంచైజీ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ను సాధించిన సంగతి తెలిసిందే. అదే జోరుని ఘాజీ ఎటాక్‌తోనూ ఈ సంస్థ కొనసాగించింది. తాజాగా ఎన్టీఆర్, జాన్వీకపూర్ జంటగా నటించిన దేవర పార్ట్1ను కూడా హిందీలో విడుదల చేసింది సంస్థ. వయాకామ్ 18 స్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్, ఎటర్నల్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సమర్పణలో కరణ్‌జోహార్, అపూర్వమెహతా, ఆలియాభట్, షాహీన్ భట్, సోమెన్ మిశ్రా నిర్మాతలుగా రూపొందిన 'జిగ్రా' చిత్రం అక్టోబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలవుతుంది.



## కర్ణాటక ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్‌లోకి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ



**పీపుల్స్ మీడియా** ఫ్యాక్టరీ అంటే కచ్చితత్వానికి, ఓ క్వాలిటీ ప్రొడక్ట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ తన విజన్‌తో నిర్మిస్తున్న చిత్రాలు, ముందుకు వెళ్తున్న తీరుతో టాలీవుడ్‌లో ఓ బ్రాండ్ ఏర్పడింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఓ స్థాయిలో ఉంటున్నాయి. భారీబడ్జెట్ చిత్రాలకు టీజీ విశ్వప్రసాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. ఓవర్సీస్‌లో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఉన్న పట్టు గురించి అందరికీ తెలిసిందే.ఇప్పటి వరకు టాలీవుడ్‌లో సత్తా చాటిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇకపై శాండిల్ వుడ్ ఏలేందుకు సిద్ధమైంది. కన్నడ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి టీజీ విశ్వప్రసాద్ అడుగు పెట్టబోతున్నారు. కేఆర్‌జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్స్ మీడియాఫ్యాక్టరీ ఇకపై అక్కడ సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేయనుంది.

# 'స్వాగ్'లో మహారాణి రుక్మిణీదేవిగా రీతువర్మ



**అందం, ప్రతిభగల** అతితక్కువ మంది తెలుగు హీరోయిన్స్‌లో ఒకరు రీతువర్మ. పెళ్లి చూపులు, టక్ జగదీశ్, వరుడు కావలెను, కనులు కనులు దోచాయంటే వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీతు వర్మ, పిలిం మేకర్స్‌లో ప్రామిసింగ్ యంగ్ యాక్ట్రెస్‌గా పేరు సంపాదించుకుంది. తెలుగుతో పాటు తమిళంలో పలు క్రేజీ ప్రాజెక్ట్స్ చేస్తోంది రీతు వర్మ. ఆమె అప్ కమింగ్ రిలీజ్ 'స్వాగ్'తో మరోసారి ప్రేక్షకుల్ని అలరించబోతోంది.

స్వాగ్ సినిమాలో వింజామర వంశ మహారాణి రుక్మిణి దేవి పాత్రలో రీతూ వర్మ కనిపించనుంది. మహారాణి రుక్మిణీదేవి పాత్రతో ఆమె అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. స్వాగ్‌లో రీతువర్మ క్యారెక్టర్ హైలెట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేసేందుకు ఇష్టపడే రీతు వర్మ. మహారాణి రుక్మిణీదేవి పాత్ర కోసం ప్రత్యేకంగా సన్నద్ధమైంది. ఆమె ఎఫర్ట్ స్క్రీన్ మీద కనిపించబోతోంది. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది.

## దేవరలో అందంతో ఆకట్టుకున్న లత విశ్వనాథ్




**మన తెలుగు అమ్మాయి** లత విశ్వనాథ్ దేవర సినిమాలో కనిపించినంతసేపు తన అపూర్వమైన నటన శైలితో, అందం అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది మంచి ఫాలోయింగ్ కూడా ఉంది. రెగ్యులర్‌గా అప్డేట్స్‌తో పాటు గ్లామర్ ఫొటో షూట్‌లు కూడా షేర్ చేస్తుంది.

## హీరోయిన్ హేమలత రెడ్డికి గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు




**నిన్నూ చూనాన్నా** సినిమాతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన హేమలత రెడ్డి నేడు గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు - బెస్ట్ టాలెంట్, బెస్ట్ ఫొటో జెనిక్ ఉపశీర్షికలు మీద అవార్డు అందుకున్నారు. కిరీటం గెలిచిన తర్వాత హేమలత రెడ్డి తన గ్లోరీ కిరీటంతో అంతర్జాతీయ షూట్ చేసారు, గ్లామన్ డైరెక్టర్ మన్‌దువా కూడా అక్కడ ఉత్సాహంగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ నెల 28న హైదరాబాద్‌కి తిరిగి వచ్చిన తర్వాత గచ్చిబౌలిలోని డెక్కన్ సరై గ్రాండ్‌లో గ్రాండ్ సెలబ్రేషన్స్ చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ హేమలతా రెడ్డి మాట్లాడుతూ, నేను ఎప్పటి నుండో ఇండస్ట్రీలో ఉన్నాను. జెమిని టీవిలో ఒక యాంకర్‌గా మొదలు పెట్టి సీరియల్స్ చేశాను. ఆ తరువాత ప్రొడక్షన్ మీద ఇంట్రెస్ట్‌తో ప్రొడ్యూసర్ కావాలి అనుకుని ఒక సినిమా తీశాను. ఆ తర్వాత కోవిడ్ టైంలో ఫ్యాషన్ సైడ్ ట్రై చేశాను. సెలెక్ట్ అయ్యి రౌండ్స్ అన్ని వర్చువల్స్ కంప్లీట్ చేశాను. ఫైనల్ సెలక్షన్స్‌కి మలేషియా వెళ్లాను. దక్షిణాది నుండి నేను మాత్రమే వెళ్లగలిగాను. చివరిగా గెలిచాను. మన మాతృభాష తెలుగులోనే నేను అక్కడ ప్రశ్నలకు ఏ సమాధానాలు ఇచ్చాను. అక్కడ నార్త్ అండ్ సౌత్ అనే పార్షియాలిటీ లేదు.అటు నటన, అలాగే ఇటు గ్లామర్ రెండు కష్టమైన పనులే.నేను ప్రొడ్యూసర్‌గా హీరోయిన్‌గా చేసిన సినిమా నిన్ను చూస్తూ ఆ సినిమాలో సుహాసిని, సుమన్, సయాజి షిండే లాంటి సీనియర్ నటులతో నటించాను. వాళ్ల దగ్గర నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా సుహాసిని ఎన్నో మంచి టిప్స్ ఇచ్చారు.అలాగే నా కుటుంబం నుండి మంచి సపోర్ట్, ముఖ్యంగా మా నాన్నా నాకు చాలా సపోర్ట్‌గా నిలిచారని అన్నారు.గ్లామన్ డైరెక్టర్ మన్ దువా మట్లాడుతూ, గ్లామన్ మిస్ అండ్ మిస్సెస్ ఇండియా పోటీని నిర్వహించడం చాలా ఆనందంగా వుంది. హేమలతా రెడ్డి గెలిచారు అన్నారు.




# 30న 'గేమ్ చేంజర్' నుంచి 'రా మచ్చా మచ్చా..' సాంగ్ రిలీజ్

**గ్లోబల్ స్టార్** రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్,ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా మూవీ నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా..' సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. తెలుగు, తమిళంతో పాటు 'రా మచ్చా మచ్చా..' అంటూ సాగే ఈ పాట హిందీలో 'ధమ్ తు సాగుతున్న ఈ పాటను ఇండియన్ సినీ హిస్టరీలో నెవ్వర్ బి ఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారని ప్రోమో చూస్తుంటే అర్థమవుతుంది. ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్ రామ్‌చరణ్ ఆకట్టుకుంటున్నారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈస్టెప్ నెట్టింట ఓ రేంజ్‌లో వైరల్ అవుతుందనటంలో సందేహం లేదు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు రామ్‌చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు ఇందులో భాగమవటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు. ఏపీలో గుసాడి, కొమ్ము, కోయ, తప్పెట గూళ్ల వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిన గుమ్రా, రానప్ప, పైకా దరువ వంటి వాటితోపాటు కర్ణాటకకు చెందిన హలారి, ఒక్కలిగ, గొరవర, కుణిత వంటి నృత్యరీతులను కూడా భాగం చేశారు. గ్రాండియర్ లుక్, డిఫరెంట్ సౌండింగ్‌తో పాటు పల్లవి వింటుంటేనే డాన్స్ వేయాలనేంత ఎనర్జిటిక్‌గా వుంది. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాట రూపుదిద్దుకుంది. తెలుగు, తమిళం, హిందీలో నకాష్ అజీజ్ పాడిన ఈ పాటను తెలుగులో అనంత్ శ్రీరామ్ రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కుమార్ రాశారు. ప్రోమోతో ఇక పూర్తి పాట వినాలనే ఆత్రుత అందరిలోనూ మరింతగా పెరిగింది.



సెప్టెంబరు 30న పూర్తి విడుదల కానుంది. రామ్ చరణ్, కియారా అద్వానీ.. గేమ్ ఛేంజర్‌లో అలరించ డానికిరెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడి సిల్వర్ స్క్రీన్ చూడాలనే ఉత్సాహం అందరి లోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ దికాజా ..' అంటూ అలరించనుంది. రామ్‌చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాట సెప్టెంబర్ 30న పాట రిలీజ్ అవుతుంది. కాగా శనివారం ప్రోమో విడుదలైంది. రా మచ్చా మచ్చారా.. అంటూ గేమ్ ఛేంజర్ రెడీ అంటోంది. లార్జర్ దెన్ లైఫ్ చిత్రాలను అబ్బుర పరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నారు. గేమ్ ఛేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తుండగా తిరుణావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.


# 'మా నాన్నసూపర్ హీరో' వేడుకలో సాంగ్ రిలీజ్



**నవదళపతి** సుధీర్ బాబు అప్ కమింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'లో ఎమోషనల్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బులుసు నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ 'మా నాన్న సాంగ్' చార్ట్ బస్టర్ హిట్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేసిన మేకర్స్ ఈ రోజు సెకెండ్ సింగిల్ వేడుకలో సాంగ్ రిలీజ్ చేశారు. జై క్రిష్ ఈ పాటని పర్ఫెక్ట్ వెడ్డింగ్ సెలబ్రేషన్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. సేనాపతి భరద్వాజ్ పాత్రుడు రాసిన బ్యూటీఫుల్ మీనింగ్ ఫుల్ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఐశ్వర్య దరూరి, బృందా, చైతు సత్సంగి, అఖిల్ చంద్ర తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు.

ఈ సాంగ్‌లో సుధీర్ బాబు కూల్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎలిగెన్స్ డ్యాన్స్ మూమెంట్స్ అదరగొట్టారు. సుధీర్‌బాబు, సాయిచంద్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. వేడుకలో ఇన్సంట్ చార్ట్ బస్టర్ సెలబ్రేషన్స్ సాంగ్‌గా నిలిచింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయిచంద్,రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్ కాగా, అనిల్‌కుమార్ ఎడిటర్ ఝాన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్‌రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. ఎమ్ విఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల, అభిలాష్ రెడ్డి కంకర ఈ చిత్రానికి కో రైటర్స్. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మెడ మెరిసేలా..



ముఖం అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాల క్రీములు, ప్యాక్‌లు వాడతాం.కానీ మెడ భాగానికొచ్చేసరికి నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇరవైల్లో పెద్దగా తేడా తెలియకపోయినా.. వయసు పెరిగేకొద్దీ ఆ ప్రభావం మెడ మీద బాగా కనిపిస్తుంది. మెడ చుట్టూ నల్లటి వలయం, సన్నటి ముడతలు, చిన్న చిన్న పొక్కులతో క్రమంగా చర్మం కాంతి విహీనంగా తయారవుతుంది. ఇలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెడ సౌందర్యాన్ని తిరిగి పెంపొందించుకోవచ్చు. అవేంటో తెలుసుకుందాం..

**ఇలా శుభ్రపరచుకోవాలి..** ముఖంపై ఉండే చర్మం కన్నా మెడ చర్మం చాలా పల్చగా, సున్నితంగా ఉంటుంది. అందుకని ఎక్కువ గాఢత కలిగిన సబ్బులను వాడకూడదు. వీలైనంత వరకు రసాయనాలు లేని సబ్బు/బాడీ వాష్‌లను వాడాలి. అంతేకాదు.. ముఖాన్ని శుభ్రం చేసుకునే ప్రతిసారీ మెడను కూడా శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**స్క్రబ్ వాడాలి ....** చెమట వల్ల మెడపై చాలా త్వరగా మురికి చేరుతుంది. అంటేకాదు నిత్యం మనం ధరించే చెయిన్ల వల్ల కూడా మెడ పైన మురికి పేరుకునే అవకాశం ఉంది.



సబ్బుతో పైపై మురికి పోయినా, చర్మ రంధ్రాల్లో పేరుకున్న మలినాలు పోవాలంటే స్క్రబ్బర్ తప్పని సరి. ఆ జరగకుండా ఉండాలంటే మనం వేసుకునే చెయిన్లను శుభ్రంగా ఉంచుకోవాలి. వారానికి నాలుగుసారునఉల స్క్రబ్బర్ వాడాలి.

◆ బాదం పలుకులని బరకగా పొడి చేసి, కొద్దిగా పాలుకలిపి పేస్ట్‌లా చేసి మెడకు పట్టించాలి. భుజాల నుంచి ముఖం వైపుగా ఐదు నిమిషాల పాటు స్క్రబ్ చేసి, చల్లటి నీటితో కడగేయాలి. ఐదు నిమిషాలకు మించి స్క్రబ్ చేయకూడదు. ఎందుకంటే అతిగా స్క్రబ్ చేయడం వల్ల పల్చని మెడ చర్మం దెబ్బతినే ప్రమాదం ఉంది.

**నెక్ ప్యాక్ !..** ఫేస్ ప్యాక్ వాడుతున్న ప్రతిసారీ మెడకి కూడా ప్యాక్ వేసుకోవడం తప్పనిసరి. బాగా పండిన అరటి పండు లేదా గుమ్మడి పండు, బొప్పాయి గుజ్జుతో ప్యాక్ వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేయాలి. వారానికోసారి ఫ్రూట్ ప్యాక్‌లను వాడటం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది.



◆ పాలమీగడలో పావు చెంచా నిమ్మరసం, చిటికెడు పసుపు కలిపి మెడకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే మెడ చుట్టూ పేరుకున్న నలుపు క్రమంగా తగ్గుతుంది.

**టోనింగ్...** ముఖంపై చర్మానికి టోనర్ వాడేప్పుడు మెడకు కూడా టోనర్ అప్లై చేయడం అలవాటు చేసుకోవాలి. కానీ మెడకి టోనర్ రాసుకునేప్పుడు నేరుగా చేతి వేళ్లతో కాకుండా దూదిని వాడాలి.

# చెరువులను బతికించమంటూ పోరాటం



**బ్యాంకులో మేనేజర్ హోదా.. విదేశీ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి.. ఐఐఎం నుంచి పొలిటికల్ లీడర్‌షిప్‌లో పట్టా.. ఇన్ని చేసినావిడ ప్రముఖ సంస్థలో ఎంత పెద్ద హోదాలో ఉండాలి? కానీ లుబ్నా సార్వత్.. చెరువులను బతికించమంటూ పోరాడుతున్నారు. ఆమె ప్రయాణం అటువైపు ఎందుకు మళ్లిందో ఆవిడా మాటల్లో తెలుసుకుందాం.**

హుస్సేన్‌సాగర్.. దానిచుట్టూ 700 రకాల పక్షులు.. చూడటానికి ఎంత బాగుంటుందో ఊహించుకోండి. మరి ఇప్పుడు ఆ దృశ్యం కనిపిస్తోందా? హైదరాబాద్ పరిధిలో 3 వేలకుపైగా చెరువులుండాలి. రిజర్వాయర్లు అదనం. అయినా నీటికోసం ఎందుకు కష్టాలు పడుతున్నాం? ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ తరాల పరిస్థితేంటి? అందుకే నా పోరాటం.

పుట్టిపెరిగిందంతా భాగ్యనగరంలోనే! బికాం పూర్తవ్వగానే బ్యాంకు ఉద్యోగం సాధించా. మేనేజీరియల్ హోదాకు చేరుకున్నా, నా దగ్గరికి చిరువ్యాపారులు, రైతులు లోన్లకోసం వచ్చేవారు. వాటికి వేసే వడ్డీ లెక్కలతో వారిపై భారం మోపుతున్నట్లే అనిపించేది. అది నచ్చకే రాజీనామా చేశా. కొన్నాళ్లు ఎంఎన్‌సిలో చేస్తూ ఎంబిఎ పూర్తిచేశా. ఎకానమీ గురించి లోతుగా తెలుసుకోవాలనిపించి ఇండోనేసియాలోని త్రిశక్తి యూనివర్సిటీ నుంచి స్కాలర్‌షిప్‌తో పిహెచ్‌డి చేశా. ఆ పరిశోధనలోనే ఎకానమీపై పర్యావరణ ప్రభావం ఉంటుందని తెలిసింది. కానీ పాలసీల్లో ప్రాధాన్యం ఇవ్వక.. పర్యావరణం, ఎకానమీ రెండూ దెబ్బతింటున్నాయని గ్రహించి దీనిపై లోతుగా పరిశోధన ప్రారంభించా.

**14 పిల్స్..** అప్పుడే చెరువులు క్రమంగా కనుమరుగవడం గ్రహించా. అప్పటికే వీటిపై చేస్తున్నవారితో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. ఐఐఎం బెంగళూరు నుంచి విమెన్ పొలిటికల్ లీడర్‌షిప్ కోర్సునీ చేశా. ఇంతలో ప్రభుత్వం హుస్సేన్ సాగర్ ప్రక్షాళన అంటూ నీళ్లన్నీ తోడి, మంచి నీటితో నింపుతానంది. కానీ మేం హైకోర్టు నుంచి స్టే తెప్పించి ఆపేశాం. వీళ్లు తోడేస్తారు. ఖాళీగా కనిపిస్తోంది కదాని ఆక్రమణదారులు కబ్జాచేస్తారు. అందరూ గుర్తించేసరికి హుస్సేన్‌సాగర్ కాస్తా మాయం అవుతుంది. అందుకే ఆపేయించాం. ఇలా కేవలం హైకోర్టులోనే చెరువులపై 14 పిల్స్ వేశా. మల్లకం, రామంతపూర్, కాప్రా.. ఇలా ఏ చెరువైనా 2017 వరకూ తాజా చేపలు దొరికేవి. కానీ నీటిలోకి కాలుష్యం చేరుతోందని అక్కడి అసోసియేషన్లకు లైసెన్స్ ఇవ్వడం ఆపేశారు. నిజానికి గతంలో నీటిని శుభ్రపరిచి చేపలు పట్టుకోనిచ్చేవారు లెసైన్స్ అపేయడంతో వారి ఉపాధి పోయింది. దేశంలో 90శాతం చిన్న, మధ్య తరహా వ్యాపారాలే. ఎవరిమీదా ఆధారపడకుండా స్వయం ఉపాధితో బతుకుతుంటారు. కాబట్టే, ఎంతపెద్ద ఆర్థికమాంద్యం వచ్చినా మనపై పెద్దగా ప్రభావం చూపలేదు. అలాంటిది కార్పొరేట్ వాళ్లకోసం ఈ వృత్తుల వాళ్లను వెళ్లగొట్టడం ఎంతవరకూ న్యాయం? ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థనీ ప్రభావితం చేస్తుంది. ఇప్పటికీ కొన్ని ప్రాంతాలవారికి తాగునీరే కరవు. ట్యాంకర్లతో పంపి, లీటర్ల చొప్పున కొలిచి ఇస్తుంటారు. వాటితో పరిశుభ్రంగా ఎలా బతకగలుగుతారు.

**వాటితో పనేముంది?** సాధారణంగా చెరువు నిండగానే నాలా ద్వారా మరో చెరువులోకినీరు చేరుతుంది. కానీ వాటిని ఆక్రమిస్తూ వెళ్తున్నారు. కాబట్టే.. కాస్త వర్షాలకే రోడ్లు నిండుతున్నాయి. ఇళ్లు మునుగుతున్నాయి. మనది కాని దానిమీద కన్నేయడం వల్లే కదా..ఇదంతా! నిజానికి చెరువులను కాపాడుకుంటే గోదావరి, కృష్ణా జలాల మీద పెద్దగా ఆధారపడాల్సి అవసరం ఉండదు. అందుకే చెరువులు ముఖ్యమంటూ తిరుగుతున్నా. రోజూ కనీసం 4-5 ఫిర్యాదులొస్తాయి. వాటి గురించి కనుక్కుని లేఖలు పెట్టడం, ఫిర్యాదు చేయడం చేస్తుంటా. ప్రభుత్వానికీ, సంబంధిత డిపార్ట్‌మెంట్లకీ చెరువుల్లో అక్రమ కట్టడాలు కనుమరుగైన, అవుతున్న తటాకాలపై ఎన్ని లేఖలు రాసుంటానో! ప్రస్తుతం హైడ్రాకీ, ముఖ్య మంత్రికీ రాస్తున్నా. వాటిని చూసి సన్నిహితులు.. ప్రభుత్వానికి ప్రేమలేఖలు రాస్తున్నావా అంటుంటారు. ఈ క్రమంలో బెదిరింపులూ వచ్చాయి. అయినా వెనక్కి తగ్గలేదు. హైకోర్టు, నేషనల్ ట్రైబ్యునల్, లోక్‌అదాలత్.. ఇలా అన్నిచోట్లా నేనే వాదించుకుంటున్నా కదా అని ఎల్ఎల్‌బి కూడా చేశా. ఎవరూ తాగునీటి కోసం ఇబ్బందిపడొద్దు. వరదల్లో చనిపోవద్దు.. ఇదే నా ఆశ.

# పంచదారను పరిచయం చేసింది..



బూరెలు, బొబ్బట్లు, జిలేబి, జాంగ్రి, పాయసం, ఖీర్, రసమలై, గులాబ్ జామూన్..ఇలా మనదేశంలో ప్రసిద్ధమైన స్వీట్లు 200వరకు ఉన్నాయి. వాటిల్లో కొన్ని మాత్రమే బెల్లంతో చేసేవి కాగా, తక్కినవన్నీ పంచదారతో తయారయ్యేవే. హాని చేసే ఈ పంచదారను మనకు పరిచయం చేసింది పోర్చుగీసు వాళ్లు. అంతకుముందు మనవాళ్లు మిఠాయిలన్నిటినీ పండ్లగుజ్జు, తేనెతోనే చేసేవారు.

# ఊసులు చెబుతున్న ఉల్లి కాడలు !










ఉల్లి కాడల్లో శనగపప్పు వేసి కూర చేస్తే సూపర్. అంతేనా.. సూప్, సలాడ్, పాన్‌కేక్, నూడుల్స్, ఫ్రిట్టర్స్, ఇలా ఏ వంటలో వేసినా అదుదర్స్! ఈ అందాల స్ప్రింగ్ ఆనియన్స్‌తో చేసిన సొగసరి చిత్రాలు చూడండి. ఊసులాడుతున్నట్టే ఉన్నాయి కదూ!













# నిమ్స్‌లో చీరల నుంచి సూట్‌లకు..

కాలం మారుతోన్న కొద్దీ కట్టుబొట్లూ మారాలి. అప్పుడే సమాజంతోపాటు ముందుకువెళ్లగలం. ఈ స్ఫూర్తితోనే తాజాగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి కూడా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. 60ఏళ్ల నిమ్స్ చరిత్రలో తొలిసారి మహిళా నర్సుల యూనిఫామ్‌లో మార్పులు తీసుకొచ్చింది. ఒకప్పుడు నర్సులంటే తెల్లని చీర, ఫ్రాక్, తలపై టోపీ.. ఇలానే కనిపించేవారు. అయితే, కాలక్రమంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ డ్రెస్‌కోడ్ మారినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం కొనసాగుతోంది. అయితే, ఈ పద్ధతిలో మార్పు తెస్తూ.. ఇకపై నర్సులందరూ షర్ట్‌ప్యాంట్ సెట్( స్క్రబ్ సూట్లు), సల్వార్లను వేసుకోవచ్చని సూచించింది నిమ్స్. అంతేకాదు, అనాదిగా వస్తోన్న టోపీ ధరించే నియమాన్నీ సడలించింది. ఇందులో భాగంగా స్టాఫ్ నర్సులకు టర్కోయిస్ బ్లూ స్క్రబ్ సూట్ లేదా హాఫ్ స్లీవ్స్‌తో ఉన్న చుడీదార్, హెడ్ నర్సులకైతే బర్గండీ స్క్రబ్ సూట్ లేదా త్రీఫోర్త్ స్లీవ్స్ ఉన్న చుడీదార్, నర్సింగ్ సూపరింటెండెంట్‌లకు పీచ్ కలర్ స్క్రబ్ సూట్ లేదా చుడీదార్‌లు వేసుకునే అవకాశం ఇచ్చింది. ఒకప్పటి డ్రెస్ కోడ్ పనిచేయడానికి సౌకర్యంగా లేదంటూ మహిళా నర్సులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వార్డుల్లో, ఎమర్జెన్సీ వింగ్స్‌లో పనిచేస్తున్నప్పుడు తరచూ ఈ తెల్లటి దుస్తులపై రసాయనాలు, మందుల్లాంటివి చిందడం, రక్తపు మరకలు అంటు తుండడం వల్ల శుభ్రం చేసుకోవడానికి కష్టమవుతోంది .ప్రతిసారీ కొత్తవి కొనాలంటే అదనపు భారం. పైగా నెలసరి సమయంలో ఈ తెల్లటి దుస్తులతో పనిచేయడం మరో సవాలు. ఈ సమస్యలనినంటినీ వాళ్లు ఇంటర్నల్ కమిటీకి వివరించడంతో వాళ్లే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌ను సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు, ప్రస్తుతం మిగతా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మహిళా నర్సులు కూడా ఈ డ్రెస్‌కోడ్‌ను తమకూ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏదిఏమైనా నిమ్స్ తీసుకున్న ఈ నూతన నిర్ణయం ప్రగతిశీల ఆలోచనా విధానాన్ని తెలియజేస్తోంది కదూ!



## ఉల్లి పాయ కదలదిక..



చాపింగ్ బోర్డు మీద చాకుతో ఉల్లిపాయలు, కూరగాయలు కొస్తున్నప్పుడు ఒక్కోసారి ఎగిరి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడుతుంటాయి. అలా కిందపడ్డవాటిని పారేయడంతో వృథా కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంట ఇబ్బందులేవీ లేకుండా చేస్తుందీ హోల్డర్. దీన్ని ఉల్లిపాయలకు గట్టిగా గుచ్చి పట్టుకోవడంతో ఎటూ కదలకుండా ఉంటాయి. అలాగే నిమ్మకాయలు, కీరాలనూ పలుచగా, చక్రాల్లా కోసుకోవచ్చు కూడా.

# దేవుడికి దగ్గరైతే..

ఒక చోట పెద్ద సంత జరుగుతోంది. దానికి దూరంగా ఉన్నప్పుడు మనిషికి భారీ శబ్దం మాత్రమే వినిపిస్తుంది. అంతా గోలగోలగా ఉంటుంది. తీరా సంతలోకి వెళ్తే అంతకు ముందులాగా హోరు శబ్దం వినిపించదు. కేవలం అక్కడి బేరసారాలు మాత్రమే చెవిన పడతాయి. అలాగే భగవంతుడికి దూరంగా ఉన్న వారికి వ్యర్థ వాగ్వాదాలు ఎన్నో వినిపిస్తాయి. దేవుడికి దగ్గరైతే ఆ పరమాత్మ లీలలు స్పష్టంగా తెలుస్తాయి అని ఒక సందర్భంలో వివరించారు రామకృష్ణ పరమహంస. ఇలాంటిదే మరొక ఉపమానాన్ని ఆయన చెప్పారు. అన్నసమారాధనకు అతిథులు చాలామంది చేరినప్పుడు పెద్ద కోలాహలం చెలరేగుతుంది. తీరా వారు భోజనానికి కూర్చొని వడ్డన మొదలై ఒక్కో పదార్థం వస్తున్న కొద్దీ ఆ శబ్దం కనుమరుగు అవుతుంది. అలాగే భగవంతుడికీ మరింతగా దగ్గరయ్యే కొద్దీ ఆయనకు సంబంధించిన వాదవివాదాలన్నీ అంతరిస్తాయి. మనిషి సమాధి స్థితికి చేరి నిర్మలానందాన్ని అనుభవిస్తాడు అని వివరించారు పరమహంస. అలాగే తన పాండిత్యం, ఐశ్వర్యం చూసి గర్వంతో మిడిసిపడే వారికి దివ్యజ్ఞానం లభించదని హెచ్చరించారు.





ఆధ్యాత్మికం

# ఇంటికొచ్చినా ఆఫీసు గొడవేనా?

ఆయనకి ఆఫీసు కాల్ వచ్చింది.. పనులు నెమ్మదిగా చేస్తాం, పిల్లల్ని పక్కకి తీసుకెళతాం. తన పనికి ఆటంకం కలిగించొద్దని! మరి మన విషయానికొచ్చేసరికి.. ఇంట్లోనూ ఆఫీసు పని అంటూ చిరాకులు, పరాకులు, ఇలా అంటున్నారని కాకపోయినా రెంటికీ మధ్య హద్దు తప్పదు. లేంటే మనకే ఒత్తిడి. కాబట్ట.. వేళలు పక్కాకగా.. ఆఫీసు ఏదైనా పక్కా పనివేళలు ఉంటాయిగా! ఆ సమయంలోనే పని పూర్తవ్వాలి. రిమైండర్లే పెట్టుకుంటారో, టైమ్ టేబులే వేసుకుంటారో.. ఆ సమయం దాటాక బ్యాగు సర్దుకోవాల్సిందే అలాగని అర్జెంటు పనులున్నా వదిలేయమని కాదు. అత్యవసరాల్లో అయితే ఎవరైనా అర్థం చేసుకుంటారు. రోజూ ఇదే పరిస్థితి అయితేనే సమస్య. కాబట్టి, వివరంగా మెయిల్ పెట్టేయండి. అలాగే ఇంట్లో ఉన్నప్పుడు అత్య వసరమైతే తప్ప కాంటాక్ట్ అవ్వొద్దనీ చెబితే.. ఇల్లు ఆఫీసు సమన్వయం ఇబ్బంది అవదు.


నో చెప్పాలి... పని నేర్చుకోవాలి, గుర్తింపు తెచ్చుకోవాలి అనికొత్తల్లో చెప్పిన పనల్లా చేసేస్తాం. మరి తరవాత? ఏమనుకుంటారో అని కొనసాగిస్తాం.కొన్నిసార్లు శారీరంగా ఆరోగ్యంగా ఉన్నా.. మానసికంగా కొన్నిసార్లు అలసిపోతుంటాం. ఆ సమయంలో విరామం కావాలని పిస్తుంది. కానీ మొహ మొహమాటమూ అడ్డొస్తుంది. పూర్తవక ఇంటిదాకా తెచ్చేస్తుంటాం. పని తప్పించుకోమని ఎవరూ చెప్పరు.కానీ భారమవుతోంటే మృదువుగానైనా కష్టమవుతుంది, చేయలను అని చెప్పేయండి. చెప్పక పోతే ఎలా?.. పనిపై ఎప్పుడు విరక్తి కలుగుతుందో తెలుసా? భారమైనా చేయాల్సి వచ్చినప్పుడే! మాటం కొద్దీ పూర్తి చేస్తూ వస్తుంటాం. అదేమో విరక్తికి కారణమవు తుంది. దీన్నే 'బర్నవుట్'గా చెబుతున్నారు. అంతవరకూ రావొద్దంటే పైవాళ్లకి విరామం కావాలని చెప్పండి, తీసుకోండి. సెలవులు దాచు కోవడం మనకి అలవాటు భవిష్యత్తులో అవసరమవు తుంది అన్న బెంగ. తీరా సెలవు సమయానికి వేరెవరికో అవసరం రావొచ్చు. దీంతో అసంతృప్తి. కాబట్టి, భవిష్యత్తు సంగతి తరవాత. అప్పటికి తీసుకోండి. ఒత్తిడి ఇంటిదాకా చేరదు.



# నూనె మరకలు మాయమైపోతాయి !

తాలింపు వేసేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నా చుట్టూ నూనె చిందుతుంది. గారెలు,, బూరెల్లాంటి పిండివంటల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిందే లేదు. ఇలా తరచూ చిందే నూనె మీద దుమ్ము చేరితే ఒకపట్టాన వదలదు. శుభ్రం చేయాలంటే మహా కష్టం. ఈ సమస్యకి పరిష్కారంగా వచ్చిందే 'గ్రీజ్ స్ప్లాటర్ గార్డ్' లేదా 'స్టవ్ షీల్డ్' ఇది నాణ్యమైన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారైనందున తుప్పు పట్టదు. మన్నిక ఎక్కువ. శుభ్రపరచడమూ తేలికే. ఇది అరలుగా ఉండి.. అవసరమైనట్లు అమర్చడానికి వీలుగా ఉంటుంది.





నాన్‌స్టిక్ కోటింగ్ వల్ల నూనె అతుక్కోదు కనుక తేలిగ్గా కడిగేయొచ్చు. గాలికి మంట ఆరిపోకుండానూ ఆపు తుందీ సాధనం.





## భారత్-బంగ్లా టెస్ట్ మూడో రోజు ఔట్

### బంతి పడకుండానే రద్దయిన మ్యాచ్

**ఢిల్లీ:** వర్షంతో పాటు, స్టేడియంలో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ వరుసగా రద్దవుతున్నాయి. తాజాగా మూడోరోజు ఆదివారం ఆటకూడా క్యాన్సిల్ అయింది. వెట్ ఔట్ ఫీల్డ్ కారణంగా ఒక్క బంతి కూడా పడలేదు. ఆదివారం ఉదయం నుండి వర్షం పడనప్పటికీ నిర్వహకులు కాన్పూర్ గ్రౌండ్‌ను సిద్ధం చేయలేకపోయారు. మ్యాచ్ పూర్తిగా రద్దు కావడం వరుసగా ఇది రెండో రోజు. ఈ మ్యాచ్ మరో రెండురోజుల ఆట మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా ఈ 2రోజుల ఆటకూడా సజావుగా సాగే అవకాశాలు కనిపించడం లేదు. కాగా తొలి రోజు ఆటలో కేవలం 35 ఓవర్లు మాత్రమే సాధ్యం కాగా, ఆ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బంగ్లాదేశ్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. వర్షం కురువడంతో మ్యాచ్ ఆలస్యంగా మొదలైంది. బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. అయితే ఇక వర్షం జోరు కావడంతో తొలి రోజు ఆటను అర్ధంతరంగా నిలిపేశారు. ఇక రెండో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దయింది. ఇప్పుడు మూడో రోజు కూడా వర్షం లేనప్పటికీ ఆడేందుకు గ్రౌండ్ అందుబాటులో లేకపోవడంతో ఈ మ్యాచ్‌ను కూడా రద్దు చేశారు.

## యోగిబో ఛాలెంజ్ కప్ టోర్నీలో.. గుల్‌వీర్‌కు స్వర్ణం




**ఢిల్లీ:** యోగిబో అథ్లెటిక్స్ ఛాలెంజ్ కప్ టోర్నీలో భారత్ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఈ ఛాలెంజ్ కప్ టోర్నమెంట్ భారత్ అథ్లెట్ గుల్‌వీర్ సింగ్ 5000 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం నెగ్గడంతో పాటు, కొత్త జాతీయ రికార్డును సైతం నెలకొల్పాడు. ఈరేసులో 26 ఏళ్ల గుల్‌వీర్ 5000 మీటర్ల దూరాన్ని 13 నిముషాల 11.82 సెకన్లలో పూర్తి చేశాడు. తద్వారా 13 నిముషాల 18.92 సెకన్లతో తన పేరిట ఉన్న జాతీయ రికార్డును గుల్‌వీర్ బద్దలు కొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలో పోర్ట్‌లాండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో గుల్‌వీర్ ఈ సమయాన్ని నమోదు చేశాడు.

## బెంగళూరు ఫుట్‌బాల్ టీమ్ హ్యాట్రిక్



**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ నమోదు చేసింది. మోహన్ బగాన్ సపర్ జెయింట్ క్లబ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగుళూరు ఫుట్‌బాట్ క్లబ్ 3-0 గోల్స్ తేడాతో గెలిచింది. బెంగుళూరు తరపున ఎడ్గర్ మెండెజ్ 9వ నిముషంలో, సురేశ్ సింగ్ 20వ నిముషంలో, భారత్ మాజీ కెప్టెన్ సునీల్ ఛైత్రి 51వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఇండియన్ సూపర్ లీగ్ చరిత్రలోనే సునీల్ ఛైత్రికిది 64వ గోల్ కావడం విశేషం. దీంతో ఈ గోల్‌తో ఇండియన్ సూపర్ లీగ్‌లో అత్యదిక గోల్స్ చేసిన ప్లేయర్‌గా సునీల్ అవతరించాడు. 63 గోల్స్‌తో నైజీరియా (హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్)కు చెందిన బార్ట్ ఒగ్బెచె పేరిట ఉన్న రికార్డును సునీల్ అధిగమించాడు. ఇక మరో మ్యాచ్‌లో ఒడిశా ఫుట్‌బాల్ క్లబ్ 2-1తోఓ జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ కల్బ్ జట్టును ఓడించింది.

# ఆరుగురు ఆటగాళ్లు రిటైన్

### పర్స్ వాల్యూ రూ.120 కోట్లకు పెంపు

### ఆర్టీఎం కార్డు మళ్లీ అమలు

### ఐపిఎల్ మెగా వేలం నిబంధనలు ఖరారు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 టోర్నీ నిమిత్తం రెండు నెలల్లో జరగాల్సిన ఆటగాళ్ల వేలానికి సంబంధించిన నిబంధనలు ఖరారయ్యాయి. ఇందులో రిటైన్, పర్స్ వాల్యూ, ఆర్టీఎం కార్డు తదితర అంశాలల్లో ఫ్రాంచైజీలకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు ఈ నిబంధనలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తాజాగా జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపై ఫ్రాంచైజీలు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతినిచ్చింది. ఇప్పటి వరకూ నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునేందుకు (జట్టులో అట్టిపెట్టుకోవడం) అవకాశం ఉండగా, తాజాగా దాన్ని ఆరుగురుకు పెంచింది. అతేకాకుండా ప్రతీ ఫ్రాంచైజీ పర్స్ వాల్యూను 120 కోట్ల రూపాయలకు పెంచారు. గతంలో ఈపర్స్ విలువ90 కోట్ల రూపాయలుగా ఉండేది. దానికి అదనంగా మరో 30 కోట్ల రూపాయలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక అట్టిపెట్టుకున్న ఆరుగురు కోసం పర్స్ విలువ నుండి ఒక్కో ఫ్రాంచైజీ 75 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) ఆప్షన్ ఉంది. అలాగే ఆర్టీఎం కార్డును ఈ సీజను నుండి తిరిగి తెరవాలని మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త రూల్స్ ప్రకారం అంటిపెట్టుకునే ఆరుగురు ఆటగాళ్లలో ఒకరు కచ్చితంగా అన్ క్యాప్డ్ ప్లేయర్ ఉండాలి. అన్ క్యాప్డ్ ప్లేయర్లు ఇద్దరైనా ఫర్వాలేని నిబంధనల్లో పేర్కొంది. ఇత తమ జట్టులో అట్టిపెట్టుకున్న మొదటి ఆటగాడికి 18 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు చొప్పున ఫ్రాంచైజీ చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రెండు రిటెన్షలకు వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను వెచ్చించాలి. అదేవిధంగా నాలుగు, ఐదో ప్లేయర్‌ను రిటైన చేసుకోవడానికి వరుసగా 18 కోట్ల రూపాయలు, 14 కోట్ల రూపాయలను ఇవ్వాల్సి ఉంటుంది. దీతో ఫ్రాచంఐజీ ఐదుగురు ఆటగాళ్లపై 75 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అవుతుంది. అంటే ఆయా ఫ్రాంచైజీల పర్స్‌లో ఇంకా 45 కోట్ల రూపాయలు మిగిలి ఉంటాయి. ఆ మొత్తాన్ని మెగా వేలంలో ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఉపయోగించుకోవచ్చు. మరోపక్క ఇకపై ఐపీఎల్‌లో ఆడే క్రికెటర్లపై కాసుల వర్షం కురవనుంది. ఐపీఎల్-2025 నుండి క్రికెటర్లకు మ్యాచ్ ఫీజు కింద 7.50 లక్షల రూపాయలను అందిచేయాలని గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు నిర్ణయించారు. గతంలో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజు 3 లక్షల రూపాయల నుండి 4 కోట్ల రూపాయల వరకూ ఉండేది. అలాగే గత ఏడాది తీసుకువచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన కూడా 2027 ఐపీఎల్ సీజను వరకూ కొనసాగనుంది.



### ఓపెన్ సూపర్ టోర్నీలో..

## గాయత్రి, త్రిసా జోడీకి కాంస్యం

**ఢిల్లీ:** మకావు ఓపెన్ సూపర్-300 టోర్నీలో భారతన యువ ద్వయం గాయత్రి గోపీచంద్, త్రిసాజాలీకి కాంస్య పతకం దక్కింది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లోగాయత్రి-త్రిసా జోడీ 17-21, 21-16, 10-21తో చైనీస్ తైపీ జంట హు పీ షాన్, హంగ్ ఎన్‌జు చేతిలో పోరాడి ఓడింది. మూడో సీడ్‌గా బరిలోకి దిగినగాయత్రి, త్రిసా చైనీస్ జోడీకి ధీటైన పోటీనివ్వడంలో విఫలయ్యారు. తొలి గేమ్‌లో ఒకింత ప్రతిఘటన కనబరిచినా వీరు రెండోగేమ్ గెలిచి పోటీలోకి వచ్చారు. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థి నుండి ఊహించని పరాజయం ఎదురైంది. వీరి నిష్క్రమణతో మకావు ఓపెన్‌లో భారత్ పోరాటం కాంస్య పతకంతో ముగిసింది.

# టెస్టు సిరీస్ లంక కైవసం

### న్యూజిలాండ్‌పై 2-0తో ఘన విజయం




**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో శ్రీలంకక ఘన విజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో లంక క్లీన్ స్వీప్ చేసింది. 514 పరుగుల భారీ వెనకంజతో ఫాలో ఆన్ ఆడిన కివీస్ రెండో ఇన్నింగ్స్‌లో 360 పరుగులకు ఆలౌట్ అయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక అరంగేట్ర పేసర్ నిషాన్ పీరిస్ అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు పీరిస్ 6 వికెట్లతో సత్తా చాటాడు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కాన్వే 61 పరుగులు, టామ్ బ్లండెల్ 60 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 78 పరుగులు, మిచెల్ శాంట్నర్ 67 పరుగులతో హాఫ్ సెంచరీలు చేశారు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కాస్త పోరాట పటిమ చూపిన న్యూజిలాండ్ తొలి ఇన్నంగ్స్‌లో మాత్రం దారుణంగా ప్రదర్శన కనపరచింది.. కేవలం 88 పరుగులకే ఆలౌట్ అయి ఘోర అప్రతిష్టను మూటగట్టుకుంది.

లంక బౌలర్ల ధాటికి న్యూజిలాండ్ బ్యాటర్లు విలవిల్లాడారు. న్యూజిలాండ్ బ్యాటర్లలో మిచెల్ శాంట్నర్ 51 బంతుల్లో 29 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్సుతో టాప్ స్కోరర్ కాగా, రచిన రవీంద్ర 10 పరుగులు, డారిల్ మిషెల్ 13 పరుగులు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. టామ్ లాథమ్ 2 పరుగులు, డ్వేన్ కాన్వే 9 పరుగులు, కేన్ విలియమ్సన్ 77 పరుగులు, ఎజాజ్ పటేల్ 8 పరుగులు, టామ్ బ్లండెల్ ఒక పరుగు, గ్లెన్ ఫిలిప్స్ ఒక్క పరుగు కూడా చేయకుండా విఫలమయ్యారు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 6 వికెట్లు, నిషాన్ 3 వికెట్లు పడగొట్టారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 5 వికెట్ల నష్టానికి 602 పరుగుల భారీ స్కోర్ చేసింది. కమిందు మెండిస్ 182 పరుగులు, చండీమాల్ 116 పరుగులు, కుశాల్ మెండిస్ 106 పరుగులతో అద్భుతమైన సెంచరీలతో మెరిశారు. అనంతరం బ్లాక్ క్యాప్స్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 88 పరుగులకే ఆలౌట్ కావడంతో, శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 514 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఫాలో ఆన్ ఆడిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 154 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# అక్టోబరు 1 నుంచి మారనున్న రూల్స్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రతి నెలలో మాదిరిగానే వచ్చే నెలలో కూడా ఇన్వెస్ట్‌మెంట్స్, సేవింగ్స్ వంటి వాటికి సంబంధించిన చాలా నిబంధనలను మారతాయి. ఈ కథనంలో వచ్చే నెలలో ఏ రూల్స్ మారుతాయనే విషయం తెలుసుకుందాం. 2024 అక్టోబర్ 1 నుంచి స్మాల్ సేవింగ్ రూల్స్ మారనున్నాయి. ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) ఖాతాల వంటి పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు ఖాతాలు కొత్త సర్దుబాట్లకు లోబడి ఉంటాయి. రెగ్యులర్ కానీ నేషనల్ స్మాల్ సేవింగ్ (ఎన్ఎస్ఎస్) ఖాతాలపై కూడా కొంత ప్రభావం ఉంటుంది. కొన్ని అకౌంట్స్ క్రమబద్ధీకరించాల్సి ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, 2024 అక్టోబర్ 1 నుంచి మీరు రూ.10వేలు ఖర్చు చేయడం ద్వారా రెండు కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందవచ్చు. మునుపటి కేలండర్ త్రైమాసికంలో చేసిన ఖర్చులు తర్వాత కేలండర్ త్రైమాసికానికి యాక్సెస్‌ను అన్‌లాక్ చేస్తాయి. వచ్చే నెల ప్రారంభం నుంచే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డుల్లో కొన్ని మార్పులు జరగనున్నాయి. స్మార్ట్ బై ప్లాట్‌ఫామ్‌లో, ఆపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే, అందులో వచ్చే రివార్డ్ పాయింట్స్ కేవలం ప్రొడక్ట్‌కు మాత్రమే వర్తిస్తాయి. ఇప్పుడు 1వ తేదీ నుంచి స్మార్ట్‌బై పోర్టల్ ప్రతి క్యాలెండర్ త్రైమాసికానికి 50వేల రివార్డ్ పాయింట్‌ల చొప్పున తనిష్క్ వోచర్‌ల కోసం రివార్డ్ పాయింట్‌ల రిడీమ్‌ను పరిమితం చేస్తుంది. ఈ మార్పులు ఇన్ఫినియా, ఇన్ఫినియా మెటల్ కార్డులకు మాత్రమే వర్తిస్తాయి. కేంద్ర బడ్జెట్ సమయంలో సెక్షన్ 194డిఎ-జీవిత బీమా పాలసీకి సంబంధించి చెల్లింపును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. ఇది అక్టోబర్ 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. సెక్షన్ 194జి లాటరీ టిక్కెట్ల విక్రయంపై కమీషన్ తదితరాలను కూడా 5 నుంచి 2 శాతానికి తగ్గించాలని పేర్కొన్నారు. ఇది కూడా 1వతేదీ నుంచి అందుబాటులోకి వస్తుంది. కమిషన్ లేదా బ్రోకరేజీ చెల్లింపులు, హెచ్‌యుఎఫ్‌లు చేసే అద్దె చెల్లింపులు వంటి వాటికి అక్టోబర్ 1 నుంచి టిడిఎస్ రేట్లు తగ్గుతున్నట్లు తెలిసింది.




## ఈక్విటీల్లోకి రికార్డుస్థాయిలో ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29:** భారత ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాల కంటే వేగంగా వృద్ధిచెందుతున్న తరుణంలో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ ఈక్విటీ మార్కెట్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. తాజాగా డిపాజిటరీల డేటా చూపించిన దాని ప్రకారం, విదేశీ పెట్టుబడిదారులు సెప్టెంబర్ 27 నాటికి భారతీయ ఈక్విటీల్లోకి రూ.57,359 కోట్లను ఇన్వెస్ట్ చేశారు. ఇది గత తొమ్మిది నెలలతో పోలిస్తే, రికార్డు స్థాయిగా నిలిచింది. రూ.66,135 కోట్ల పెట్టుబడులు పెట్టిన డిసెంబర్ 2023 తర్వాత ఇదే అత్యధిక నికర ఇన్‌ఫ్లో. ప్రస్తుత డేటాను చూసినట్లయితే, ఈక్విటీలలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు 2024లో రూ.లక్ష కోట్ల మార్కును అధిగమించాయి. ప్రపంచ వడ్డీ రేటు సడలింపు, బలమైన ఫండమెంటల్స్‌తో భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో రాబోయే రోజుల్లో ఎఫ్‌పిఐ ఇన్‌ఫ్లోలు బలంగా ఉండే అవకాశం ఉంది. అయితే ముఖ్యంగా ద్రవ్యోల్బణం నిర్వహణ, లిక్విడిటీకి సంబంధించి ఆర్‌బిఐ నిర్ణయాలు ఈ ఊపును కొనసాగించడంలో కీలకం అవుతాయని స్మాల్‌కేస్ మేనేజర్, రీసెర్చ్ అనలిస్ట్ సంస్థ గోల్ఫై వ్యవస్థాపకుడు అండ్ సిఇఒ రాబిన్ ఆర్య అన్నారు. సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు భారీ పెట్టుబడులు పెట్టడానికి ప్రధాన కారణం అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన వడ్డీరేట్లను తగ్గించడంతో తమ డబ్బులను భారత ఈక్విటీ మార్కెట్లోకి తరలించారు. మొత్తంగా సెప్టెంబర్ 18న అమెరికా ఫెడ్ 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీరేటును తగ్గించడంతో భారతీయ మార్కెట్లో లిక్విడిటీ పెరుగుతుంది.




# వాణిజ్యం

## బ్లాక్ టికెట్ల వ్యవహారంపై బుక్‌మై షో వివరణ

**ముంబై, సెప్టెంబరు 29:** బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి బ్లాక్ టికెట్లు విక్రయించినట్లు ఆరోపణలు రావడంతో బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి ముంబై పోలీసులు శనివారం సమన్లు జారీచేశారు. ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనిపై తాజాగా బుక్‌మై షో స్పందించింది. అనధికారంగా టికెట్లు విక్రయించిన వారితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై బుక్‌మై షో అధికారిక ప్రతినిధి మాట్లాడుతూ, కోల్డ్ ప్లే కన్సర్ట్ కోసం సెప్టెంబర్ 22న బుక్‌మై షోలో టికెట్ విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆ రోజు ఏకంగా 1.2 మిలియన్ల మంది టిక్కెట్ బుకింగ్ కోసం లాగిన్ అయ్యారు. ప్రతి అభిమానికి టిక్కెట్లు అందాలనే ఉద్దేశంతో ఒక్కో వినియోగదారుడు 4 టిక్కెట్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు పరిమితి విధించాం అని ఆయన అన్నారు. అభిమానుల కోరిక మేరకు మూడో షోను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌ల్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టికెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అమిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌పై టికెట్ ధర వాస్తవానికి రూ.2,500 ఉందని, కానీ థర్డ్ పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. దీంతో ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ బుక్‌మై షో కంపెనీ సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపిన విషయం విదితమే.




## ట్రాఫిక్ జరిమానాలతో బీమా పాలసీల లింక్..

**ముంబై, సెప్టెంబర్ 29:** ప్రపంచంలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. ఇటీవలికాలంలో మృతుల సంఖ్య బాగా పెరిగింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా భారతీయ రోడ్లు, వాహనాలను సురక్షితంగా మార్చాలని చెబు తున్నారు. ఈ నేపథ్యంలో వాహన బీమా ప్రీమియం లను ట్రాఫిక్ జరిమానాల సంఖ్యతో లింక్ చేయడం వల్ల ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే అలవాటు ఉన్న వారిని కట్టడి చేయవచ్చని చెబుతున్నారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 2022లో 4.57 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. దీనివల్ల 1.55 లక్షల మంది మరణించారు. ఉల్లంఘనల్లో, అతి వేగం ప్రమాదాలకు మొదటి కారణం కాగా, ట్రాఫిక్ సిగ్నల్ ఉల్లంఘనల తర్వాతి స్థానంలో ఉంది. మెరుగైన రోడ్లు, సురక్షితమైన వాహనాలు, ట్రాఫిక్ నిబంధనల నుంచి అవగాహన వంటి అంశాల్లో కచ్చితంగా వాహనదారులు అవగాహనతో ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా చేయాలంటే కచ్చితంగా బీమా ప్రీమియంను లింక్‌చేయడమే మార్గమని కొంత మంది నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యవస్థను అమలు చేయడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి బీమ నియంత్రణ, ఐఆర్‌డిఎఐతో చర్చలను ప్రారంభించేందుకు జోక్యం చేసుకోవాలని సక్సేనా కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.



## 280% పెరిగిన క్విక్ కామర్స్ పరిశ్రమ

**ముంబై, సెప్టెంబర్ 29:** కూరగాయలు, కిరాణా సరుకులు మొదలగు నిత్యావసరాలను విక్రయించే క్విక్ కామర్స్ పరిశ్రమ ద్వారా అమ్మకాలు గత రెండేళ్లలో 280శాతం పెరిగినట్లు ఆర్థిక సేవల సంస్థ క్రిసియం నివేదిక వివరించింది. ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను 15 నిమిషాల్లో గుమ్మంలోకి చేరుస్తూ వేగంగా దూసుకుపోతున్న క్విక్ కామర్స్ పరిశ్రమ వాణిజ్య విలువ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలో 500 మిలియన్ డాలర్లతో పోలిస్తే దాదాపు 280 శాతం పెరుగుదలను నమోదు చేసిందని నివేదిక పేర్కొంది. తక్కువ సమయంలోనే చిన్న ఆర్డర్‌లను వేగంగా డెలివరీ చేయడం, సంస్థలు ఉత్పత్తులపై ఆఫర్లు ప్రకటించడం వంటి కారణాల వల్ల క్విక్ కామర్స్ పరిశ్రమ సాంప్రదాయ ఇ-కామర్స్ పరిశ్రమ కంటే వేగంగా అభివృద్ధి చెందుతోంది. నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో క్విక్ కామర్స్ పరిశ్రమ వార్షికంగా 73శాతం వృద్ధి చెందింది. అలాగే ఇ-కామర్స్ విభాగం వార్షికంగా 14శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2024లో క్విక్ కామర్స్ పరిశ్రమ విలువ 3.34 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది 2029 నాటికి 9.95 బిలియన్లకు చేరుతుందని అంచనా. మార్కెట్లో ఉన్న పోటీ కారణంగా ఖర్చులను తగ్గించుకుని, వినియోగదారులకు మరింత తక్కువకు ఉత్పత్తులను అందించడానికి చాలా కంపెనీలు ప్రాముఖ్యతను ఇస్తున్నాయని నివేదిక పేర్కొంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.